
# పరిశుద్ధాత్మ వరములు



## BILL SUBRITZKY

# Receiving The Gifts of The Holy Spirit

# పరిశుద్ధాత్మ వరములు

# Receiving The Gifts of The Holy Spirit

BY

**EVANGELIST BILL SUBRITZKY**

Presented by ____________________

____________________

To

____________________

____________________

*This book "Receiving The Gifts of The Holy Spirit" was translated from English Language to TELUGU language with the written permission of Evangelist Bill Subritzky, New Zealand. Our heartiest thanks to him and to his staff.*

— **Pastor. Peter Yeluchuri**

# విషయ సూచిక

## (CONTENTS)


| | | | |
|---|---|---|---|
| | ముందుమాట | — | I |
| 1. | విశ్వాసము యొక్క అవసరత | — | 1 |
| 2. | ఆత్మీయ వరములు - ఫలములు | — | 5 |
| 3. | క్రీస్తు శరీరములో మనకున్న స్థానము | — | 9 |
| 4. | పరిశుద్ధాత్మ వరమును పొందుకొనుట | — | 12 |
| 5. | దైవాభిషేకము | — | 15 |
| 6. | ప్రేమ | — | 20 |
| 7. | బుద్ధివాక్యము | — | 22 |
| 8. | జ్ఞానవాక్యము | — | 27 |
| 9. | విశ్వాస వరము | — | 35 |
| 10. | స్వస్థపరచు వరము | — | 40 |
| 11. | అద్భుతములు | — | 46 |
| 12. | ప్రవచనము | — | 49 |
| 13. | వివేచనవరము | — | 54 |
| 14. | భాషలు | — | 60 |
| 15. | భాషలకు అర్థము | — | 63 |
| 16. | కూటములయందలి నాయకత్వము | — | 65 |
| 17. | సంఘముగ నేర్చుకొనుట | — | 70 |
| 18. | అభ్యసించవలసిన సూత్రములు | — | 72 |

# ముందుమాట

## (FOREWORD)

మన క్రైస్తవ సంఘపరమైన భాషలో బిల్‌సబ్‌రిట్జీ ఒక సామాన్యమైన క్రైస్తవ విశ్వాసి. ఆయన న్యూజిలాండ్ దేశములో ఒక గొప్ప యంత్ర సంస్థాపన కంపెనీలయందు సీనియర్ భాగస్వామిగను, మేనేజింగ్ డైరెక్టరుగను పనిచేయుచున్నారు. ఆయన సామాన్య సంఘ సభ్యుడేగాక అనేక సంఘ నాయకులకు విధితము గాని పరిశుద్ధాత్మ నడిపింపునందు ఆయన సేవా కార్యక్రమమును నిర్వహించుచున్నాడు.

బిల్‌సబ్‌రిట్జీ యొక్క జీవిత కథను కొంచెము ఆలోచించెదము. ఆయన ఒక సామాన్యమైన సంఘ సభ్యునిగ జీవించుచు ఆత్మపూర్ణుడైన దేవుని సేవకునిగ మల్చబడి, దేవుని నిమిత్తము వాడబడుచున్నాడు. మానవుని జీవితములో పునరుత్థానుడైన యేసు జీవించుచు, ఆయనద్వార పరిశుద్ధాత్మ వరములను కార్యరూపములో సిద్ధింప జేయుచున్నారు.

ఈ పుస్తకమునందు మందుచున్న ఆశయములు కలవ్యక్తి ఆత్మీయ సత్యములను కనుగొని జీవితమును విప్లవాత్మకముగ మార్పునొందించు పరిచర్యలను కనుగొందుము.

ఈ పుస్తకమందున్న అంశములను 1981 సంవత్సరములో, ఫుల్ గాస్పెల్ బిజినెస్ మెన్, ఇంటర్‌నేషనల్ వారి సభలయందు అనగ ఫిలిప్పియ, పెన్సిల్వేనియ, అమెరికా మొదలగు శాఖలందు అందించబడినవి. మరియు ఈ వర్తమానములు అందరికీ అందుబాటులోనుండు నిమిత్తమై, అనేకుల జీవితములను ఆత్మీయ విప్లవాత్మకముగ చేయు నిమిత్తమై ప్రచురింపబడినది.

మరియు రచయిత జీవితములో ప్రభువుయొక్క కృపనుబట్టి అనేక తరుణములలో వాక్యమును ప్రకటించు నిమిత్తమై తన స్వదేశమయిన న్యూజిలాండ్ నందేగాక, ఫిలిప్పైన్స్, సింగపూర్, కెనడా, అమెరికా మొదలగు దేశములందు సహితము ఆయన పంపబడును.

ఆయన పరిచర్యచేయు స్థలమందున్న క్రైస్తవులు ఒక విన్నూతనమైన సత్యమును, ఆత్మీయ వరములు, వాటి వాడుదలను గూర్చిన సత్యములు తెలుసుకొని ప్రభువు నిమిత్తమై గొప్పగ వాడబడుట గమనించవలసిన విషయము.

# 1. విశ్వాసము యొక్క అవసరత

## ( BELIEF REQUIRED )

60, 70 శతాబ్దముల యందు పరిశుద్ధాత్మునియొక్క మహా కుమ్మరింపు వలన సంఘములలో గొప్ప ఆత్మీయ ఉత్తేజము జనించి, పరిశుద్ధాత్మ వరముల యందు ఆశక్తిని కనబర్చబడినది. అవి 1 కొరింథీయులకు 12 : 8-10 లో వ్రాయబడిన విధముగ, వాక్య జ్ఞానము, విశ్వాసము, స్వస్థత, అద్భుతములు, ప్రవచనము, ఆత్మల వివేచన, నానావిధ భాషలు, మరియు భాషల కర్థము చెప్పు శక్తియు ననునవి.

ఎందరైతే విశ్వాసము ద్వార ప్రభువును చేరుకొందురో వారి జీవితములలో పరిశుద్ధాత్మ వరములు కార్యరూపముగ నిర్వహించబడుట తథ్యము. నాజీవితములో అనేక సార్లు పరిశుద్ధాత్ముడు అపరిమితముగ పనిచేయుట ద్వార, సంఘములో అనేకులయొక్క స్వస్థత నిమిత్తము, విడుదల నిమిత్తము వాడబడుచుంటిని. ఇదే రీతిలో అనేక విశ్వాసుల జీవితములలో పరిశుద్ధాత్మ ద్వార నడిపింపబడి, వాడబడవలెననెడి అత్యాశను నేను కనుగొంటిని. అనేక సంవత్సరముల నుండి ప్రభువు నొద్దనుండి నేను నేర్చుకొనిన అనుభవములను, పాఠములను విశ్వాసుల యొక్క ఆత్మీయ క్షేమాభివృద్ధి నిమిత్తమై వారియొక్క వాడుదల నిమిత్తమై విశదీకరించుట జరుగుచున్నది.

20 సంవత్సరములకు సంఘమునకు హాజరయిన తరువాత, యేసుక్రీస్తుని నా స్వకీయ రక్షకునిగ తెలుసుకొంటిని. అట్టి తరుణమందే పరిశుద్ధాత్మ కుమ్మరింపును పొందితిని. ఆ అనుభవమును నా వ్యాపారము నా న్యాయపు వృత్తిని మార్చివేసినది.

ఒకసారి అయన వాక్యమును తెరచి ధ్యానించుచుండగ మొట్టమొదటి సారిగ గొప్పదైన ఆత్మీయ ఆకలిని మంటను కలిగి, వెనువెంటనే ఆత్మయొక్క జ్ఞానములోనికి ఆయన వరములను గూర్చిన పరిచర్యలోనికి నెట్టి వేయబడితిని.

ఆత్మీయ వరములను సంపాదించుటకు కావలసిన మొట్టమొదటి అర్హత, తిరిగి జన్మించిన అనుభవము, ఆత్మలో బాప్తిస్మము పొందుట అనునవి.

మొదటి కొరింథీయులకు వ్రాయబడిన పత్రికలోని 12వ అధ్యాయమందుగల వరములు నీ జీవితములో నిర్వహించబడవలెనంటే, పరిశుద్ధాత్మలో పూర్ణ బాప్తిస్మము పొందుటద్వార దేవునియొక్క పరిపూర్ణమైన శక్తిలోనికి తరలించబడుదువు.

లూకా 24 : 49 లో యివ్వబడిన యేసుయొక్క మాటలను గుర్తించగలము.

"ఇదిగో నాతండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపుచున్నాను. మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను"

మరియు అపొస్తలుల కార్యములందు తన శిష్యులకు యివ్వబడిన ఆజ్ఞను చూతము.

"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరు గనుక మీరు యెరూషలేములోను యూదయ, సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను" (అ॥ కార్యములు 1 : 8)

అపొస్తలుల కార్యములందు చెప్పబడిన ఈ అద్భుతమైన శక్తిని వారు పెంతెకొస్తు దినమందు పొందగలిగిరి.

"పెంతెకొస్తు పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒకచోటకూడి యుండిరి. అప్పుడు వేగముగ వీచు బలమైన గాలివంటి యొకధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగ వారు కూర్చుండి యున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్య భాషలతో మాటలాడసాగిరి."

సంపూర్ణ హృదయముతో ఆయనను అనుసరించి యేసును తమ హృదయమందు ప్రభువుగను, రక్షకునిగను అంగీకరించిన ఏ వ్యక్తియైనను యిటువంటి గొప్ప అనుభవములోనికి సులభముగ ప్రవేశింపగలడు.

అనేక వేలమందిని పరిశుద్ధాత్మ అనుభవములోనికి నడుపు తరుణములను నేను కలిగియుంటిని. నాయొక్క అనుభవముద్వారా తెలుసుకొన్న విషయమేమనగా, విశ్వాసులకు సరియైన రీతిలో ఈ నింపుదలనుగూర్చి బోధపరచినచో నూటికి 99 మంది తప్పక భాషలలో మాట్లాడు వరమును పొందగలరు. పరిశుద్ధాత్మనుగూర్చి మనకున్న దురభిప్రాయములను, భయములను ప్రక్కకు నెట్టివేసి, చిన్న పిల్లలవలె ఆ వరమును గూర్చి అపేక్షించవలెను. మీరు "మార్పునొంది బిడ్డలవంటి వారైతేనేగాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగ చెప్పుచున్నాను." మత్తయి 18 : 3.

పరిశుద్ధాత్మను పొంది, భాషలతో మాటలాడవలెనని కోరువారికి నేను ఒక చిన్న ఉదాహరణను కనుగొంటిని. అదేమనగ పసిపిల్లలు తమ తల్లిదండ్రులతో మాటలాడవలెనని చిన్న చిన్న శబ్దములు చేయుదురు. అది ఇంగ్లీషు భాషయైనను, తెలుగు భాషయైనను వారి యొక్క రాష్ట్రతయము ఒక్కటే. నేను సాధారణముగ,విశ్వాసులను, అబ్బా, తండ్రి అని పిలువమని పురికొల్పుదును. ఎందుకనగ హెబ్రీ భాషలో అబ్బా అనగా తండ్రి అని అర్థము. ఇది మంచిమాట. ఈ మాటద్వార తండ్రిని ఆరాధించి, మహిమపర్చగలము. పరిశుద్ధాత్మతో నింపమని ప్రభువును వేడుకొనిన వెంటనే "అబ్బా" అని పిలువమని నేను హెచ్చరించుచుందును. ఈ మాటద్వార యితర పరలోకభాషలకు నాంది పలుకవచ్చును. ఇట్లు చిన్న చిన్న శబ్దములు వారి నోటినుండి వెలువడును. వీటిని నోటిద్వార వెలువడ చేయుటవలన పరిశుద్ధాత్మద్వార అన్యభాషలు బయలు వెడలును. మనము మన వ్యవహారములందు వివిధ పద్ధతులను కలిగియున్నను, మనము ప్రేమతో ఈ అనుభవములోనికి రావలెనని మిమ్ములను హెచ్చరించుచున్నాను. మన హృదయములలో విశ్వాసమను విత్తనమును విత్తువాడు ప్రభువే. ఆ విశ్వాసమును మనము ఉపయోగించుటవలన ఆయన దీవెనలు మనపై కుమ్మరించబడును.

దేవుని వాక్యమందు పరిపూర్ణమైన విశ్వాసముంచుట అవశ్యకము. నా న్యాయవాదవృత్తి నాకు కొంతవరకు విరుద్ధముగనుండెడిది. క్రీస్తును నా సర్వస్వముగ కలిగియుండక పూర్వము సహితము, నేను సంఘములకు సందేశములను యిచ్చుచుండెడి వాడను. అయినను అవన్నియు నాస్వంత జ్ఞానముతో నిచ్చినవే. గాని నాహృదయములో ఆత్మద్వార బోధింపబడిన జ్ఞానము మాత్రము కాదు. నేను ప్రభువునందు పరిశుద్ధాత్మలో బాప్తిస్మముపొందిన తరువాత నా మనస్సునందున్న జ్ఞానము హృదయాంతరంగములోనికి చొచ్చుకొనినది. వాక్యము నిమిత్తము నేను కలిగియున్న అభిప్రాయమును సంపూర్తిగ మార్చివేసి, ప్రభువుయొక్క వాక్యమందు పరిపూర్ణమైన విశ్వాసమును కలిగింప జేసెను.

చిన్న బిడ్డలవంటి విశ్వాసముతో నేను దేవుని వాక్యమును గట్టిగ నమ్మితిని. ఎటువంటి దురభిప్రాయములకు, సందేహములకు, భయములకు తావులేని రీతిలో ప్రభువు చెప్పిన ప్రతి మాటను విశ్వసించితిని. ఆ వాక్యమే నా జీవితములో విశ్వాసమును ప్రవేశపెట్టినది.

దేవుని వాక్యమందలి విశ్వాసము, పరిశుద్ధాత్మ వరములు నాయందు నడిపించ బడుటద్వార అభివృద్ధి చెందెను. భూతపీడితులు సహితము దేవుని వాక్యమును వినుట వలన, వారియందున్న భూతములు వారిని విడచుచుండెను.

నేను దేవుని వాక్యమును నమ్మి వాక్యానుసారముగ భూతములకు ఆజ్ఞాపించినచో అవి భయపడి పారిపోవుట తటస్థించుచున్నది.

"మరణమును మృతులలోకమును అగ్నిగుండములో పడవేయబడెను. ఈ అగ్నిగుండము రెండవ మరణము" ప్రకటన 20 : 14

భూతములయొక్క ఆఖరి అంతము అగ్నిగుండమని బోధించుచుండగ, అవి, వద్దు, వద్దు, మేము వినలేమని, భరించలేమని కేకలువేసి చెప్పుచున్నవి.

ఆత్మీయ వరములు మనయందు కార్యసిద్ధిని కలిగియుండవలెనంటే, దేవుని వాక్యమందలి అచంచల విశ్వాసము మనకుండవలెను.

నీవు దేవుని సమీపముగ నడచుచు, ఆయన యొద్దనుండి నీవు పొందుచున్న యెడల మరి అధికమైన విశ్వాసము పొందుటద్వార ముందుకు సాగగలవు.

క్రీస్తు నా రోగముల నిమిత్తము గాయపర్చబడెను అను సత్యమును నీవు గుర్తింపకపోయినచో రోగస్వస్థతవరము నీయందు కార్యసిద్ధి కాజాలదు. అనేకమంది ప్రజలు దేవుని వాక్యమందలి గంభీర సత్యమును గుర్తింపక పోవుటవలన ఆత్మీయ వరములను కార్యసిద్ధి చేసుకొనుటలో తప్పిపోవుచున్నారు.

నూతనముగ పరిశుద్ధాత్మ దినములలో నేను కారునడుపుకొని వేర ప్రదేశమునకు కూటమునకు వెళ్లుచుండగ మార్గ మధ్యములో కారునందున పెట్రోలు నిండుకొనెను. వెనువెంటనే నా ప్రయాణమును ఆపివేయవలసి యుండెను. అయినను పరిశుద్ధాత్మ యొక్క నూతన అనుభవముద్వార, తక్షణమైన విశ్వాసముతో నా పెట్రోలు ట్యాంక్ నింపవలెనని దేవుని స్తుతించి, ప్రార్థించుట ప్రారంభించితిని. నేను అనేకమైళ్లు కారును తోలినప్పటికిని పెట్రోలు నింపుచూపుముల్లు "కాళీ" అను చోటనే నిలచియున్నది. ఎన్నోఎత్తులు, పల్లములు నడిపిన తదుపరి ఆపెట్రోలు నిలుపను చూపుముల్లు పైకి ఎక్కుట ప్రారంభించినది. అముల్లునందెటువంటి లోపములేదు. నా ప్రార్థనవలన, ఆశ్చర్యకరముగ ఆముల్లు పైకి ఎదుగుట ప్రారంభించినది. నా ప్రకృతి సిద్ధమైన జ్ఞానమునకు గొప్ప ఆశ్చర్యము కలిగెను. గాని నా ఆత్మకు కాదు. నేను ప్రారంభించిన

ఆ అత్యవసర ప్రయాణమును విశ్వాసముద్వార ప్రభువు కొనసాగింప చేసెను. ఆ ప్రయాణానంతరము ప్రభువుయొక్క ఇంధన సరఫర ఆపుచేయబడెను.

ఈ అనుభవము, ప్రభువుయొక్క వాక్యమందున్న దృఢ విశ్వాసము నుండి ఎప్పటికిని వెనుకంజ వేయుటకై తోడ్పడలేదు. నా బైబిలునందు ముందు అట్టపై ఈ లాగున వ్రాసుకొంటిని.

దేవుని వాక్యము - సృష్టిలో అతీతమయినది.
కాలములో శాశ్వతమయినది.
విలువలో అమూల్యమయినది.
కరుణములో అరుదైనది.
శక్తిలో శక్తిజనకమైనది.
అధికారమందు తీసిపోనిది.
జగతిలో ఆసక్తికరమైనది.
వ్యక్తిత్వమునకు అనువైనది.
సంపూర్ణతలో - పరిపూర్ణమైనది.
సంపూర్ణముగ ధ్యానించుము.
నీ పుస్తకమునందు వ్రాసుకొనుము.
దానితో పనిచేయుము.
ఫలితములను యితరులకు పంచి పెట్టుము.

గత 14 సంవత్సరములనుండి ఇదే నాసాక్ష్యమైయున్నది దేవుని వాక్యమును నమ్మితిని.

# 2. ఆత్మీయ వరములు - ఫలములు

## (DESTINGUISHING BETWEEN GIFTS AND FRUIT OF THE SPIRIT)

1 కొరింథీ 12 : 8-10 వాక్యములలో విశదీకరించబడిన ఆత్మీయ వరములు, గలతీ 5 : 22-23 వచనములలో వివరించబడిన ఆత్మీయ ఫలములను గూర్చి ఆలోచించుట చాల ప్రాముఖ్యము. గలతీ పత్రికలో ఆత్మఫలము ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, మంచితనము, దయాళుత్వము, విశ్వాసము, నమ్రత, ఆశానిగ్రహము.

నా క్రైస్తవ జీవిత ప్రారంభములో అనేకమంది భక్తులు, పరిశుద్ధాత్మ వరముల ద్వార నడిపించబడిన వారి జీవితములను పరిశీలించినపుడు, వారు అనేకమైన లోటులలో నుండుట నేను కనుగొని ఆశ్చర్యచకితుడనైతిని. నా చిన్న విశ్వాసముతో వారి జీవితమును పోల్చినపుడు, పర్వతములవలె పెరిగిన పరిశుద్ధుల జీవితములలో భయంకరమైన పాపములలో వారుండుట గమనించితిని. తదుపరి నేను వాక్యమును పరిశీలించుట ద్వార అటువంటి వారికి సహితము దేవుని కృపావరములు, మార్పు చెందిన జీవితము లేకుండగనే అనుగ్రహింపబడినవను విషయమును పరిశుద్ధ గ్రంథములో పరిశీలించగలము.

"ఏలయనగా దేవుడు తన కృపావరముల విషయములోను, పిలుపు విషయములోను పశ్చాత్తాపపడడు." రోమ 11 : 29.

దేవుడు అనుగ్రహించు ఏదైనను కొరత లేకుండగ అనుగ్రహించును. వాటిని తిరిగి తీసుకొనడుగాని మనయొక్క అవిధేయత ద్వార అటువంటి గొప్ప వరములను శక్తిని పోగొట్టు కొందుము.

మత్తయి సువార్తలో ప్రభువు చెప్పిన మాటలను ధ్యానించుదము.

"మంచి ఫలములు ఫలింపని ప్రతిచెట్టు నరకబడి అగ్నిలో వేయబడును. కాబట్టి మీరు వారి ఫలములవలన వారిని తెలిసి కొందురు. ప్రభువా ప్రభువా అని పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని, పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా ? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా ? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరు

గను. అక్రమము చేయువారలారా నా యొద్దనుండి పోండని వారితో చెప్పుదును." మత్తయి 7 : 19-23.

పై భాగమునుబట్టి, తండ్రి చిత్త ప్రకారము చేయువాడే పరలోక రాజ్యములో ప్రవేశించును. మనము ప్రభువు రాజ్యములో చేరవలెనన్న, విధేయత గలవారమై ఆయన చిత్తమును నెరవేర్చవలెను. వీటికిమించి ఆయన యిచ్చిన నూతనమైన ఆజ్ఞ అనగా ఒకరినొకరము ప్రేమించుట ప్రాముఖ్యము.

మనము పరిపూర్ణులముగు పర్యంతము వరములు అనుగ్రహించబడవలెనని ఆయన వేచి యుండడు. ఆయన వాక్యమును విశ్వసించి, ఆయనవైపు తిరుగుటద్వార పరిశుద్ధాత్మ వరములు మనలో ప్రారంభించును. నూతన నిబంధనలో యివ్వబడిన నీతిని మనము పాపములోనున్న సమయమందు సహా ఆయన మనకనుగ్రహించెను. దేవుని యొక్క నీతి మన రక్షణలో ఒక భాగమై యుండెను. మనము పరిపూర్ణమైన పశ్చాత్తాపముతో ఆయనవైపు తిరిగిన, పరిపూర్ణత చెందుటకు ముందుగనే ఆయన తన వరములను మనపై కుమ్మరించును.

మత్తయి సువార్త యందు ప్రభువిట్లు చెప్పెను. "అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును. తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును. వెదకువానికి దొరకును తట్టువానికి తీయబడును. మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టెను అడిగిన యెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగిన యెడల పామునిచ్చునా? మీరు చెడ్డవారై యుండియు, మీపిల్లలకు మంచి యీవులనియ్య నెరిగి యుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి యీవుల నిచ్చును." మత్తయి 7 : 7-11.

యిప్పుడు మనము ఆత్మీయ వరములు, ఫలములయొక్క తారతమ్యమును గుర్తించుట అవశ్యకము.

"క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు." గలతీ 5 : 24. ఆత్మఫలము ఆత్మకు సంబంధించినది. మనము ప్రభువుకు సమీపముగ నడచుటద్వార అవి మనకు ప్రాప్తించును. ఆత్మ ఫలములు వరములు కానేరవు. ఈఫలములను బట్టియే ప్రభువు మనలను తీర్పుతీర్చుటకై ఉపయోగించబడు సాధనములై యున్నవి.

అవశ్యకముగ ఒక సందర్భములో నేను ఆత్మీయ పరిశుద్ధతనుగూర్చి తెలుసుకొంటిని. వివేచన అనువరము పొందగోరువారు, జీవితములయందు పరిశుద్ధతను కలిగియుంటేనేగాని ఈవరమును పొందలేరు. దయ్యములను పారద్రోలు పరిచర్యయందు వివేచన ప్రాముఖ్యమయిన పాత్రను వహించును. నీవు పాపమునందు జీవించుచు, దయ్యములను వెళ్ళగొట్ట ప్రారంభించినట్లయితే, సాతాను మాటి మాటికి నీమీద నిందారోపణచేయును.తద్వార నీవు వానికి పరిహరముగ నుందువు.సహోదరులమీద నిందారోపణ చేయు వ్యక్తులయందు ఈవివేచన వరము పనిచేయదు. నీ జీవితమునందు పాపమును దాచుకొని ఎదుటి వ్యక్తియొక్క జీవితములోని సాతానుశక్తులను పారద్రోల ప్రయత్నము చేసినయెడల తొందరలోనే, తప్పక నీవు నీ ప్రయత్నములందు తప్పిపోయెదవు.

మనము అన్నిస్థితుల యందును తగుస్థిరత్వమును కలిగి యుండవలెను. కొందరయితే ఆత్మఫలముల యందును, మరికొందరు ఆత్మ వరముల యందును ప్రత్యేకతను కలిగి యుందురు.

క్రీస్తు శరీరమందు వాడబడు వరములు ఒకరికి క్షేమాభివృద్ధి హెచ్చరిక, ఆదరణలతో కట్టబడుటకై పనిచేయును. అందువలననే ఆత్మఫలములతోపాటు ఆత్మ వరములను కూడ సంఘములో కలిగి యుండవలెను.

# 3. క్రీస్తు శరీరములో మనకున్న స్థానము
# (FINDING OUR PLACE IN THE BODY OF CHRIST)

క్రీస్తు శరీరమందు మనకున్న స్థానమును గూర్చి రోమ 12 : 1-6 లో చాల విపులముగ విశదీకరించబడినది. "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమయినది"

1 కొరింథీ 12వ అధ్యాయములోనున్న ఆత్మీయవరములు మన జీవితములో స్థాపించబడవలెనన్న, మొదటిగ మన జీవితమును దేవునికి సజీవయాగముగ సమర్పించవలెను. మనప్రాణము, శరీరము దేవునికి అర్పింపవలెను. తదుపరి వాక్యమును గుర్తించెదము.

"మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి." రోమ 12 : 2.

మనము క్రీస్తునొద్దకు చిన్నపిల్లలవంటి మనస్సుతో వచ్చినచో మనము ఆయన ఆత్మను, మనస్సును కలిగి యుందుము.

"ఆత్మానుసారమైన మనస్సు జీవమును, సమాధానమునై యున్నది. ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమై యున్నది. అది ధర్మశాస్త్రమునకు లోబడదు. ఏ మాత్రమును లోబడదు." రోమ 8 : 6-7.

ప్రకృతి సంబంధమైన మనస్సు దేవుని విషయములను ఏ మాత్రమును గుర్తింపదు.

"ప్రకృతి సంబంధియైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపడు, అవి అతనికి వెఱ్ఱితనముగా ఉన్నవి." 1 కొరింథీ 2 : 14.

నేను సామాన్య క్రైస్తవునిగ, సభ్యునిగ సంఘములకు హాజరగుచున్న తరుణములందు, కొన్ని గ్రూపులకు చైర్మన్‌గ వ్యవహరింపబడు చుండెడివాడను. నా యింటియందు గ్రూపువారమందరము కొన్ని విషయములను ఆలోచించుటకు కూడుకొనెడివారము ఆ గ్రూపులో ఒక వ్యక్తి బాలమితముగ మాట్లాడెడివాడు. అతను చెప్పు

ప్రతిమాటయు ఆశక్తికరముగను, గుర్తింపయోగ్యముయినదిగ యుండెడిది. వాక్యమందు గల గంభీర అవగాహన అతని యందున్నట్లు నేను గుర్తించితిని.

ఒక రాత్రి కూటము అనంతరము నెమ్మదిగ నా యొద్దకువచ్చి, సహోదరుడా! నీవు తిరిగి జన్మించు పర్యంతము ప్రభువు యొక్క వాక్యమును ఏ మాత్రమును అర్థము చేసుకొనలేవు. అని నాతో అనెను. దేవుని విషయములను ఆత్మానుసారముగ వివేచింపవలెను. కనుక నీవు తిరిగి ప్రభువునందు జన్మించినచో నీ మనోనేత్రము వెలిగింపబడి దేవుని గ్రంథమును గూర్చిన అవగాహనను కలిగి యుందువు. అని హెచ్చరించెను.

వెనువెంటనే నేను, నీవు ఎంతగా బైబిలును పఠించుచుంటివో, అంతకంటె ఎక్కువగ నేనును పఠించుచుంటిని. అని మొండిగ అతనితో అంటిని. అయినను అది సత్యమైన ఒప్పుకోలు కాదు. అనేకమార్లు బైబిలును తెరచి చదివినను అర్థము చేసుకొనలేక పోయెడి వాడను. కాని ఎప్పుడయితే చందిబిడ్డవలె నా పాపములకు పశ్చాత్తాపపడి యేసు ప్రభువును విశ్వాసముద్వార నా హృదయములో చేర్చుకొనిన తరువాత, నా మనోనేత్రము వెలిగింపబడి బైబిలుగ్రంథమును అర్థము చేసుకొను శక్తిని పొందితిని.

"ఉత్తమమును అనుకూలమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు." రోమా 12 : 2. ఈ విషయము ఆరోహణక్రమములో వివరించబడినది. మంచిది అనుపదముతో ప్రారంభించబడి, అనుకూలము, సంపూర్ణమైన అనుపదములతో ముగించబడినది.

ఆత్మీయ వరములు పొందు నిమిత్తమై ముఖ్యముగ మన మనస్సులు మార్పు చెందవలసి యున్నవి. అందువలననే మనకు మంచిదియు, అంగీకార యోగ్యమునైన దియు, పరిపూర్ణమైన దేవుని చిత్తమును తెలుసుకొనుట అవశ్యకము. యివన్నియు దేవుని వాక్యమునకు విధేయత చూపుటవలననే సంభవించును.

మనలో ప్రతివారికి తగుపరిమాణములో ఆయన విశ్వాసము అనుగ్రహించెను.

"తన్నుతాను ఎంచుకొన తగిన దానికంటె ఎక్కువగా ఎంచుకొనక, దేవుడు ఒక్కొక్కరికి వివభజించి యిచ్చిన విశ్వాస పరిమాణ ప్రకారము తాను స్వస్థ బుద్ధిగల వాడగుటకై తగిన రీతిగా తన్ను ఎంచుకొనవలెనని నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి మీలోనున్న ప్రతివానితోను చెప్పుచున్నాను."

కనుక ప్రతివారు ప్రభువుద్వార అనుగ్రహింపబడిన విశ్వాస పరిమాణమును కలిగి యున్నారు. మనకు క్రీస్తునందున్న స్థానమును గుర్తించుట ద్వార విశ్వాస

పరిమాణము అభివృద్ధి చెందును. పౌలు యిట్లు చెప్పుచున్నాడు. ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను ఈ అవయవములన్నిటికి ఒక్కటే పనియేలాగున ఉండదో". రోమా 12 : 4-5.

మనము ఏ స్థానములో క్రీస్తునందుంటిమో మొట్టమొదటగ గుర్తింపవలెను. ఒంటరిగ శరీరముతో నిమిత్తము లేకుండగ జీవింపలేము. మనము క్రీస్తు శరీరములో భాగమై యుండవలెను. ఎక్కడ క్రీస్తు ప్రభువుగను, రాజుగను ఆరాధింపబడుచున్నాడో ఆ సహవాసములో కలసి సభ్యత్వమును పొంది, క్రీస్తు శరీరముతో అమర్చబడి, క్రీస్తు సంఘమునకు లోబడి జీవించుట ప్రాముఖ్యము. మనము ఈ స్థితిలో జీవించుచు, క్రీస్తు శరీరముద్వారా ప్రోత్సాహపరచబడి ఉత్తేజము చెందవలెను

సాతాను దేవుని బిడ్డలపై ప్రయోగించు అస్త్రములలో గర్వమనునది ఒక బాణమై యున్నది. మనము దేవుని వరములను కలిగి జీవించుచున్నప్పుడు వలాని సోదరునికంటే నేను యోగ్యుడను. పరిశుద్ధతలో పాలు ఎక్కువ పరిమాణమునందున్నది. అని తలంప చేయును. ఈ గర్వముతో సాతానుడు మనలను ఎదుర్కొని గొప్పగ ఎంచుకొనునట్లు చేసి, దిగజారిపో చేయును.

మనము ఏ సంఘములో సభ్యులుగ వుంటిమో ఆ సంఘము మనయొక్క పరిస్థితులను గుర్తించి, నిజముగ మనము ఆత్మలో నడిపింపబడుచున్నామో, లేక వేరే విధమునైన ఆత్మలయందు నడిపింపబడుచున్నామో గుర్తించి మనలను హెచ్చరించ వలసిన బాధ్యత ఆ సంఘముపై యున్నది. అందువలననే ప్రభు చెప్పెను.

"తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును. తన్నుతాను తగ్గించుకొను వాడు హెచ్చింపబడును." మత్తయి 23 : 12.

మనము క్రీస్తు శరీరమునందు విధేయులమయి జీవించుటవలన, మనకు కలిగిన వరములనుగూర్చి వివేచించి, తగిన హెచ్చరికను పొందగలము. క్రీస్తు శరీరమునకు లోబడనిచో ప్రభువు మన కనుగ్రహించిన వరముల విషయములో తప్పిపోదుము.

ఆఖరి మెట్టును గుర్తించెదము.

"మన కనుగ్రహింపబడిన కృప చొప్పున వెవ్వేరు కృపావరములు కలిగిన వారమై యున్నాము గనుక, ప్రవచన వరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము. పరిచర్యయయితే పరిచర్యలోను, బోధించు వాడయితే బోధించుటలోను, హెచ్చరించు వాడయితే హెచ్చరించుటలోను పనికలిగియుందము." రోమా 12 : 6, 7, 8.

# 4. పరిశుద్ధాత్మ వరములను పొందుకొనుట
## (RECEIVING THE GIFTS OF THE HOLY SPIRIT)

గతించిన అధ్యాయములో క్రీస్తు శరీరమందు మనకున్న స్థానమును గుర్తించితిమి. క్రీస్తు శరీరములో ఒక అంగముగ, మనము పరిశుద్ధాత్మయను వరమును చేతులు మన తలలపై నుంచుటద్వార పొందగలము.

రోమ పత్రికయందు పౌలు యీ విధముగ చెప్పుచున్నాడు.

"మీరు స్థిరపడవలెనని, అనగా మీకును నాకును కలిగియున్న విశ్వాసముచేత ఒకరిచే ఒకరము ఆదరణ పొందవలెనని ఆత్మ సంబంధమైన కృపావరమేదైనను మీకిచ్చుటకు మిమ్మును చూడవలెనని మిగుల అపేక్షించుచున్నాను." రోమా 1:11-12.

పరిశుద్ధాత్మ సహాయమున, అభిషేకమున, యితరులకు ఆత్మ వరములను చెందచేయవలెనని పౌలు దృఢ నిశ్చయమును కనబరచుచున్నాడు. అందువలన యవ్వనస్తుడైన తిమోతికు పౌలు యిట్లు వ్రాయుచున్నాడు.

"ఆ హేతువుచేత నా హస్త నిక్షేపణమువలన నీకు కలిగిన దేవుని కృపావరము ప్రజ్వలింప చేయవలెనని నీకు జ్ఞాపకము చేయుచున్నాను."

పౌలు తన హస్తములను తిమోతిపై యుంచుటవలన ఆత్మ వరములను పొందినట్లుగ యిచ్చట రూఢి యగుచున్నది. మనమిచ్చట కనుగొను విషయము ఏమనగా! "పెద్దలు హస్త నిక్షేపణము చేయగా ప్రవచన మూలమున నీకు అనుగ్రహింపబడి నీలో ఉన్న వరమును అలక్ష్యము చేయకుము." 1 తిమోతి 4 : 14.

దీనినిబట్టి పెద్దలు కూడుకొని హస్త నిక్షేపణముచేయగ కొన్ని వరములు సంప్రాప్తమగునని రూఢి యగుచున్నది. మరియు పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "నా కుమారుడైన తిమోతి నీవు విశ్వాసమును, మంచి మనస్సాక్షియు కలిగినవాడవై నిన్ను గూర్చి ముందుగా చెప్పబడిన ప్రవచనముల చొప్పున ఈ మంచి పోరాటము పోరాడవలెనని వాటినిబట్టి యీ ఆజ్ఞ నీకు అప్పగించుచున్నాను." 1 తిమోతి 1 : 18.

ఈ రీతిలో ప్రజలు దేవునియొక్క వరములను పొందవలెనని ప్రోత్సహించుట గొప్ప మార్గముగ నున్నట్లుగ నేను భావించుచున్నాను.

కొన్ని సంవత్సరములు ఒక సంఘములోని సభ్యులు పరిశుద్ధాత్మ వరమును పొందవలెనని వారితో కలసి వారి నిమిత్తము ప్రార్థించియుంటిని. మొదటిగ సంఘ

నాయకునితో కలసి ప్రార్థించి, వారిలో ప్రతివారిపై చేతులుంచితిమి. మరియు నేను కనుగొనిన సత్యమేదనగా, నేను ప్రభువునందు వేచియుండి, సంఘము పొంద నపేక్షించుచున్న వరములను నాలోనికి పొందుపరచుకొని వారిపై చేతులుంచిన యెడల అవి వారికి సంప్రాప్తమగునని తెలుసుకొంటిని. ఆ విధముగ ఆ వ్యక్తులు వరములను పొందునట్లుగ ఆజ్ఞాపించెడివాడను. నా భార్యకు ప్రభువనుగ్రహించిన ప్రవచన మూలమున, ఆయా వ్యక్తులు పొందబోవు వరములను గూర్చి ముందుగనే వారికి తెలియపర్చెడిది. తద్వార వారియొక్క విశ్వాసము బలాభివృద్ధిచెందె వారు ఆయా వరములను పొందగల్గెడివారు. మేము తిరిగి ఆ సంఘమును సంవత్సరము తమపరి దర్శించినప్పుడు అనేకులలో ఆత్మవరములు పనిచేయ ప్రారంభించుట మేము కాంచెడివారము.

కొన్ని సంవత్సరముల క్రితము మెల్‌బోర్న్ ఆస్ట్రేలియా దేశములలో ఒకసంఘ సమావేశమునందు ఆత్మవరములను గూర్చి వాక్య పరిచర్య చేయుచు, కొంతమంది సంఘ నాయకులను ముందునకు రమ్మని పిలచితిని. మొదటి వ్యక్తిపై నేను చేతులుంచి, నాభార్యయొక్క ప్రవచనముద్వార ఆయా వరములను ఆ వ్యక్తి పొందునట్లు ఆజ్ఞాపింపగా, ఆ వ్యక్తి ఆత్మవలన ఉత్తేజము పొందినవాడై మరియొక వ్యక్తిపై చేతులుంచగ, ఆ ఎదుటి వ్యక్తి పొందబోవు వరములను ప్రభువు అతనికి తెలియజేయగ అతను నోరు తెరచి ఆ వరమును పొందమని ఎదుటి వ్యక్తికి ఆజ్ఞాపించెను. ఈ విధముగ ఆ యిరువురు వ్యక్తులు ప్రభువు వారికి ఆత్మవలన బయలుపర్చిన వరములను మిగిలిన సంఘ సభ్యుల తలలపై చేతులుంచి పొందనాజ్ఞాపింపగా వారు ఆత్మ వరములను పొంద ప్రారంభించిరి. చిట్టచివరి వరుస వరకు వారు దిగి యీ విధముగ పరిచర్యను జరిగించిరి. సాధారణముగనేనిట్లు ప్రార్థించెదను. ప్రభువా ఈ వరమును, యింకను యితర వరములను ఈ సోదరిపై లేక సోదరునిపై కుమ్మరించుము అని. ఎందువలననగా మనము దేవుని కృపను పరిమితము చేయరాదు. మనము అడుగు వాటన్నిటికంటె అత్యధికముగ చేయగల దేవుడాయన.

యిట్లు చేతులుంచి ప్రార్థించుటవలన కొన్ని గొప్ప కార్యములు సంభవించుట నేను చూచుచుంటిని. తద్వార రోగ స్వస్థత వరములను పొందుట, భాషలకు అర్థము చెప్పుట, ప్రవచించుట మొదలగు వరములను పొందుచుండిరి. కనుక నేను మీకు జ్ఞాపకము చేయునదేమనగా, ఈ ఆత్మీయ వరములు వాక్యానుసారముగ చేతులుంచుట ద్వార మీకు సంభవించునని హెచ్చరించుచున్నాను.

ప్రభువు ఈ పద్ధతికే పరిమితుడని భావించరాదు. కాని నీవు ప్రేమించు నీ సంఘము, వారి పెద్దలు నీపై చేతులుంచి ఆత్మీయ వరములు పొందమని ఆజ్ఞాపించుట బహుశ్రేష్టమయిన విషయము. మనము క్రీస్తు శరీరమునందు అతుకబడి యుంటిమి గావున ఆ శరీరమే మనలను వివేచింపదగును. సంఘము నీవు పొందిన వరమును గూర్చి నిన్ను ప్రోత్సహ పరచునపుడు, మరి యింకను ధైర్యముతో ఆ పరిచర్యయందు ముందుకు సాగగలవు. చిన్న చిన్న కూటములయందు దేవుని ప్రేమ, సహోదర ఐక్యత మెండుగనున్నట్లు నేను కనుగొంటిని. అట్టి తరుణములందు ఆత్మ వరములు సులభముగ వారిమధ్యన కార్యకారిగ నుండగలవు.

# 5 దైవాభిషేకము

## (THE ANOINTING OF GOD)

మనము, మొదటి కొరింథీయులకు వ్రాసిన పత్రికలోనున్న ఆత్మీయ వరము లనుగూర్చి వివరముగ తెలుసుకొనుటకు ముందుగ దేవునియొక్క అభిషేకము అనగ యేమిటో తెలుసుకొనుట మంచిది. "అయితే ఆయనవలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది. గనుక ఎవడును మీకు బోధింపనక్కరలేదు. ఆయన యిచ్చిన అభిషేకము సత్యమేగాని అబద్ధము కాదు." 1 యోహాను 2 : 27.

మరియు అభిషేకమునుగూర్చి 1 యోహాను 2:20 లో యీ విధముగ వివరించ బడినది. "అయితే మీరు పరిశుద్ధుని వలన అభిషేకము పొందినవారు గనుక సమస్త మును ఎరుగుదురు". వేరేగ చెప్పదలచినచో, మీరు పరిశుద్ధాత్మ అభిషేకము పొందిన వారు అనవచ్చును. దీనినిబట్టి మనలోను ఒక అభిషేకమున్నదని వినుచున్నాము. ఆ అభిషేకము ఎట్లు మనకు సంభవించెను? యోహాను 16:13 ప్రకారము దైవాభిషేకము అనునది పరిశుద్ధాత్మ మన జీవితములలో జరిగించు క్రియయై యున్నది. "అయితే ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును. ఆయన తనంతట తానే యేమియు బోధింపక వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును."

దేవునియొద్ద వినిన సత్యములను మనకు తెలియ పరచుటకై పరిశుద్ధాత్మ ఈ లోకమునకేతెంచెను.

పాత నిబంధన గ్రంథములో చూచినట్లయితే అభిషేక తైలము వివిధ రకము లైన సుగంధ ద్రవ్యములతో చేయబడినట్లున్నది. "పరిశుద్ధస్థల సంబంధమైన తులము చొప్పున అచ్చమైన గోపరసము, లవంగిపట్ట, నిమ్మగడ్డి, ఒలీవనూనె సంభారము.... అవి అతి పరిశుద్ధమైనవిగా ఉండునట్లు వాటిని ప్రతిష్ఠింపవలెను. మరియు వాటిని తగులు ప్రతి వస్తువు ప్రతిష్ఠితమగును. మోషే ఆజ్ఞాపించబడినట్లుగ అభిషేకతైలమును అహరోను తలపై ప్రోక్షించి దేవుని పరిచర్యకై ప్రత్యేకపరచెను. "మరియు అతడు అభిషేక తైలములో కొంచెము అహరోను తలమీద పోసి అతని ప్రతిష్ఠించుటకై అత నిని అభిషేకించెను." లేవి 8 : 12.

కనుక వివిధ రకములైన సుగంధ ద్రవ్యములచే తయారు చేయబడిన అభిషేక

తైలము యాజకుల ఏర్పరచబడబోవు వారిమీదను, రాజులుగ నియమింపబడు వారి మీద ప్రోక్షించి అభిషేకము చేయుదురని మనము గుర్తించగలము.

సౌలు, దావీదులు కూడ రాజులుగ నియమింపబడు నిమిత్తము యిట్టి అభిషేకమును సమూయేలుద్వార పొందగలిగిరి. ఈ దినమ నీయబడిన కీర్తనలో, కీర్తనల గ్రంథకర్త యిట్లు చెప్పుచున్నాడు.

"అది తలమీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని అంగీల అంచువరకు దిగజారిన పరిమళ తైలమువలె నుండును. సీయోను కొండలమీదికి దిగి వచ్చు హెర్మోను మంచువలె నుండును. ఆశీర్వాదమును శాశ్వత జీవమును అచ్చట నుండవలెనని యెహోవా సెలవిచ్చియున్నాడు." కీర్తన 133 : 2-3.

అభిషేకతైలము అహరోను తలపైనుండి గడ్డము మీదుగాకారి అతని అంగీల అంచువరకు దిగజారినట్లు గమనించుదము. ఈ తైలము పోయబడినప్పుడు ఒక విధమైన వెచ్చదనము శరీరమందు వ్యాపించును. ఈ అభిషేకతైలము చక్కని సువాసన నిచ్చునదై యున్నది. యిదే తైలము మన ప్రధాన యాజకుడైన యేసు క్రీస్తు జీవితమునందు గమనించగలము." కీర్తన 45 : 8.

"నీ వస్త్రములెల్ల గోపరస వాసనే అగరు వాసనే లవంగి పట్ట వాసనే." కీర్తనలు 45 : 8.

అనేక కూటములయందు నిజమైన పరిశుద్ధాత్మ అభిషేకమును, ఒక విధమైన పరిమళ వాసనవలె పీల్చుట కనుగొనగలము. ఈ పరిమళవాసన, భయంకరమైన సాతాను దుర్గంధమునకు వ్యతిరేకముగనుండును. అనేకమంది ప్రజలు దేవుని పరిమళవాసనను, పరిశుద్ధాత్మ అభిషేక కూటములలో ఆఘ్రానించగలము. అటువంటి కూటములయందు పరిశుద్ధాత్మ తాకిడికి అనేకులు స్వస్థత నొందుదురు. మనము క్రొత్త నిబంధన ప్రకారము, రాజులుగను, యాజకులుగను తీర్చబడి యున్నాము.

"అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు." 1 పేతురు 2 : 9.

మరియు ప్రకటన గ్రంథమందు మరియొక భాగమును చూడగలము." ఆయన

మనలను మన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగను, యాజకులనుగాను చేసెను." ప్రకటన 1 : 6.

ప్రభువు ప్రతి విశ్వాసిని అభిషేకించి, ఆయన నిమిత్తము రాజులైన యాజక సమూహముగ తన మహిమ నిమిత్తము చేయును. ఈ అభిషేకమునుగూర్చి పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికయందు చూడగలము. "మీరు కూడ క్రీస్తునందు నిలిచి యుండునట్లుగా మిమ్మును సిద్ధపరచి అభిషేకించినవాడు దేవుడే." 2 కొరింథీ 1:21.

ఆత్మాభిషేకము పొందిన తదుపరి, విడువక మా గృహమునందు ప్రార్థన కూటములు జరుగుచుండెడివి. ఆ కూటములు దినము వెంబడి దినము, వారము వెంబడి వారము నడుపబడుచుండగ, అనేకమంది యితర సంఘ సోదరులు ముఖ్యముగ పెంతెకొస్తు సోదరులువచ్చి ఆత్మీయ వరములు అనుగ్రహించు పరిచర్యలో తోడ్పడుచుండెడివారు.

36 మాసములు విడువక ఆ కూటములకు హాజరయిన ఆ సోదరుడు నాతో నిలచి రోగస్వస్థత కూటములలో మేము యిట్లు ప్రార్థించుచుండగ, అప్పుడప్పుడు అతడు నన్నిట్లు ప్రశ్నించుచుండెడివాడు. సహోదరుడా! బిల్ నీవు దేవుని సువాసనను ఆఘ్రాణించుచున్నావా? అందుకు, లేదు నాకు ఎటువంటి సువాసనయు తగులుట లేదనెడివాడను. అతడు వెనువెంటనే, అవును పరిశుద్ధాత్ముడు యిప్పుడునే యున్నాడు. ఆయన ఉనికిని నేను గుర్తించుచున్నానని అనెడివాడు. ప్రతిదినము యిట్లు కూటములు జరుగుచుండెడివిగాని నేనెన్నడును పరిశుద్ధాత్మునియొక్క సువాసనను ఆఘ్రాణించ లేక పోయెడివాడను. ఆ 36 వారములు పరిశుద్ధాత్మునికొరకై మిగుల ప్రాకులాడితిని.

ఒకనాటి రాత్రి వయస్కురాలైన సోదరి ఆ కూటములకేతెంచెను. ఆమెను ఆ సోదరుడిట్లు ప్రశ్నించెను. సోదరీ నీవు పరిశుద్ధాత్ముని సువాసనను ఆఘ్రాణించు చున్నావా? అని. అట్లు ఆమెను ప్రశ్నించిన వెంటనే, పరలోకము తెరువబడి, పరిశుద్ధాత్మ తైలము నాపై పోయబడి, చక్కని మెచ్చని సువాసనతో కూడిన అనుభూతిని పొందితిని. ఆ అనుభవానంతరము నా విశ్వాసము, నా హృదయము ఆయన వైపు త్రిప్పబడి స్వాభావిక మనస్సును విడచి. ఆత్మానుసారమైన మనస్సును కలిగియుండుట ప్రారంభించబడెను.

నేను పరిశుద్ధాత్మతో నింపబడినను పరిశుద్ధాత్మాభిషేకమును పొందలేకుండగ కొంతకాలము అడ్డగించబడితిని. మన మెల్లప్పుడు పరిశుద్ధాత్మ అనుభవములోనికి

తరచుగ తరలించబడను. ఒకసారి నేను సింగపూర్‌లో జరుగు కూటములకు ఆంగ్లికన్ బిషప్‌గారయిన ఛియోద్వార ఆహ్వానించబడితిని. అనేక సంవత్సరములనుండి దైవసేవ చేయు సోదరుడును పిలువబడెను. ఆయన ఆత్మాభిషేకమును గూర్చియు ఆత్మ కార్యములను గూర్చియు ఆశక్తితోవిని వాటివైపు మ్రొగ్గుచూపుట నేను గమనించి, ఆయనను హెచ్చరించితిని. నేను పరిశుద్ధాత్మనుగూర్చి, వాటి వరములను వివరించుచుండగనే పరిశుద్ధాత్మ అభిషేకము పొంది, తనసేవలో ముందుకు సాగిపోవుట జరుగుచున్నది. నీవు ఈ పుస్తకమును చదువుచుండగ యిటువంటి అనుభవమును పొందునీవును ఆశకలిగి యుండవచ్చును. ఈ అనుభవములనుపొందని వారిలో రెండు విధములైన ఆటంకములు నిలుచుచున్నవి. ఒకటి అవిశ్వాసము. రెండవది తప్పుడు సిద్ధాంతములను అవలంభించుట. ఈ రెండును దేవునియొక్క మార్గములను అడ్డగించును. ఒకప్పుడు నేను ఒక సంఘ సభ్యునికి వాక్య పరిచర్య చేయుచుండగ, నేనెన్నడును దేవునియొక్క అభిషేకమును అనుభవించలేదని చెప్పెను. అతని పరిస్థితి గుర్తించి, సిద్ధాంతము లవలన నీ మనస్సు అడ్డగించబడినదని చెప్పితిని. అతను చాల నమ్రతతో కూడుకొనినవాడు కావున వెంటనే తన పరిస్థితిని గుర్తించి నా యొక్క సలహాను పాటించి మనస్సునకు పట్టిన మాలిన్యమును శుద్ధి చేసుకొని దేవునియొక్క కృపకై కనిపెట్టి ప్రార్థించుచుండ, దేవుని ఆత్మ ఆయనను ఆక్రమించుటద్వార క్రింద పడి ఆత్మయందు ఒప్పించబడెను. అప్పటినుండి ఆత్మాభిషేకమును గూర్చిన గొప్ప అనుభవమును కలిగి జీవించుచున్నాడు. మనము రక్షణను పొంది క్రీస్తులో జీవించుచున్నను, అవిశ్వాసమనునది మనలను వెంటాడుచునే యుండును. కనుక మనస్వభావసిద్ధమైన కొన్ని విషయములను పూర్తిగ రూపుమాపవలెను. అందువలననే అనేక సమయములలో, ఎవరి నిమిత్తమైనను ప్రార్థించుటకు ముందుగ, అవిశ్వాసమనే దయ్యపు శక్తిని పారద్రోల ప్రారంభింతును. తద్వార గొప్ప అద్భుతములు జరుగుట కనుగొంటిని.

మేము ఫిజీ ద్వీపములో ఒక క్రైస్తవ సమ్మేళనమునకు హాజరయినప్పుడు మాతో కూడ ఒక ప్రొఫెసరును ఆ కూటములకు హాజరయ్యెను. అతను పరిశుద్ధాత్మ పూర్ణుడై పరిశుద్ధాత్మలో ఆనందించుచు, బిల్, యిటువంటి గొప్ప అనుభవమునుగూర్చి నేను మును పెన్నడు ఎరుగను. మరియు ప్రజలు దేవుని ఆత్మలో ఎట్లు పడగొట్టబడుదురో అను యనుభవమును యిప్పుడు నేను గ్రహించితినని సాక్ష్యమిచ్చెను. ఒక వ్యక్తికి నేను ప్రార్థన చేయుచుండగ, పరిశుద్ధాత్మ నింపుదల ఆయనకై వేచియుండుట

గమనించి, ప్రొఫెసరును పిలచి, చూడుము. పరిశుద్ధాత్మ అభిషేకతైలమును ఆఘ్రాణించుము అని చెప్పితిని. అయినను అతను ఏమియు ఆఘ్రాణించలేకపోయెను. తరువాత నేను యేసు నామములో అభిషేకతైలమును ఆఘ్రాణించమని చెప్పితిని. అయినను అతను ఏమియు జవాబు చెప్పకయే అట్లు పడియుండెను. వెంటనే నేను అతని అవిశ్వాసమును క్రీస్తు నామములో బంధించితిని. అట్టి తరుణమందు ఒక పొడవైన ఫిజీ దేశపు స్త్రీ ప్రార్థనయందు పోరాడుట గమనించితిని. అతను వెంటనే అవిశ్వాసము నుండి తేరుకొని దేవునియొక్క ఆత్మతైలసువాసనను ఆఘ్రాణించితినని సాక్ష్యమిచ్చెను.

నీవు దేవుని ఆత్మ అభిషేకము లేకుండ జీవించుచున్న యెడల, నీవు దయ్యపు ఆత్మతో నింపబడితివని నేను చెప్పుటలేదు. కాని ఏదో ఒక విషయము మన ఆత్మలను బంధించి, అవిశ్వాసమునందు నివసింప చేయును. ప్రభువా అవిశ్వాసమునుండి నన్ను విడుదల చేయుము అని ఆయనను వేడినచో, మనలను విడుదలచేసి ఆత్మాభిషేకముతో నింపును.

యితరుల నిమిత్తమై ప్రార్థించువారు, విడుదల సేవలయందు నడిపించబడువారు, వారి నిమిత్తము వారే దేవునిలో సరిచేసుకొనుట చాలమంచిది.

# 6. ప్రేమ

## ( LOVE )

"కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును. వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే." 1 కొరింథీ 13 : 13. మనకు పరిశుద్ధాత్మ విషయములను విపులముగ తెలుసుకొనుటకు ముందుగ కొంచెము సమయమును ప్రేమనుగూర్చి తెలుసుకొనుటలో గడుపుదము. 1 కొరింథీ 13 : 13 లో చెప్పబడిన ప్రేమ శాశ్వతమైన ప్రేమ. యిది దేవునివలన యివ్వబడిన ప్రేమ. మనము దేవునికి విధేయులమై జీవించుటద్వార ఈ ప్రేమను అనుభవించగలము.

పరిశుద్ధాత్ముడైన పౌలును ఈ విషయముల నిమిత్తమై మంచి జ్ఞానముతోనింపి యితర సంఘములకు వివరించుటకై వాడుకొనిరో చూచి ఆశ్చర్యపడుచుందును. 1 కొరింథీ 13వ అధ్యాయములో ఆత్మావేశముచే ప్రేమను గూర్చియు, 14వ అధ్యాయమందు ఆత్మవరములు సంఘమునందు ఎట్లు నిర్వహించబడునో దానిని గూర్చియు వివరించి యుండెను. ఈ రీతిగ సమస్త వరములు సంఘములో, వ్యక్తులలో కార్యకారి కావలయుననిన ప్రేమ అత్యవసరమైయున్నది. విశ్వాసము, నిరీక్షణ యుండవచ్చునుగాని, దేవుని శక్తి, మహిమ ఆ ఎదుటి వ్యక్తిపై పనిచేయవలెననిన ప్రేమయే ముఖ్యము. నేను క్రీస్తు శరీరములో ఒక అవయవమని భావించి, యితర అవయవములనుకూడ ఒకే రీతిగ పరిగణించుట, వారికొరకై ప్రాణము సహితము త్యాగము చేయుటకై వెనుకాడను.

నీవు ప్రభువు మహాప్రేమను కలిగియుంటివని ప్రజలు గుర్తించునపుడు, ప్రభువు ప్రేమ ఆపరిస్థితులలో ప్రవహించుట ప్రారంభించును. వారు వారి పాపముల నిమిత్తము ఖండించబడుదురని భావింపక, యేసు ప్రేమ వారివారి రోగములను స్వస్థపరచును అను ధైర్యమును కలిగియుందురు.

గత కొద్ది సంవత్సరములను ప్రజలను క్రీస్తు ప్రేమనుబట్టి ప్రేమించు అనుభవమును నేను కలిగియుండిన ఈ ప్రేమనుగూర్చి నోటితో చెప్ప, వాటిని చెవితో వినుట ద్వారా నాలో నూతనత్వము పుట్టుచున్నది. ఈమాటనే దేవునియొక్క శక్తిని, అభిషేకమును విడుదల చేయును. మనవారు, మన విషయములు మనలను విడనాడుచున్న సమయమందు సహితము, ఈప్రేమ ఎన్నటికిని మనలను వెంటాడుచునే యుండును. కనుక విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ, యీ మూడింటిలో ప్రేమయే శ్రేష్ఠమైనది.

సంపూర్ణ సువార్త వ్యాపారస్థుల అంతర్జాతీయ సదస్సునందు, నేవి కార్యాలయమునకు చెందిన సహాయ కార్యదర్శి, శ్రీ జోన్ని జాన్‌సన్ దేవుని మహా ప్రేమనుగూర్చి మాట్లాడగ వింటిని. నేనెన్నడు వినని రీతిలో దేవుని ప్రేమను అతడు వివరించెను. నేను ఆ కూటములో దేవుని ప్రేమను జూచితిని.

యిట్లు బోధించి, వెంటనే ప్రసంగవేదికను విడిచిపోలేదుగాని, తాను బోధించిన ప్రేమను కార్యరూపములో నిరూపించి, ప్రాంతకాల పర్యంతము రోగులనిమిత్తము ప్రార్థించుటలో తన సహాయమును గడపెను. మనమిట్లు తన ప్రేమను వెల్లడి పరచుట ద్వార దేవుని ఆత్మ మనపై అల్లలాడుచుండును.

మనము ఆయనను ఆరాధించుటకు కూడినపుడు ఆయన ప్రేమ మనలో ప్రవహించుటకు ఎటువంటి ఆటంకమును కలిగియుండరాదు. యీ ప్రేమను మనము వెల్లడి చేస్తూ, ఏ వ్యక్తికి మనము సువార్త పరిచర్యను చేయుచుంటిమో ఆ వ్యక్తి దేవుని ప్రేమను చవిచూడలేదు. తరచుగ ప్రజలు గుంపులు గుంపులుగా మా కూటములకు హాజరయి, దేవుని ప్రేమలో నిమగ్నమగుటద్వార వారివారి బాధలనుండి, రోగముల నుండి విముక్తికి పొందుచున్నారు.

సమస్త అంధకారశక్తులు, అత్యున్నతుడైన దేవుని శక్తికి లోబడి యుండవలసినదే. దేవుని ప్రేమ బహిరంగ సభలలో ప్రవహించుటద్వార, ఆ ప్రేమ అనేకులను ముట్టి స్వస్థ పరచుచున్నది. ప్రార్థన సమయమునన ఒక వ్యక్తి మమ్ములను దర్శించుటకై వచ్చెను. అతను ప్రార్థనలో వేచియుండగ దేవుని అపారమైన ప్రేమను చవిచూచినట్లుగ సాక్ష్యమిచ్చెను. అప్పటివరకు దేవుని ఎరుగని వ్యక్తి, అతడు ప్రభువు వాక్యమును విని, క్రీస్తును స్వకీయ రక్షకునిగ అంగీకరించి వెడలెను.

యేసు ప్రేమను యితరులకు పంచుటలో భయము చెందరాదు. గతములో ఒకసారి మా ఆర్చిబిషప్‌గారి వద్దకువెళ్ళి, అయ్యా! మిమ్ములను క్రీస్తు ప్రేమతో ప్రేమించుచున్నాను. అని చెప్పి దేవుని సేవలో అతని సహాయమును కోరితిని. వెంటనే అయన నాకు సహకరించి కోరిన సహాయమును అందజేసెను.

మన మందిరము దేవుని ప్రేమను కలిగియుండుటకు ప్రాకులాడు వారము గనుక దానిని స్వేచ్ఛగ బయలు పరచెదము. పరిశుద్ధాత్మ వరములు ఆశ్చర్యకరమైనవి. అవి క్రీస్తు శరీరమును బలపర్చుటకై ఉపయోగపడును. మరియు ఆత్మఫలములు చాల మంచివి. కాని వీటన్నిటికంటే దేవుని ప్రేమయే మిన్నయయినది. ఆ ప్రేమ ప్రతి విశ్వాసి యొక్క జీవితముద్వార బయలు పరచబడవలెను.

# 7. బుద్ధి వాక్యము

## ( THE WORD OF WISDOM )

"ఏలాగనగా ఒకనికి ఆత్మమూలముగా బుద్ధి వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మ ననుసరించి జ్ఞాన వాక్యమును, మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును." 1 కొరింథీ 12 : 8.

బుద్ధి వాక్యము మనునది దేవుని యొద్దనుండి కలుగు దర్శనముగాని, పరిశుద్ధాత్మని యొక్క స్వరము, ఆయా సమయములందు, ఆయా కార్యములను నెరవేర్చుటకై ఉపయోగింపబడునది. నూతన నిబంధనలో వివరించబడిన మొదటి వరము బుద్ధి వాక్యము. యిది వరుసక్రమములో మొదటిగ పరిగణించబడియున్నది. నీవు దేవుని పరిశుద్ధాత్మ వరములో తేలియాడునపుడు దేవుని బుద్ధివాక్యము నిన్ను సంధించును.

సామెతలయందున్న జ్ఞానమే క్రీస్తైయున్నాడు. "జ్ఞానము వీధులలో కేకలు వేయుచున్నది. సంత వీధులలో బిగ్గరగ పలుకుచున్నది. గొప్ప సందడిగల స్థలములలో ప్రకటన చేయుచున్నది. పుర ద్వారములలోను, పట్టణములలోను జ్ఞానము ప్రచురించుచు తెలియజేయుచున్నది. ఎట్లనగా జ్ఞానము లేనివారలారా, మీ రెన్నాళ్లు జ్ఞానము లేనివారుగా ఉండగోరుదురు? అపహాసకులారా! మీ రెన్నాళ్లు అపహాస్యము చేయుచు ఆనందింతురు. బుద్ధి హీనులారా, మీ రెన్నాళ్లు జ్ఞానమును అసహ్యించుకొందురు." సామెతలు 1 : 20-23.

మరియు మొదటి కొరింథీయులకు వ్రాసిన పత్రికయందు ఈ మాటలను కనుగొనగలము.

"ఆయన యూదులకు ఆటంకముగాను, అన్యజనులకు వెఱ్ఱితనముగాను, ఉన్నాడు. గాని యూదులకేమి గ్రీసు దేశస్థులకేమి పిలువబడినవారికే క్రీస్తు దేవుని శక్తియును, దేవుని జ్ఞానమునైయున్నాడు." 1 కొరింథీ 1 : 24.

దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనమునాయెను." 1 కొరింథీ 1 : 31.

మనము ఆత్మ వరములలో వాడబడుచున్నప్పుడు క్రీస్తునందును, ఆయన జ్ఞానమందును కదలించబడవలెను. మనము బుద్ధి వాక్యమునందు నడిపించబడునపుడు, పరిశుద్ధాత్మ ఎదుటి వ్యక్తినిగూర్చి మనకు తెలియపరచును. యిట్టి తరుణములందు ఆ

వాక్యమును వెంటనే వెల్లడిచేయక ఆత్మ అనుగ్రహించు స్వాతంత్ర్యమునకై వేచియుండవలెను. ఒక వ్యక్తి వ్యభిచారమందు జీవించుచున్నాడని వివేచనద్వార తెలియబడినపుడు, దేవుడు నాకు తెలియజేయుమని ఆజ్ఞాపించు పర్యంతము నేను మౌనముగనుండెదను. ఒకవేళ నేను లేచి, సోదరుడా నీవు వ్యభిచారమందు జీవించుచున్నావని బహిరంగముగ గద్దించునపుడు, ఆ ఎదుటి వ్యక్తి జీవితములో దేవుడు చేయబోవు మార్పును జరిగించకుండ, పాడుచేసినవానిగ ఎంచబడుదును.

అదే రీతిలో ప్రతి ఆత్మ వరమునుగూర్చి జాగ్రత్త వహించవలెను. నీనోటి నుండి ఎంత ప్రవచనము బయలు వెడలుచున్నను, దానిని ఎప్పుడు, ఎక్కడ బయలు పర్చవలెనో తెలుసుకొని ప్రవర్తించుట చాల ముఖ్యము. నేను వాక్యమును బోధించుచుండగ, ఎవ్వరయిన వ్యక్తిలేచి ప్రవచించుట ప్రారంభించినచో, సోదరుడా ! వేచియుండుము. నీవు క్రమము తప్పితివి. నేను వాక్యమును బోధించుచుండగ ఆటంకము కలిగించితివి. అని చెప్పినచో పరిస్థితులు వేరే మార్గమును కలిగియుండును. అయినను పరిశుద్ధాత్మ తనకు తానే ఆటంకమును కల్పించుకొనదని నేను భావించుచున్నాను.

నేను వ్రాయు వాక్యములు మీకు అంగీకారముగ లేకపోవచ్చును. గాని నా జీవిత అనుభవములనుండి నేను మీ క్షేమము నిమిత్తమై వ్రాయుచున్నాను. జ్ఞానము, లేక బుద్ధిని మన మందరము అపేక్షించవలసియున్నది. దేవుడు ఈ వరమును చాల స్పష్టముగను, విపులముగను అనుగ్రహించును. కొన్ని సమయములలో నీవు వాక్యపరిచర్య చేయునపుడు, పరిస్థితులను ఎదుర్కొనునపుడు ఆ పరిస్థితులను ఎట్లు పరిష్కరించవలెనో నీకు జ్ఞానమువలన తెలియ జేయబడును. దేవుడనుగ్రహించు జ్ఞానమును విపులముగ గ్రహించుట చాల ముఖ్యము. బుద్ధి వాక్యమననది పరిస్థితికి అనుగుణముగ అనుగ్రహించు ఆలోచన.

ఆలోచించవలసిన పరిస్థితులయందు బుద్ధి బహుశ్రేష్టమయినది. జ్ఞానమునకు మూలము క్రీస్తే గావున ఆయనను, ఆయన ప్రేమను కలిగియుందము.

మనము ఆత్మపూర్ణులముగునపుడు ఈ బుద్ధివాక్యము మనకు అనుగ్రహించబడును. కొన్ని సమయములందు పరిశుద్ధాత్ముడు, నిరాశలయందు, శోధనలయందున్న వ్యక్తులనుగూర్చి తెలియ జేయుచుండును. కాని వెంటనే వెళ్ళి అతనిని సంప్రదించక తగిన సమయము, పరిస్థితిని దేవుని జ్ఞానముద్వార తెలుసుకొని, దేవుని ప్రేమతో అతనిని సంప్రదించవలెను.

ఆ జ్ఞాన వాక్యముద్వార రోగములను బయలు పరచునపుడు, సాతానుడు ప్రజలను భయ భీతులను గావించును. అట్టి స్థితులయందు దేవుని ప్రేమతో నీవు కదిలింపబడి, ప్రజలను అట్టి పరిస్థితులనుండి విడిపించి బలపరచినచో, పరిశుద్ధాత్ముడు బలముగ పనిచేయుచు పరిస్థితులను మెరుగు పర్చగలడు.

సాధారణముగ వ్యక్తులకు తెలిసిన విషయములను దేవుడు వ్యక్తిగతముగ వారికి బయలు పరచుటద్వార వారి విశ్వాసము అభివృద్ధి చెందును. మరి యితర సమయములలో, పరిస్థితులలో పరిశుద్ధాత్మ నడిపింపునుబట్టియే నడవవలెను.

ఒక వ్యక్తి తనకున్న సమస్యలతో నిన్ను దర్శింపవచ్చినచో, ఆ సమస్యలను పరిష్కారము చేయుశక్తిని బుద్ధివాక్యము అనుగ్రహించును. బుద్ధియను మొదటి వరమునకు, దేవుని ప్రేమకు బహు సన్నిహితమైన సంబంధమున్నదని నేను నమ్ముచున్నాను. అది ఈ రీతిలో పనిచేయుట ప్రారంభించును. మనము జ్ఞానమందు నడిపించబడునపుడు, ఆయనయందు కనిపెట్టునపుడు ఏదో ఒక విషయమును ప్రభువు మన హృదయములో పెట్టును. ఆ విషయము చాల సరియయినదియు, ఖచ్చితమైనదియు, ఎదుటి వ్యక్తిని బలపరచుట కుపయోగించునదై యుండును. కాని నేను దేవుని ప్రేమతో కదలింపబడినప్పుడు మాత్రమే ఆ కార్యము సఫలము కాగలదు.

ఎప్పుడయితే ప్రజలు నన్ను ఆలోచనల నిమిత్తము సంప్రదింతురో, దేవుని ఆత్మ బుద్ధి జ్ఞానమును అనుగ్రహించుటవలన సంప్రదింపులయందు ఎక్కువ సమయమును వృధా చేయవలసిన పనివుండదు.

అనేకసార్లు నేను ప్రభువునుండి ఆశ్చర్యకరమైన బుద్ధి వాక్యమును పొందుచుందును. వివిధ పరిస్థితులయందు యవ్వనస్థులు ఆలోచనల నిమిత్తము పశ్చాత్తాపము లేని హృదయములతో, లోకసంబంధమైన వ్యాపారములలో చిక్కుకొని వచ్చెదరు. యిక్కడ బయలు పరచవలసిన బుద్ధి వాక్యమేమనగా ప్రేమ. ఆ ప్రేమతోకూడిన సంప్రదింపులు వారు గ్రహించి, సమర్పించుకొని సమస్యలకు పరిష్కారము పొందినవారై బయలు వెళ్లుదురు.

మనము బైబిలును క్రమముగ తప్పక ధ్యానించుటవలన కావలసిన సమయములందు బుద్ధి వాక్యమును దేవుడు ఆత్మవలన మన కనుగ్రహించును.

బుద్ధివాక్యమనునది గొప్ప వరము. అది దేవుని వద్దనుంచి వచ్చునది. సమ

యమునకు, పరిస్థితులకు తగినది. యోహాను సువార్తయందు ప్రభువు బుద్ధి వాక్యమును ఎట్లు ఉపయోగించునో కనుగొనగలము. శాస్త్రులు, పరిసయ్యులు, వ్యభిచారమందు పట్టబడిన స్త్రీని తీసుకొనివచ్చి, మోషే ధర్మశాస్త్రమును ఆయనకు గుర్తింపజేసి, ఆ ధర్మశాస్త్రానుసారముగ ఆమెను రాళ్ళతో కొట్టవలెనని ఆజ్ఞాపించెనుగదా! బోధకుడా మరి నీవేమి చెప్పుదువు అని ఆయనను ప్రశ్నించిరి.

యేసు నేలపైవంగి యీవిధముగ వ్రాయుచుండెను. "మీలో పాపములేనివాడు మొట్టమొదట ఆమెమీద రాయి వేయవచ్చునని వారితో చెప్పెను." యోహాను 8:7.

అదే రీతిని 1 రాజులు 16.28 అధ్యాయములో దేవుని జ్ఞానము సొలొమోనుకు సంప్రాప్తముగుటద్వార చంటిబిడ్డ నిమిత్తము పోరాడు స్త్రీలకు తగిన రీతిగా న్యాయము తీర్చెను. "రాజు రెండు భాగములుగ బ్రతికియుండు బిడ్డను చేసి సగముదీనికిని, సగము దానికిని చెరిసగము ఇయ్యవలసినదని ఆజ్ఞ ఇచ్చెను." 1 రాజులు 3 : 24. బ్రతికియున్న బిడ్డయొక్క తల్లి పేగులు తరుగుకొని పోయినదై రాజునొద్ద నాయేలినవాడా బిడ్డను ఎంతమాత్రమును చంపక దానికే యిప్పించుమని మనవి చేయగా...... 1 రాజులు 3 : 21. యిట్లు ఆ బ్రతికినబిడ్డ ఎవరిదైనది బుద్ధి వాక్యముద్వార సొలొమోను తెలుసుకొని న్యాయమును సమకూర్చెను.

జ్ఞానమునుగూర్చి అపోస్తలుడైన యాకోబు యిట్లు చెప్పుచున్నాడు.

"మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను. అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడు. అయితే అతడు ఏ మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను. సందేహించువాడు గాలిచేత రేపబడి యెగిరిపడు సముద్రతరంగమును పోలియుండును." యాకోబు 1 : 56, 57.

బుద్ధి వాక్యమనునది అది బోధించునదియు లేక అవగాహన, దర్శనము, పరిశుద్ధాత్మద్వార వినిపించు స్వరమునై యుండును. అయా స్థితులందు పనులను కొన

సాగింప చేయుటకై తోడ్పడును. బుద్ధి వాక్యమునకు, జ్ఞాన వాక్యమునకు చాల దగ్గర సంబంధమున్నది.

ఏ వరమైనను మన జీవితమునందు పనిచేయవలెననిన, యేసు క్రీస్తునందు మనము సంపూర్ణ విశ్వాసము కలిగి యుండవలెను. విశ్వాసమునందు మనము నిలిచి యున్న యెడల పరిశుద్ధాత్ముడు మనలో కార్యసిద్ధిని కలుగజేసి ఆత్మవరములు స్పష్టముగ మనయందు విస్తరింప చేయును. మనము వరములను పొందు నిమిత్తమై ఎటువంటి సందేహమును చూపక దేవుని కొరకై కనిపెట్టవలెను.

# 8. జ్ఞాన వాక్యము

## (THE WORD OF KNOWLEDGE)

"ఆ ఆత్మ ననుసరించి జ్ఞాన వాక్యమును"......1 కొరింథీ 12 : 8 జ్ఞాన వాక్యము ఒక దర్శనమువలె, మన మనస్సునందున్న ముద్రవలె, దేవుని యొద్దనుండి వచ్చు స్వరమువలె ఆయా పరిస్థితులను చక్కపరచుటకై ఉపయోగింపబడును. ఈ వరముద్వార, మనుష్యులయందున్న దయ్యములను వివేచించుటలోను, రోగములను నయము చేయుటలోను బహుసహాయకారిగ యుండును. మరి ముఖ్యముగ అవసరతలో నున్నవారిని తిరిగి పునరుజ్జీవింప చేయుటకై యీ వరము పనిచేయును.

సాధారణముగ శరీర రీతిగ నేనొక దురాశపరుడను. కాని ప్రభువును ఎరిగిన తరువాత, ప్రభువు నిమిత్తమై గొప్ప ఆకాంక్షను కలిగియుంటిని. నేను నా పరలోకపు తండ్రిని యిట్లు అడుగుచుండెదను. దేవా, నీవు చెప్పిన వరములన్నియు నాకు దయ చేయుము. అట్లే సంవత్సరములు గతించుకొలది ప్రభువు నన్ను ప్రతి వరముతో నింపి నట్లుగ క్రీస్తు సంఘమందున్న సభ్యులద్వార గుర్తింప గలిగితిని.

జ్ఞాన వాక్యమును కలిగి సేవచేయు ఒక దైవ దాసునిద్వార నేను పరిశుద్ధాత్మ వరములను గూర్చిన కనువిప్పును కలిగియుంటిని. కాని జ్ఞాన వాక్యము చాల తీవ్రమ యిన పోరాటము సలిపిన తరువాత నాకు కలిగెను. మా యింటియందు జరుగు కూట ములకు హాజరగు పెంతెకొస్తు సోదరునిద్వార నేను కదిలించబడితిని. అతను ఆత్మ యందు స్వేచ్ఛా రీతిని వరములను వినియోగించుట చూచి అతని సంఘస్థులు అతనిని అపార్థము చేసికొని వేరే లెక్కలలో జమచేసిరి. అయినను ఆ ప్రేమగల సోదరుడు తన సంఘమును విడచిపెట్టక, దానిలోనే అతుకబడి యిప్పటికిని బలముగ వాడబడు చున్నాడు.

ఈ సోదరుడే నాతో 9 నెలలు స్థిరముగ నిలచియుండి నేను వాక్య జ్ఞానము హొందు నిమిత్తము బహుగ ప్రేరేపించెను. అతను మీటింగు అనంతరము 30, 40 లేక 50 మందికి జ్ఞాన వాక్యమును అందించెడివాడు. అట్టి సమయములందు నేను ఆయనవెనుక నిలచినపుడు, సోదరుడా, బిల్, ప్రభువునొద్దనుండి నీవేమైనను విను చుంటివా? అని అడిగెడివాడు. లేదు అని నేను సమాధానమిచ్చెడివాడను. యీవిధముగ మొదటివారము, రెండవవారము, మూడవవారము, నాలుగవవారమును అడిగెను.సాధా రణముగ లేదు అని నేను జవాబిచ్చుచుంటిని.

కొన్ని సమయములందు ఎక్కువ ఆత్మ తీవ్రతతో ప్రభువును అడుగవలెను. కొంతమంది చాల స్వేచ్ఛగ వరములద్వార కదలింపబడెదరు. నా స్వంత కుమారుడే ఎటువంటి ఆటంకము లేకుండగ ఆత్మలో వ్యవహరింపబడుచున్నారు.

కాని శరీరము నిమిత్తము నేనెంతో ప్రయాసపడితిని. ఒక రాత్రి నేను సందిగ్ధావస్థితిలో వ్రేలాడుచుండగ, పరిశుద్ధాత్మాభిషేకము నాపై వచ్చుటద్వార ఒక ఆలోచన నా మనస్సున ముద్రితమాయెను. ఈ అనుభవమును ఆ సోదరునికి తెలియపర్చగ అతడు, సోదరుడా బిల్ అది ప్రభువునుండి వచ్చు ప్రవాహము, అదే రీతిలో నేను జ్ఞాన వాక్యమును కలిగియుంటిని అని చెప్పెను. అటువంటి అనుభూతిని పొందిన తదుపరి మరి ఎక్కువగా కనిపెట్టితిని. నేను వారము తరబడి వారము కనిపెట్టగ ఒక రాత్రియందు గంభీరమైన దైవ స్వరమును వింటిని. వెంటనే యోహాను సువార్తలో చెప్పబడిన ఆ వాక్యము నా మనస్సును స్ఫురించెను.

"పరిశుద్ధాత్మ వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును." యోహాను 16 : 13.

పరిశుద్ధాత్ముడు దేవునివద్ద వినిన వాటినే మనతో మాట్లాడును. ఇది పరిశుద్ధాత్మునియొక్క స్వరము దానికి మనము లోబడవలెను.

కొంతమంది పరిశుద్ధాత్మ నింపుదలకై నడిపింపబడినను, వారియొక్క హృదయములు దేవుని హెచ్చరికను త్రోసిపుచ్చుటద్వార వారు ఆత్మవంచననుండి తప్పించుకొనలేక పోవుచున్నారు.

అటువంటివారు ఆత్మ వంచనయందు కొనిపోబడినవారు ఇది గొప్పదైన ఆత్మీయ పోరాటము. ఇటువంటి అనుభవములను నేనెన్నడును ఎప్పటిను చూడలేదు. ఆత్మ వంచనతో జీవించు వ్యక్తులనుగూర్చి దేవుని ఆత్మ నాతో మాట్లాడుచుండును. నా ఇరుప్రక్కలనున్న వారిని గూర్చియు ప్రభువు నాతో మాట్లాడును. ఒకసారి నేను న్యూజిలాండ్ దేశమందున్న డునెడిన్ పట్టణపు దేవాలయ ప్రాంగణములో నడచుచుండగ, ప్రతి మూడు అడుగులకు ఒక ఖాళీస్థలమున్నట్లు నేను ఆత్మయందు కనుగొంటిని. ఒక స్థలములో నిలువబడి అన్ని వరుసలను నేను చూచుచుంటిని. అప్పుడు ఒక వ్యక్తినిగూర్చి ప్రభువు స్వరము నాతో మాట్లాడెను. ఆ చెప్పబడిన మాట చాల సత్యమని నిరూపించబడిన వెంటనే, ఆ సంఘములోనున్న నాయకుని పిలచితిని. మరియొక మూడడుగులు వెళ్ళిన తరువాత తిరిగి ప్రభువు స్వరము నాకు వినిపించలేదు.

మరియొక మూడు అడుగులు వేసిన తరువాత పరిశుద్ధాత్ముడు నాతో మాట్లాడుట నేను కనుగొంటిని.

అప్పుడు నేను ఆ సంఘ కాపరినిపిలచి, ఈ దేవాలయమందు ఏదో పొరపాటున్నది. దేవుని ఆత్మ నాకు తెలియజేయుచున్నారని తెలిపితిని 5 స్థంభములను నేను చూచుచుంటిని. మరియు కొంత ఖాళీస్థలమును చూచితిని. ఈ దేవాలయ కట్టడములో ఏదో లోపమున్నట్లుగ ఆత్మయందు గుర్తింపకలిగితిని.

ఈ విషయమును ఆ సంఘ నాయకునకు తెలియజేయగ, ఆయన బహు ఆశ్చర్యమును వ్యక్తపరచి, అవును సోదరుడా; బిల్ ఈ 5 సంభములపై ప్రారంభములో ఈమె సానిక్ లాడ్జి కట్టబడినది. నేనతనితో, అమె సానిక్ లాడ్జి ఒక సాతాను సంబంధమైన కట్టడము. నీవు తిరిగి ఈ దేవాలయమును శుద్ధీకరించమని చెప్పితిని. అవును మేము ఈ మందిరమును శుద్ధీకరించితిమని ఆయన అనెను.

ఆ కట్టడమునుగూర్చి ఆయన నాకు ఇట్లు వివరించెను. 100 సంవత్సరముల క్రితము కట్టువారు గునపము, పారలు పట్టుకొని ఆ పట్టణములో తిరిగి మెసానిక్ లాడ్జికి పునాది వేసిరి. నేను ఆ కట్టువారిని అభినందింతునుగాని, వారికున్న మూఢాచారములు అంధ విశ్వాసమును వ్యతిరేకింతును. మరల తిరిగి ఆ సంఘ నాయకుడు నేనును కలసి ఆ దేవాలయముయొక్క విడుదలకై అంగీకార భావముతో ప్రార్థించితిని. కాని ఆ సమయమందు ఏమియు సంభవించలేదు. ఆ మధ్యాహ్నమున ఒక యింట, రోగికి ప్రార్థించుచుండగ దేవుని ఆత్మ నాతో, ఆ కట్టడము సంపూర్తిగ విడుదల చేయబడిన దని తెలియపర్చెను.

దేవుడు మా ప్రార్థనలను ఆలకించెను. మర్ల ఆ దేవాలయమందు దైవ స్వరము ఎటువంటి ఆటంకము లేనిరీతిలో ఉన్నదో లేదోయని పరీక్షించితిని. యిప్పుడయితే ఎటువంటి ఆటంకము లేకుండగ, దేవుని స్వరము ఆ చివరి స్థంభమునుండి ఈ చివరి స్థంభము వరకు ధారాళముగ వినిపించెను. మరి ఎటువంటి హాని నేను కనుగొనలేదు.

మనమాయనకు లోబడినప్పుడువచ్చు ఫలితము చాల గొప్పది. దేవునికి స్తోత్రములు కలుగునుగాక !

న్యూ హైబ్రిడ్స్ అను పట్టణములో నన్నొక బిషప్‌గారు హాస్పిటలునందున్న రోగుల నిమిత్తము ప్రార్థించమని నన్ను అక్కడికి తీసుకొని వెళ్ళిరి. ఆ రాత్రి మరి

యొక్క కూటమున్నందున అందరి స్వస్థతల నిమిత్తము సాధారణముగ ప్రార్థించి ముగించితిని. అది ఒక కుష్టురోగుల ఆసుపత్రి. ఆ ఆసుపత్రి సూపరింటెండెంటుగారు నాతో యిట్లనెను. అయ్యా! ఈ రోగుల పరిస్థితి మీకు తెలియునని మాకు తెలుసు. కావున మాతో రండి అని చెప్పి ప్రధానమైన వార్డునకు నన్ను కొనిపోయెను.

మేము వార్డును వార్డునందున్న ఒక్కొక్క రోగిని చూచుచుండగ, ఆయన మొదటి రోగియొద్దకు నన్ను తోడుకొని వెళ్ళి, ఏటువంటి బాధతో యితను బాధపడు చున్నాడని నన్ను ప్రశ్నించెను. అవును అదినిజముగ నాకు ఒక పరీక్ష. సూపరింటెండెంటు గారు, ఆ రోగి తలవైపు వ్రేలాడు చార్టును చేతిలోనికి తీసికొని, నా సమాధానమునకై ఎదురు చూచుచుండెను. అప్పుడు దేవుని ఆత్మ ఆ రోగియొక్క ఒక్కొక్క బాధను, బయలుపరచెను. వాటినన్నిటిని గుర్తించుకొని, ఆ సూపరింటెండెంటు ఆ చార్టుపై టిక్కు పెట్టెను. మరియొక పరుపుదగ్గర కూడ అదేరీతిగా ఆత్మ సహాయమున రోగియొక్క గుణములు బయలు పరచితిని. ఈ విధముగ 7వ పరుపునందున్న రోగి దగ్గరకువెళ్ళగ, నాలో గొప్ప ధైర్యము చోటు చేసుకొనెను. ఆ విధముగ ఆ వార్డునందున్న 30 మంచములను దర్శించితిమి. యిటువంటి గొప్ప ఆత్మీయ వరములయొక్క ఫలితమును ఆ సూపరింటెండెంటు చూచుటద్వారా, ఆ రాత్రి కూటమునకువచ్చి, ప్రభువును విశ్వసించి, పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెను.

దేవుని స్వరము మెల్లనైనది. మన హృదయమును తెరచి, ఆయనను మనము నమ్మినచో మన మనస్సునందున్న ముద్రలను సహితము ఆయన కదలించగలడు. ఈ వరము చిన్న చిన్న కూటములందు సహితము మెండుగ పనిచేయుట నేను చూచు చుంటిని. ఆదివారపు రాత్రి కూటములయందు 9, లేక 10 మంది యుండగ ఎవరు ఏ బాధలతో బాధపడుచుండిరో అదియు ప్రభువు తెలియ జేయుచుండిరి. మూత్రపిండ ముల వ్యాధులను గూర్చియు, తలపోటులు, గూర్చి ప్రజలను ప్రశ్నించుచుండగ, అవును వాటితో మేము బాధపడు చుంటిమని ప్రజలు ముందుకువచ్చి ప్రార్థనలు కోరు చుండిరి. తద్వారా మా విశ్వాసము బలపడి వారి స్వస్థత నిమిత్తమై ప్రార్థించుచుంటిమి.

ఇట్టి స్థితిలో, కూటములకు హాజరుకాని వ్యక్తుల రోగములు, అవసరతలను గూర్చి పరిశుద్ధాత్ముడు తెలియజేయుచున్నాడు. ఉదాహరణకు, ఒక సోదరుడు, మరి యొక సోదరునిగూర్చిన భారముతో కూటమునకు వచ్చిన యెడల, తనయొక్క భార మునుబట్టి, ఆ వ్యక్తియొక్క సమస్యలను, ఆ సోదరునికి బయలు పరచబడును. మనము యితరుల యెడలకల భారము కలిగిన యెడలనే ప్రభువు బయలు పరచగలడు

కూటములయందున్న వారినిగూర్చి మాత్రమేగాక, దేవుని ప్రేమ యితరులను సహా చేరి వారి రోగములను, అవసరతలను ముట్టును. మన దేవునికి, స్థలము, దూరము అతీత మైనవి.

నేను ఫిలిప్పియ పట్టణములో ఈ అంశముపై బోధించుచున్నప్పుడు, దేవుని సేవకురాలు ఆత్మయందు కదిలించబడినదై, దేవునియందున్న అచంచల విశ్వాసము ద్వార పరిశుద్ధాత్మ వరములను పొందినది. ఆ సేవకురాలు నా ప్రక్కనున్న ఆమె నా కోడలని తెలియకయే నా కోడలిని గూర్చిన బుద్ధి వాక్యమును బయలుపరచెను. ఈ విధముగ మొట్టమొదటిగ ఆ సంఘ నాయకురాలు బుద్ధి వాక్యమును నా పరిచర్యలో పొందినది. ఆ బుద్ధి వాక్యమును వినిన నాకోడలి హృదయము అత్యంత ఆనందముతో నిండుకొని దేవుని దీవెనలనుగూర్చి ఎంతో మహిమపర్చి ఆత్మయందు బలపర్చబడినది.

నీవు ఎవరితోనయితే చాల అనునయముగ కలసి సేవచేయుచుందువో వారిని గూర్చియు నీవు ఒక ఉపదేశమును పొందగలవు. యిటువంటి అనుభవములు నా కుటుంబ కూటములలో సహితము జరుగుచున్నవి.

మనము ముఖ్యముగ విశ్వాసముద్వార నడుచుకొనవలెను. ప్రతి విధమైన వర మును కలిగియుండుటకు విశ్వాసము అవసరమైయున్నది. కొన్నిసార్లు కూటములయందలి పరిస్థితులు చాల విపరీతముగనున్నట్లు కనుగొందును. యిట్టి తరుణములందు ప్రభువు ముఖమును అన్వేషించగ ఒక మెల్లని స్వరము సహాయముగ ఆ పరిస్థితులను అదుపు లోనికి తీసుకొని వచ్చుటకై తోడ్పడును. యిటువంటి అనుభవమును ఒక్క దినమందే పొందితినని నేను చెప్పుటలేదు. ఈ వరమును జీవితములో సాధకము చేసుకొనుటద్వార దీనియందు నేను ఉన్నత స్థితికి ఎదిగితిని.

దేవుని ఆత్మ కూటములందు సంచరించుటవలన ఒక అధికార పూరితమయిన వాతావరణము ఏర్పడును. తద్వార ఆ అధికారమునందు వాక్య పరిచర్యను చేయ గలవు. ఎప్పరో ఒక వ్యక్తి నీ ప్రక్క నిలువబడి నీతో మాట్లాడు రీతిలో నీవు దేవుని స్వరమును విందువు. నేను ఆయన సన్నిధిని కనిపెట్టుచున్నప్పుడు, ఆయా పరిస్థితు లను గూర్చియు, వ్యక్తుల జీవితములను గూర్చియు నాకు దేవుని ఆత్మ బయలు పరచును. ఆయన నా కనుగ్రహించిన వర్తమానమును, హెచ్చరికను మిగుల వినయ ముతో సాధ్యమయిన రీతిలో వ్యక్తులకు వివరపరచెదను.

హెబ్రీ పత్రికయందు వ్రాయబడిన ఈ వాక్యమును మనము గుర్తించుకొనుట మంచిది.

"వయస్సు వచ్చినవారు అభ్యాసముచేత మేలు కీడులను వివేచించుటకు సాధకము చేయబడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు. గనుక బలమైన ఆహారము వారికే తగును." హెబ్రీ 5 : 14.

పరిశుద్ధాత్మ వరములయందు నడిపింపబడు సమయములలో దేవుడు మన కనుగ్రహించిన జ్ఞానేంద్రియములను వాడుకొనవలెను. మనము ఆత్మలో ఎదుగుటవలన ఆ వరములను చాల గంభీరముగ వాడగలము.

నాకు కలిగిన వరములను తగిన తరుణములందు ఉపయోగించుటకై నేను తర్ఫీదు పొందితిని. యిదంతయు జ్ఞాన వాక్యము వలననే మనకు నేర్పబడును. జ్ఞాన వాక్యము మనసేవకు బహు బలమైన సాధనము. ఈ జ్ఞాన వాక్యమే, ఆది సంఘమందు ప్రభువుయొక్క మహా అతీతమైన శక్తిని అన్యజనాంగమునకు బయలు పరచెను.

యోహాను సువార్తయందు ప్రభువైన యేసు కనుపరచిన జ్ఞాన వాక్యమును ఉదాహరణకు గమనించుదము. "యేసు నీవు వెళ్ళి నీ పెనిమిటిని పిలుచుకొని యిక్కడికి రమ్మని ఆమెతో చెప్పెను. ఆ స్త్రీ నాకు పెనిమిటిలేదనగా, యేసు ఆమెతో-నాకు పెనిమిటిలేదని నీవు చెప్పినమాట సరియే నీకు అయిదుగురు పెనిమిట్లుండిరి. ఇప్పుడున్నవాడు నీ పెనిమిటికాడు. సత్యమే చెప్పితివనెను." యోహాను 4 : 16-19.

ఈ పరిస్థితియందు ప్రభువైన యేసు జ్ఞాన వాక్యమునందు నడిపించబడి స్త్రీ యొక్క జీవితమును గుర్తింపజేసి, మెసయ్యగ స్త్రీ వలన గుర్తింపు పొందెను. చాల మంది ప్రజలు, ఎందులకు యితరుల ఆలోచనలు, పరిస్థితులను తెలుసు కొనుటకై ప్రభువు మిమ్ములను అనుమతిస్తున్నాడు అని ప్రశ్నించుచున్నారు. యిది ప్రభువు యొక్క చిత్తమని ప్రజలు గుర్తింపరు. 1 కొరింథీ 12 అధ్యాయము చదివినచో దైవ జ్ఞానమునుగూర్చి గుర్తించగలము. యిప్పుడు హెబ్రీయులకు వ్రాసిన పత్రికయందున్న భాగమును చూచుదము.

"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగావుండి ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది." హెబ్రీ 4 : 12.

కొన్ని పరిస్థితులయందు యితరులయొక్క హృదయములను, ఆలోచనలను

పరిశీలించుటకై దేవుని వాక్య జ్ఞానము అను వరము పరిశుద్ధాత్మాభిషేకముద్వార మనకు లభించును.

ఒక సమస్యను క్షుణ్ణముగ పరిశీలించుటకై కొన్ని గంటల సమయమును వృధా చేయవలెను. కాని బుద్ధివాక్యము ఆధారమున అదే సమస్యను సులభముగ పరిష్కరించ వచ్చును. యీ వరమునందు నడిపింప గోరువారు, వారియొక్క భౌతిక జ్ఞానమును విడచి, ప్రభువైన యేసు అనుగ్రహించు జ్ఞానమందు నిలచి యుండవలెను. ప్రభువు నీకు తోడుగానుండి కావలసిన జ్ఞానమును అనుగ్రహించును.

నీ విశ్వాసమువలన ప్రభువునుండి పొందుకొనిన వరములను భద్రము చేసికొనుట చాల ప్రాముఖ్యము. నేను కూటమునందు పరిశుద్ధాత్ముడు బయలుపరచిన మాటలు చాల ఖచ్చితముగ చెప్పి, ప్రజలను హెచ్చరించినను, వారు వాటిని పెడచెవిని పెట్టెడివారు. ఈ చెప్పబడిన విషయములను నేను కొన్ని నిమిషములు భద్రము చేసికొనినచో, ఎవరో ఒకరులేచి, నిలువబడి, అయ్యా! మీరు బయలుపరచిన వాక్యము నా నిమిత్తమే అని సాక్ష్యమిచ్చుచుండెడివారు.

ఒక వ్యక్తినిగూర్చి, ప్రత్యేకముగ ప్రభువు వద్దనుండి నేను వర్తమానము పొందినయెడల ఏదో రీతిగా ఆ వ్యక్తియొద్దకు నడిపించబడును.

నేను ఎప్పుడైనను ప్రభువు వాక్యమును బోధించి, ఆ ప్రదేశమందు కొంత సమయము ఆయనయందు వేచి యుండినచో, అక్కడనున్న ఆయా వ్యక్తులనుగూర్చి ప్రభువు నాకు తెలియపరచును. యిది ఒక పొగడ్తకాదు యిట్లు సంభవించవలెనని నేనెన్నడును కోరుచుండును. నీవు పరిశుద్ధాత్మ వరములలో నడిపించబడవలెనని కోరినచో, దానికున్న మొదటిమెట్టు విశ్వాసము. కనుక నీ జీవితములో యీ వరము కార్యకారియగునట్లు ప్రార్థించుము. దేవుడు నీ కనుగ్రహించును.

నాభార్య కొన్ని సమయములందు వాక్యము బోధించుటకు పూర్వము నన్ను సంప్రదించి, ఈ సమాజములోనున్న వ్యక్తులనుగూర్చి ప్రభువు నీకేమైనను బయలు పరచెరా? అని అడుగుట జరుగును. నాకు బయలుపరచిన విషయములను ఆమెకు వివరించినప్పుడు ఆమె వాటిని వ్రాసి యుంచుకొనును. ఏ ఏ పరిస్థితులయందు ప్రజలుండిరో, అటువంటి వారిని లేచి నిలువబడమని ఆమె చెప్పును. ఆ వ్యక్తులు అప్పటికుండునని పరిశుద్ధాత్మునికి తెలియును గనుక ముందుగనే వారి నిమిత్తమైన జ్ఞాన వాక్యమును ప్రభువు బయలు పరచెడివాడు. యిటువంటి సంఘటనలు మన విశ్వాసమును

బలముగ స్థిరపరచగలవు. దేవునికి లోబడి యుండుము. ఆయన నీతో నిరంతరము యీ రీతినే సంధించుచుండును. యోహాను 16:13 వచనము ప్రకారము ఉదయ కాలమందు, రాత్రి జాములయందు మాత్రమే ప్రభువు మనతో మాట్లాడును. అని తలంచ రాదు. మనము ఆయనకు ఎంతగ లోబడియుందుమో అంతగా ఆయన మనతో నుండి సమయ అసమయములందు సహితము మాట్లాడుచుండును.

ఇదేరీతిగా ఈ లోకములో వేరే స్వరములుకూడ వినిపించబడునని గుర్తించవలయును. అందువలననే మనము ఆయనకు సంపూర్ణమైన సమర్పణతో క్రీస్తు శరీరమందు ఒదిగి యుండవలెను. సమస్త వరములు ఫలములు క్రీస్తు శరీరమునుండియే ఉద్భవించును.

కనుక ఈ వరమును ఒక ఆలోచనగగాని, ఆత్మయందలి ముద్రగగాని, అభిప్రాయముగాని, దర్శనముగగాని, దేవుని యొద్దనుండి వచ్చు స్వరముగగాని గుర్తింతుము. ఈ వరము, ఆయా సమయములందు, పరిస్థితులను పరిష్కరించుటకై పంపించబడునని నేను ముందుగనే వివరించితిని.

# 9. విశ్వాస వరము

## (THE GIFT OF FAITH)

"మరియొకనికి ఆ ఆత్మవలననే విశ్వాసమును". 1 కొరింథీ 12 : 9. విశ్వాస మనునది ఒక వరము. దేవుని వాక్యమును పరిపూర్ణముగ నమ్ముటవలన యిది మనకు కలుగును.

"కాగా వినుటవలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తునుగూర్చిన మాటవలన కలుగును." రోమా 10:17. పరిశుద్ధ వాక్యమును చదివి ధ్యానించుట, మరియు వాక్యమందలి విశ్వాసముద్వారా ఈ వరము అభివృద్ధి చెందును. ఎటువంటి ప్రశ్నలకు, సందేహములకు తావులేని రీతిలో దేవుని వాక్యమును ఉన్నది ఉన్నట్లుగ విశ్వసించవలెను. అది నా నిమిత్తమై ప్రభువు సిద్ధపరచిన పులియనిరొట్టె. ఆయన ఎన్నడును ఆడి తప్పనివాడు. అను చిన్న పిల్లలవంటి విశ్వాసము దేవుని వాక్యమందు మనకు కావలెను.

విశ్వాసమును ఒక అనుభూతితో సరిపోల్చుట తగదు. విశ్వాసము మన ఆత్మను పట్టి, ఆత్మయొక్క పరిధిని విశ్వాస పూరితము చేయును. చాలసార్లు నేను సభలయందు ప్రసంగించుటకు సిద్ధపడుచున్నప్పుడు అనారోగ్యముగ నున్నట్లుగ తలంచెదను. కాని విశ్వాసముతో అటువంటి తలంపులను ప్రక్కకునెట్టి, దేవుని వాక్యమును బోధించుచుండగ ఆయన సన్నిధి నన్ను పూర్తిగ కప్పును.

కొంతమంది ప్రజలు విశ్వాసమును పొందుటకై దేవుని సన్నిధిని వెదకుచుందురు అట్లుగాక విశ్వాసమునందే దేవుని సన్నిధిని వెదకవలయును.

భక్తులు వారి విశ్వాసముద్వారా రోగులయొక్క బాధలను, చెవి, పండ్లు మొదలగు బాధలనుండి విముక్తి కలిగించుటకై ప్రార్థింతురు. ఇట్లు వారు పొందిన పరిధియందు వారి విశ్వాసమును నానా రీతులలో ఉపయోగింతురు.

నాకు దేవునియందు దృఢమైన విశ్వాసమున్నది. ఉదాహరణకు, ప్రజలయొక్క వెన్నుపోటులనుగూర్చియు, ఉబ్బసవ్యాధులు, అతిమూత్రవ్యాధులగుర్చియు ప్రార్థింతును. మరి ముఖ్యముగ ప్రజలయొక్క ప్రతి అవసరత తీర్చగల విశ్వాసమును కలిగియుంటిని.

నీవు విశ్వాసమునుండి అత్యధికమైన విశ్వాసములోనికి కొనిపోబడినప్పుడు ప్రజలు వేలాది సంఖ్యలో స్వస్థ చిత్తులగుట కనుగొనగలవు.

యీ విధముగ ప్రజల క్షేమము నిమిత్తము ప్రార్థింపగలుగుటకై గొప్ప మార్గమును కలిగియుందువు. కనుక దేవుడు నీ కనుగ్రహించిన ఆ విశ్వాస పరిమాణమునందు పనిచేయుట ప్రారంభించినచో, విశ్వాసము బహుగ అభివృద్ధిగాంచి విశ్వాసముపై అధికమైన విశ్వాసమును కట్టుకొనగలవు. నీ సేవతో నీవు ఒక స్వస్థత వరమును కలిగినయెడల ఆ వరమునందు స్థిరముగ నిలచి పనిచేసినయెడల ఆ పరిధియందు నీవు గొప్పగ వాడబడెదవు.

దేవుడు మన కనుగ్రహించిన విశ్వాసమునకు పరిమితులను ఏర్పరచక, అవిశ్వాసమును కలిగి నడచుకొనవలెను. ప్రార్థించునీకును, ప్రార్థనకోరు ఎదుటి వ్యక్తికిని విశ్వాసము వరమే. ఒకని హృదయమందు విత్తబడిన విశ్వాస వరమే ఫలించి గొప్పదైన ఫలములను సాధించగలదు. కనుక ప్రజలయందున్న విశ్వాస అపక్వతలను చూచి చూడనట్లు ఎప్పుడును విడువరాదు.

మనము ఈ క్రింది నీయబడిన వాక్యములను సూక్ష్మ భావముతో నమ్మినయెడల "పాములను ఎత్తి పట్టుకొందురు. మరణకరమైనదేది త్రాగినను అది వారికి హానిచేయదు. రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను". మార్కు 16 · 18.

ప్రార్థించిన వెంటనే ఫలమును కనుగొనలేక పోయినను తొందరలో స్వస్థులగుదురు. యిది విశ్వాస క్రియయై యున్నది.

మన బలహీన స్థితులను చూచి, సాతాను దాడిచేయును. ఆ సమయములందు విశ్వాసములో నడిపించబడుట బహు దుర్భరముగ కనిపించును. దేవుని వాక్యమును గూర్చి ఎటువంటి దురభిప్రాయములు లేక నమ్ముటయే విశ్వాసము. మనము ఆయన వాక్యమందు నమ్మిక యుంచుటద్వార అపరిమితమైన విశ్వాసము మనయందు పెంపొంది అభివృద్ధి చెందును.

"మీరు దేవునియందు విశ్వాసముంచుడి. ఎవడైనను ఈ కొండనుచూచి, నీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." మార్కు 11 : 23.

మనము అవిశ్వాస సంబంధమయిన మాటలు మాట్లాడినచో, అవి మన చెవులు విని, మనయందున్న విశ్వాస బీజమును ధ్వంసము చేయును. దీనికి బదులుగ ప్రభు

పును అయా పరిస్థితులయందు ఆరాధించి మహిమపరచినచో మనకున్న విశ్వాసము నిలచి యుంచుకొనగలము.

కొన్ని సమయములందు పరిస్థితులు నాపై వ్యతిరేకముగ దాడిచేయుచున్నట్లుగ కనిపించినపుడు వెంటనే నా కార్యాలయమునకు వెళ్ళి మోకరించి, ఆయన కొరకు కని పెట్టుచున్నప్పుడు ఆ పరిస్థితులు వాటంట అవే చక్కని పరిష్కార మార్గమును కను గొని నానుండి నిష్క్రమించును.

విశ్వాసమునకు పునాది, దేవుని వాక్యమందలి అచంచల విశ్వాసమే. అని ముందుగనే వివరించితిని. అనేకమంది దైవ వాక్యమును చదివి దానియందు ఆనందించ లేక పోవుచున్నారు. ఎందువలననగా, విశ్వాసమునకు ప్రధాన శత్రువయిన అవిశ్వా సము వలననే.

మన జీవితమందు అవిశ్వాసమునకు తగినంత తావు యిచ్చినచో అది మన యందలి విశ్వాసమును పారద్రోలి మన హృదయములందు చోటుచేసుకొనును.

మన అవిశ్వాస సంబంధమైన మాటలు, తలంపులు హృదయమందు దాగుకొని విశ్వాసమును దుర్బలముగ చేయును. తగిన సమయములందు విశ్వాసమును వాడదలచి నపుడు, విశ్వాసము బలహీనమైనందున ఓడిపోవును.

మార్కు 16వ అధ్యాయమునందున్న కొంతాంశమును చదివితిని. ఆ భాగమును అసలు ముద్రణయందు కనుగొనలేము. యిది ప్రభువైన యేసు రోగులను స్వస్థపరచు టనుగూర్చి దయ్యములను వెళ్లగొట్టుటనుగూర్చి, సందేహమును పుట్టించు భాగమై యున్నది. అయినను ఆ భాగములు అసలు ముద్రణయందున్నను, లేకపోయినను, అపొస్తలుల కార్యములందు పెంతెకొస్తు తరువాత అపొస్తలులు దేవునియొక్క శక్తి గల కార్యములు చాల సంభవించినవి. అదే రీతిలో నూతన నిబంధనయందు 4200 గ్రీకు ప్రతులను కనుగొంటిని. అందులో 680 ప్రతులు మార్కు సువార్తను కలిగి యుండలేదు. మరియు లాటిన్ భాషలో 8,000 ప్రతులు యింకను నిలచియున్నవి. అవన్నియు అనేక సందేహములతో, ప్రశ్నలతో నిండియున్నవి. గోయితిక్ ప్రతి, అమెరికన్ ప్రతి, ఈజిప్టియన్ ప్రతి మొదలగునవన్నియు సందేహములతో నిండి యున్నవి.

4వ శతాబ్దపు పర్యంతమువరకు యివన్నియు ప్రశ్నార్థకములుగనే నిలచి యున్నవి. మరియు ఈ క్రింద నీయబడిన భాగము సహితము అసలు ముద్రణలయందు

కానరాకున్నది. అవి ఏవనగా, ఆదికాండము 1-46 వచనములు, కీర్తనలు 105-137. హెబ్రీ పత్రిక 9:14 వచనము, 13:25 వచనములు, తిమోతి 1,2 పత్రికలు, తీతు ఫిలేమోను, మరియు ప్రకటన గ్రంథము అనునవి.

మనము విశ్వాసమందు నిర్వర్తింపబడవలెనని కాంక్షించునపుడు అనేక విషయములు మనకు అర్థమువచ్చును. అది అతివిద్యగావచ్చు, తర్ఫీదుగావచ్చు, మనము కలిగిన ఒక క్రమశిక్షణగావచ్చు, లేక మనుష్యునియందున్న మూఢ నమ్మకమైయుండవచ్చును. ఉదాహరణకు, ఒక డాక్టరు రోగిని పరీక్షించుటలో దేవునియందు విశ్వాసముంచి చికిత్స ప్రారంభించును. అయినను తోడనిచ్చెడి, నర్సులు మాత్రము డాక్టరు యొక్క పనితనముపై, గత జీవితములోవచ్చిన పేరుప్రఖ్యాతలమీద, చేయిపలుపమీద విశ్వాసముంచి రోగి ఆరోగ్యమునకై ఎదురుచూచుదురు.

అందువలననే, అనేకమార్లు ప్రజలను వారివారి అవిశ్వాసములనుండి బయటికి రమ్మని హెచ్చరించుదుము. కుటుంబ సాంప్రదాయములు, ఆచార వ్యవహారములు, మనసునందు పనిచేయుటద్వారా వ్యక్తులు మూఢత్వమునకులోనై, దేవునియందు విశ్వాసము నిలుపలేక పోవుచున్నారు.

ప్రజలు గ్రుడ్డి విశ్వాసముంచినయెడల వారు చదువు దైవగ్రంథము అర్థముకాని స్థితియందుందురు.

లేతమొక్కకు ఏ విధముగ తగిన పెంపుదల కావలెనో ఆ రీతిలో విశ్వాసమును పెంపొందింప జేయవలెను. ప్రకృతి సిద్ధమైన మనస్సుతో మనము జీవించుచున్నయెడల విశ్వాసమునందు సాగలేము. పౌలు చెప్పుచున్న విధముగ ఆత్మీయ విషయములను ఆత్మీయ నేత్రములతో చూడవలెను. ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు, అదృశ్యమైనవి నిత్యములు. 2 కొరింథీ 4 : 18.

మన యెదుటనుంచబడిన ఆత్మీయ దృక్పథములో మనము పరుగెత్తుచున్నప్పుడు రెండు రాజ్యములు మనకు కనబడును. ఒకటి దేవుని రాజ్యము, రెండవది సాతాను రాజ్యము. మనము ఆత్మీయ దృష్టితో దేవుని వాక్యమును ధ్యానించి, చిన్న పిల్లవాని నమ్మకతో విశ్వసించినయెడల విశ్వాస పరిధిలోనికి కొనిపోబడగలము.

నేనెన్నడు దేవుని వాక్యమును ప్రశ్నార్థకముగ చూడను. ఎటువంటి అనుమానము లేకుండగ వ్రాసిన వాక్యమును నమ్ముదును. అటుపై అర్థము చేసుకొనవలసిన భాగములను,

ఆయా పరిస్థితులద్వారా ప్రభువు నాకు నేర్పించును. మనము పరిస్థితుల ప్రభావమునకు లోనై నడచునప్పుడు, విశ్వాసము, దేవుని వాక్యము మనపై ప్రభావమును చూపదు. మనము ఆత్మయందు నడిపింపబడినప్పుడే ఆత్మ సంబంధమైన విషయములను చూడగలము.

ఆయనయందు నమ్మికయుంచిన ప్రతివారికి విశ్వాసము అను వరమును తగిన పరిమితియందు ఆయన అనుగ్రహించును. మనము ఆయనయందు జీవించుచుండగ దేవునియొక్క మహా అభిషేకమును పొందగలము. మత్తయి సువార్తలో ప్రభువు చెప్పిన ఒకమాట నాకు బహు ఉత్సాహమును కలిగింప జేయుచున్నది.

"పరలోకమందును భూమియందును సర్వాధికారము ఇయ్యబడి యున్నది." మత్తయి 28:18. శక్తి అను మాటకు అధికారము అని అర్థము.

"కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో యుగ సమాప్తి వరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను." మత్తయి 28 : 19-20.

ప్రభువు మనకు ఇచ్చిన అధికారమునుబట్టి ఆయన నామములో స్వస్థతయు, విడుదలయు, విశ్వాసముద్వారా కలిగియున్నాము. ఇదంతయు దేవుని వాక్యమందలి విశ్వాసము వలననే సంభవించును.

మనము విశ్వాసమందు ముందుకు సాగవలెనని కోరినచో దేవుని వాక్యమందు తగిన క్రమశిక్షణలో నడువవలెను. వాక్యమును శ్రద్ధతో చదివి, ధ్యానించి, మన జీవితములో ప్రప్రథమమైన అంశముగ వుంచవలెను.

ఏలాగున మన స్వాభావికమైన శరీరము పోషింపబడుచున్నదో, మన ఆత్మీయ దినదినము దైవవాక్యమనే ఆహారమువలన పోషింపబడవలెను. మనము చదివినది, విని నది, చూచిన దానినిబట్టి మన మనస్సుయు పోషింపబడును. మన ఆత్మను ప్రభువునకు అర్పించుటద్వారా దైవవాక్యమే మన ఆత్మను సంతృప్తి పరచగలదు.

మనంతట మనము ఆత్మకులోబడి దైవ వాక్యమునకు తగిన స్థానమును మన జీవితములలో సమర్పించినచో విశ్వాసమనే వరమునందు పెంపొంది ఎదుగుచుందుము. మనము ఏ రీతిగా వాక్యమును స్వీకరించితిమో అదే రీతిగా మన ప్రార్థనలును మలచ బడును.

"నా మాట అగ్నివంటిది కాదా? బండను బద్దలుచేయు సుత్తెవంటిది కాదా." యిర్మియా 23 : 29.

# 10. స్వస్థపరచు వరము
## (GIFTS OF HEALING)

"మరియొకనికి ఆ ఆత్మవలననే స్వస్థపరచువరము లను." 1 కొరింథీ 12:9.

మార్కు సువార్త 16వ అధ్యాయములో యివ్వబడిన అధికారమును మనము విశ్వసించవలెను.

"రోగులమీద చేతులుంచినపుడు వారు స్వస్థత నొందుదురు." మార్కు 16:18 ఎందరిపై చేతులుంచి ప్రార్థింతునో వారందరు బాగుపడుదురను గొప్ప విశ్వాసము నాకున్నది. ఒకవేళ ప్రార్థించిన వెంటనే స్వస్థత సమకూర్చబడకపోయినను, తగిన సమయమందు స్వస్థత ప్రారంభించబడును. మరి ఎటువంటి తిరుగుండదు. రోగులమీద చేతులుంచి, వారి స్వస్థత నిమిత్తము నూనెరాచి ప్రార్థించుట బైబిలు పద్ధతైయున్నది.

మరియొక విధముగ స్వస్థత ఆ వ్యక్తుల పాపములనుబట్టి అడ్డగించబడగలదు. నేను ఈరోగ పరిచర్యయందున్నప్పుడు, పరిశుద్ధాత్ముడు ఆయా వ్యక్తుల పాపములను గూర్చి నాకు బయలు పరచుచుండెడివాడు. దేవుని ఆత్మ వారినిముట్టి బాగుచేయవలెనని కోరినను, వారి పాపములే వారికి స్వస్థత చేకూరుటకు అటంకముగ నిలుచుచుండును.

సర్వశక్తుని శక్తి ప్రతి పరిస్థితియందును, సమయమందును సంచారము చేస్తూ, నమ్మినవారిని బాగుచేయుటకే యుండును. మానవుని జీవితములో ఏ భాగమందైనను దైవశక్తి కార్యమును జరిగించగలదు. గాని అటంకము కలిగించి, లోబడని స్థితియను పాపము ఎదుట దేవుని ప్రేమ పొర్లి ప్రవహించదు.

మాయొక్క సంఘమందు ప్రజలులేచి ఒకరి పాపములు ఒకరు క్షమించవలెనని పేరు పేరున హెచ్చరించుచుదును. ఒకసారి మా పాస్టరుగారువచ్చి నాతో యిట్లనిరి. సోదరుడా! నీవు ముమ్మారు యీలాగున క్షమాపణ కోరించినందున విశ్వాసులు అత్యంతరము వెలిబుచ్చిరి. అదే పాస్టరుగారు ఒక సంవత్సరము పోయిన తరువాత కలసినప్పుడు, ఒక మధ్య వయస్కుడైన వ్యక్తి తన పాపములు ఒప్పుకొనుటద్వార కీళ్ళవాతము అను జబ్బునుండి విడుదల పొందియున్నాడనివచ్చి, నాకు సాక్ష్యమిచ్చెను.

అది మొదలుకొని నా స్వస్థత ప్రార్థనలయందు బహుగ ప్రజలను తమ తమ పాపములు, ఒకరిని ఒకరు క్షమించుకొనుమని బహుగ అర్థించెదను. ఎందుకనగా అటువంటి ప్రార్థనలయందే ప్రభువుయొక్క స్వస్థతాశక్తి బహుగ బయలు పరచబడును.

"తాను ఉచితముగ మన కనుగ్రహించిన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున యేసు క్రీస్తుద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై." ఎఫెసీ 1 : 6.

ప్రజలు వారి పాపములు ఒప్పుకొని, ఒకరిని ఒకరు క్షమించుకొనినట్లు నిర్ధారణ పొందిన తక్షణం దేవుని శక్తి వారిలోనికి ప్రవేశించును. కనుక రోగుల నిమిత్తము ప్రార్థించు పరిచర్యలో మనము వాక్యమునకు లోబడి యుండవలెను." యెషయా గ్రంథములో వ్రాయబడిన విధముగ, "రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు. విననేరక యుండునట్లు ఆయన చెవులు మందముకాలేదు. మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగ వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను. గనుక ఆయన ఆలకింపకున్నాడు.

దేవుడనుగ్రహించు రోగస్వస్థతను, పాపము, అవిశ్వాసము క్షమించలేని తనము మొదలగునవి, నిశ్చయముగ దైవశక్తిని అడ్డగించును. మనయందున్న పాపమే మన స్వస్థతకు ఆటంకము.

రక్తహీనత రోగముతో బాధపడుచు మరణమునకు చేరువలోనున్న 14 సంవత్సరముల బాలిక నిమిత్తమై ప్రార్థించుటకు నేను పిలువబడితిని. నేను ఆమెపడియున్న గదిలో ప్రవేశించగ, ఆగది వారి బంధుజనులతో, తల్లిదండ్రులు అన్నదమ్ములతో, విచారముతో నిండుకొనినది. ప్రార్థించు సమయమున వాక్యజ్ఞానమువలన ఆ బాలిక తండ్రి వ్యభిచారముతో జీవించుచున్నాడని తెలియపర్చబడెను. అతని నిమిత్తమై కలత చెందితిని. తదుపరి ఆ అమ్మాయి నిమిత్తము ప్రార్థించి బయటకువెళ్ళి, తన తండ్రితో, ప్రభువుయొక్క స్వస్థత ఒక రోగికి ఎట్లు సంభవించునో వివరించితిని. ఆయన వెంటనే సోదరుడా బిల్, నీవు చెప్పు విషయములన్నియు నమ్ముచుంటిని. గాని నా జీవితములో చాల సమస్యలున్నవి అని వాపోయెను. అతనియొక్క పాపమును నేను బయలుపర్చక, ఆ సమస్యలు ఏమిటని అతనిని ప్రశ్నించితిని.

అయ్యా యితర స్త్రీల వెంబడిపడుట నేను మానలేకుంటిని అని చెప్పెను. ఇట్లు తన పాపమును ఒప్పుకొనుటవలన దేవుని స్వస్థతకు కొంచెము వీలుదొరికెను. అయినను ఆ ప్రార్థన తదుపరి తన జీవితము యధా విధముగనే సాగుచుండెను. మరియు అతనితో సోదరుడా, నీ కుమార్తెయొక్క ఆరోగ్యము, స్వస్థత, నీపైననే ఆధారపడి యున్నవి అని చెప్పితిని. అయినను తన కుమార్తె నిమిత్తమయినను తన పాపమును విడువలేక పోవుచున్నాడు. తన భార్యవచ్చి ప్రభువునందు విశ్వసిం

చెను. ఒక సంవత్సరము పోయిన తదుపరి ఆ అమ్మాయి ఆరోగ్యము మెరుగు పర్చబడుట గమనించితిని. ఈ స్వస్థ తండ్రి పాపము-కుమార్తె ఆరోగ్యమునకు అనుబంధము కలిగి యున్నది.

ఇట్లు మూడుసార్లు, ఎవరి తండ్రులు వ్యభిచారమునందు జీవించుచున్నారో, అట్టి పిల్లల రక్తహీనత రోగము నిమిత్తము ప్రార్థించుట నాకు సంభవించినది.

స్వస్థత ప్రార్థనలయందు, స్వస్థతను పొందుగనే ప్రభువు ఇవ్వబోవు స్వస్థత నిమిత్తము స్తుతించుట మంచిది. మార్కు సువార్త ననుసరించి నమ్మదగుచున్న సత్యమిది.

"అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి. అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను." మార్కు 11 : 24.

ప్రారంభమందు ఎటువంటి స్వస్థత, అనుభూతిని రోగులు పొందనప్పటికిని, వారికి అనుగ్రహింపబోవు స్వస్థత నిమిత్తము స్తుతించుమని ప్రజలను హెచ్చరించెదను. తదుపరి ఆయా సమయములందు, ఎవరి నిమిత్తమై ప్రార్థించితినో వారు సంపూర్ణ స్వస్థ చిత్తులైనట్లు సాక్ష్యమిత్తురు.

నేను ఒక రోగికై ప్రార్థించునప్పుడు అతనితోపాటుగ నేను లేచి, నా యొక్క సమస్త తలంపులు యేసుపై నిలిపి పరిశుద్ధాత్మ అతనిపై ప్రవహించునట్లుగ ప్రార్థించుదును. ఎంతో వినయముతో, అస్వస్థత నిమిత్తము ప్రభువుకొరకై ఎదురు చూచెదను. ఈ విధముగ సంపూర్ణ భారముతో చేయుటద్వారా దేవుని ప్రేమ ఆ రోగియందు ప్రవహించి క్లిష్ట సహితమైన రోగములను సహితము స్వస్థపరచును.

విశ్వాస పరమందు రోగ స్వస్థత పరమందు నడిపించబడుటకై నేను ఏకాగ్రతతో దేవుని నామమునందలిగల అధికారమును తన దాసులకు ఇవ్వబడినదను దృఢ నిశ్చయముతో ముందుకు సాగుదును.

"పాములను ఎత్తి పట్టుకొందురు మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు. రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థతనొందుదురని వారితో చెప్పెను." మార్కు 16 : 18.

కొన్ని మాసముల క్రితము, 8 సంవత్సరములనుండి చెవిటి తనముతో బాధపడు ఒక స్త్రీకి స్వస్థత నిమిత్తమై ప్రార్థించుట జరిగినది. ఆమె కాగితముపై తన అస్వస్థతను వ్రాసి ప్రార్థన చేయుమని కోరినది. ఆ విధముగ ఆమె నిమిత్తము ప్రార్థించుట చాల సంతోషకరమైన విషయమునాయెను, ఆమె సంఘకాపరికూడ తనతోయుంటే చాల మంచిదనియు నేను ఆమెకు తెలియజేసితిని. ఆ సంఘకాపరి, ఆమె మా సంఘమునకు వచ్చే సోదరనియు, ఆమె స్వస్థత పొందనిచో, ప్రభువునందలి విశ్వాసమును పోగొట్టుకొనునను భయమును ఆయన నాకు ఫోనుద్వారా తెలియజేసెను. ఆ స్త్రీ కూడ దేవుని శక్తి తన జీవితములో నిశ్చయముగ పనిచేయునను ఉద్దేశ్యమును కలిగియుండెను.

తరువాత పాస్టరుగారు నేను కలిసి ఆ ప్రార్థనకోరు స్త్రీ యింటికి బయలు దేరితిమి. మార్గమధ్యమున మాటల సందర్భమున, నేను, దేవునికి అసాధ్యమైనది ఏదియులేదని అంటిని. ఆయన అందుకు అంగీకరించెను.

75 సంవత్సరముల ప్రాయముగ ఆ స్త్రీని తన యింటియందు కనుగొంటిమి. ఒక చెవిటి యంత్రమును కలిగియున్నను గట్టిగ కేకలువేసి చెప్పితేనేగాని వినే స్థితి యందు లేదు. ఆమె ప్రభువును ఎంతో ప్రేమించుచున్నను, విశ్వసించినను, ఆయనను గూర్చి వినే అదృష్టము ఆమెకుండలేదు.

క్రీస్తునందున్న స్వస్థపరచే శక్తిని, విశ్వాస వరమును వివరపరచి, ఆ సంఘకాపరిని ముందుకురాచి ప్రార్థించమని కోరితిని. అటుపైన నేను ఆమె స్వస్థత నిమిత్తము ప్రార్థించిన వెంటనే, పరిశుద్ధాత్మయొక్క సన్నిధిని నేను గుర్తింప కలిగితిని.

ప్రార్థన అనంతరము ఏమియు మాట్లాడక ఆమెయొక్క స్నేహితురాలితో మాట్లాడుచుండగ, ప్రార్థన అనంతరము నేను వినుచుంటిని, స్వస్థ పరచబడితినని ఎలుగెత్తి సాక్ష్యమిచ్చెను. మేము మరి ఎక్కువగ మామూలు ధోరణిలో మాట్లాడుట ఆ సంఘకాపరి చూచి మిగుల విభ్రాంతిచెందెను. దేవునియొక్క అద్భుత శక్తిని వారందరు గాంచిరి.

రోగులకు ప్రార్థన పరిచర్య జరిగించిన పిదప, దేవునియొక్క ప్రేమనుగూర్చి విశదీకరించుట చాల ప్రాముఖ్యము. రోగి దగ్గరకువెళ్ళి, నీ జీవితములో జరిగించిన

పాపములను బట్టియే ఈ రోగము నీకు సంభవించినది. పాప ఫలితము అని బోధించిన యెడల అతడు బహుగ ఆత్మయందు క్రుంగిపోవును. దేవుడనుగ్రహించు కృపను పొందకుండగ అడ్డంకి పరచబడును. రోగుల నిమిత్తము ప్రార్థించునపుడు వారు ఏ స్థితియందున్నారో ఆ స్థితియందే వారిని అంగీకరించవలెను. వారు దేవునివలన ప్రేమింపబడి, అంగీకరింపబడి యున్నారని తెలుపవలెను. మనలనందరిని దేవుడు ప్రేమించుచున్నాడు, ఆయనయందు మనము నమ్మిక యుంచుటవలన స్వస్థత మనయందు ప్రారంభించగలదు.

అనేకమంది ప్రజలు, ఈ జీవితములో అందరివలన విడువబడినట్లుగ ఒంటరితనమును అనుభవించుచుందురు. ముఖ్యముగ వారి వారి తల్లిదండ్రులు అక్రమ సంబంధములయందు జీవించుటద్వార, వారి పిల్లలు ఈ లోకములో ఎన్నికలేనివారుగను, విడువబడిన వారుగను, పరిగణించబడుచున్నారు. అటువంటి వారందరు, వారి తల్లిదండ్రులను మన్నించి, గౌరవపరచి క్షమా హృదయమును కలిగి యుండుటవలన దేవునియొక్క స్వస్థతను వేగిరముగ పొందగలరు.

రోగ స్వస్థత పరిచర్యలయందు చాల త్యాగము యిమిడియున్నది, మన సమయమును, ధనమును, సుఖమును, నిద్రను, ప్రజల స్వస్థత నిమిత్తమై త్యాగము చేయవలసియున్నది. రాత్రి జాములందు నిద్రనుండి లేపబడుట, నిద్రలోనున్నపుడు టెలిఫోనులద్వార అసౌకర్యమును పొందుట ప్రార్థనకై వచ్చినవారికి పరిచర్యచేస్తు, వారికి కావలసిన తాత్కాలిక అవసరములను తీర్చుట తటస్థించును. వీటిని ప్రభువు నిమిత్తమై సహించవలసి యున్నది. యిందు నిమిత్తమై ఆత్మ వలమయిన ప్రేమ సంపూర్ణ సమర్పణ అవసరమై యున్నది.

రోగుల పరిచర్య యందున్నవారు, అపొస్తలుడైన యాకోబు చెప్పిన పద్ధతిని ఎప్పుడును మరువరాదు. "మీలో ఎవడైనను రోగియై యున్నాడా ? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువు నామమున అతనికి నూనెరాచి, అతని కొరకు ప్రార్థన చేయవలెను." యాకోబు 5 : 14.

ముఖ్యముగ రోగ పరిచర్య, విశ్వాసులు, సంఘకాపరుల ఆధ్వర్యమున జరుగుట చాల మంచిది. దీని నిమిత్తమై ఆయా వ్యక్తులనుగూర్చి వారి సంఘ కాపరులు, పెద్దలు ప్రార్థించిరా లేదా అని ప్రశ్నించెదను. విశ్వాసులెల్లప్పుడు వారి సంఘ నాయకులను చూడవలెనని ప్రోత్సహించవలెను. ఒకవేళ ఆ విశ్వాసియైన రోగి నిన్ను ప్రార్థన నిమిత్తము పత్రిడిచేసిన యెడల, ఆ సంఘ కాపరిగాని, సంఘములోని పెద్దలు నీతో యుండుట మంచిది.

కాని కొన్ని పంస్థితులయందు ఈ విధమైన పద్ధతి నవలంభించుట సాధ్యము కాదు. ప్రార్థన కోరు వ్యక్తి ఏ సంఘమునకు చెందిన వాడైనను, చెందని వాడైనను అతని నిమిత్తము అత్యవసర ప్రార్థన అవసరమైనచో ప్రార్థించవచ్చును. యిటువంటి పరిస్థితులయందు ప్రతి క్రైస్తవుడు రోగులను ప్రేమతో దర్శించి, విశ్వాసమందునిలచి దేవుని వాక్యానుసారముగ ప్రార్థించవలెను.

# 11. అద్భుతములు

## (MIRACLES)

మరియొకనికి అద్భుత కార్యములను చేయు శక్తియు." 1 కొరింథీ 12:10. అద్భుతములు చేయు శక్తి అనగ వెనువెంటనే జరుగు స్వస్థతలు. యేసు ప్రభువు ఆ ప్రధాని కుమారుని ఎట్లు అద్భుత రీతిలో స్వస్థపరచెనో గుర్తించగలము.

యేసు యూదయనుండి గలిలయకు వచ్చెనని అతడు విని ఆయన యొద్దకు వెళ్ళి తన కుమారుడు చావసిద్ధమై యుండెను గనుక ఆయనవచ్చి అతని స్వస్థ పరచవలెనని వేడుకొనెను. యేసు సూచక క్రియలను మహాత్కార్యములను చూడకుంటే మీ రెంత మాత్రమును నమ్మరని అతనితో చెప్పెను. అందుకు ప్రధాని ప్రభువా నా కుమారుడు చావకమునుపే రమ్మని ఆయనను వేడుకొనెను. యేసు నీవు వెళ్లుము. నీ కుమారుడు బ్రతికి యున్నాడని అతనితో చెప్పగా, ఆ మనుష్యుడు తనతో చెప్పిన మాట నమ్మి వెళ్ళిపోయెను. అతడింక వెళ్ళుచుండగ అతని దాసులు అతనికి ఎదురుగా వచ్చి, అతని కుమారుడు బ్రతికి యున్నాడని తెలియచెప్పిరి. ఏ గంటకు వాడు బాగు పడసాగెనని వారిని అడిగినప్పుడు వారు-నిన్న ఒంటిగంటకు జ్వరము వానిని విడిచెనని అతనితో చెప్పిరి. నీ కుమారుడు బ్రతికియున్నాడని యేసు తనతో చెప్పిన గంట అదే అని తండ్రి తెలుసుకొనెను గనుక అతడును అతని యింటి వారందరును నమ్మిరి. యిది యేసు యూదయనుండి గలిలయకు వచ్చి చేసిన రెండవ సూచక క్రియ. యోహాను 4 : 47-54.

ఇది ప్రభువైన యేసుచేసిన రెండవ అద్భుతమైయున్నది. కనుక వెనువెంటనే జరుగు స్వస్థతలను ఒక అద్భుతముగ పరిగణించబడియున్నది. మనము రోగులపై చేతులుంచినపుడు వారు బాగుపడుదురు. దానియందు నాకెటువంటి అపనమ్మకము లేదు కొన్ని పరిస్థితులయందు దేవునియొక్క శక్తి, విద్యుత్ వలె ప్రజలలో ప్రవహించి అనేకులకు తక్షణ స్వస్థతను కలిగించును. కనుక దేవునియొక్క శక్తిని ఏ విధముగను మనము పరిమితము చేయలేము. ఎందుకనగా ఆయనే అద్భుతముచేయు వరమును మనపై కృమ్మరించువాడు.

అద్భుతములకొరకై ఆయనయందు విశ్వాసముంచి నిరుత్సాహ పడకయుండుము ఒకవేళ తక్షణ రోగస్వస్థతయనే యద్భుతము నీయందు సంభవించనిచో, దేవుడు స్వస్థ పరచలేదని అపనమ్మకముతో వెనుకంజ వేయకుము.

మనము రోగులపై చేతులుంచి ప్రార్థించునపుడు వారికి స్వస్థత చేకూరును. అదే విధముగ అద్భుతములుకూడ ఆయన చేయగలడు.

ప్రభువు చెప్పిన మాటలను ఒకసారి గుర్తించెదము.

"నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాను. గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును. వాటికంటె మరిగొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." యోహాను 14 : 12.

ప్రభువు సమయములకు, కాలములకు, పరిస్థితులకు అతీతుడు. మనము ఆత్మీయతలో జీవించునపుడు అద్భుతములు మన చేతులకు సమీపముగనే యుండును.

మరియు మన విన్నపములు ఆయన దృష్టికి అంగీకారముగను, వాక్యమునకు లోబడి మనము జీవించునపుడే అద్భుతములు మన జీవితములయందు సంభవించును. మనము హృదయ పూర్వకముగ దేవునితో సంబంధము కలిగి యేసు ప్రభువిచ్చిన ఆజ్ఞ చొప్పున ఒకరినొకరము ప్రేమించుకొనుచున్న యెడల ఆయన వాక్యము మన హృదయములందు బలమైన స్థావరమును ఏర్పరచుకొని, దేవుని కృపను మన జీవితములద్వార ప్రోత్షించునని గుర్తించవలెను.

"ఆయననుబట్టి మనకు కలిగిన ధైర్యమేమనగా ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించునని. మన మెరిగినయెడల మన మాయనను వేడుకొనినవి మనకు కలిగినవని యెరుగుదుము." యోహాను 5 : 14.

దీనినిబట్టి దేవునియొక్క చిత్తమేమిటో వాక్యమువలన సులభముగ తెలుసుకొనుటద్వార మనము ఆయనయందు ఫలభరితులము కాగలము.

"మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురుగదా! ఆయన ధనవంతుడై యుండియు, మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను." 2 కొరింథీ 8 : 9.

మనము ధనవంతులముగుట దేవుని సంపూర్ణ చిత్తమైయున్నది. "ప్రియుడా నీ ఆత్మ వర్ధిల్లుచున్న ప్రకారము నీవు అన్ని విషయములలోను వర్ధిల్లుచు సౌఖ్యముగా నుండవలెనని ప్రార్థించుచున్నాను".

"మనము పాపముల విషయమై చనిపోయి నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను." 1 పేతురు 2:24.

న్యూజిలాండ్ దేశములో కొన్ని సంవత్సరముల క్రితము స్త్రీల మీటింగులో మాట్లాడుచుండగ జరిగిన ఒక సంఘటనను చెప్పవలెనని కోరుచున్నాను.

ప్రార్థనానంతరము, ఆ కూటములో కూర్చొన్న ఒక స్త్రీని గూర్చియు, ఆమె యొక్క కోరికనుగూర్చియు పరిశుద్ధాత్ముడు నాకు బయలు పరచెను. ఆమె 7సంవత్సరములనుండి బిడ్డల నిమిత్తమై బహుగ కోరిక కలిగియుండెను. ఆమె గర్భసంచి తిరుగబడినట్లుగ ఆ దినమందు పరిశుద్ధాత్ముడు నాకు తెలియజేసెను.

పరిశుద్ధాత్ముడు తెలియజేసిన యీ వర్తమానమును బయలుపరచగ, ఒక స్త్రీ నాయొద్దకు పరుగెత్తుకొనివచ్చి ఆ స్త్రీని నేనేయని దేవుడు తన నిమిత్తమే బయలుపరచెనని చెప్పెను. నేను ఆమె నిమిత్తము ప్రార్థించుచుండగ పరిశుద్ధాత్మయొక్క శక్తి మూలమున ఆస్త్రీ నేలమీద పడిపోయెను. మేము చూచుచుండగ ఆమెయొక్క పొత్తి కడుపు భాగము క్రిందికి పైకి గొప్ప కదలికతో కదలుచుండెను. ఆమె భయంకరమైన నొప్పితో బాధపడుచుండెను. దేవుని శక్తి ఆమె శరీరమంతయు వ్యాపించుచుండెనని నేను గుర్తించితిని. అట్టి తరుణములో ఆమె వేగముగలేచి నిలువబడి, నాకు తెలుసు, ప్రభువు నన్ను స్వస్థ పరచెను అని కేకలువేసి సాక్ష్యమిచ్చెను.

ప్రార్థించిన కొన్ని క్షణములలో దేవుడు ఆమెయొక్క గర్భకోశ పరిస్థితులను మార్పు చేసెను. కొన్ని నెలలు తరువాత ఆమె గర్భము ధరించెను. ఒక సంవత్సరము పోయిన తరువాత మేము ఆ పట్టణమును దర్శింపగ ఆ సోదరి ఒక చక్కని కుమారునితో ఆ బహిరంగ సభకు హాజరై ప్రభువు తనయెడల కనికరపడి చేసిన అద్భుతమునుగూర్చి దేవుని మహిమార్థమై సాక్ష్యమిచ్చెను.

ఈ అద్భుత సేవయందు మనము ఆయనకు లోబడి, వాక్యమునకు విధేయత చూపించి జీవించుచున్న యెడల ఆయన అద్భుతశక్తులు మనయందు చూపించ సమర్థుడై యుండును.

# 12. ప్రవచనము

## (PROPHECY)

"మరియొకనికి ప్రవచనవరమును."  1 కొరింథీ 12 : 10.

మన హృదయము, మనస్సు దేవుని నిమిత్తమై తెరచియుంచినపుడు ఈ ప్రవచన వరమును మనము పొందగలమని నేను నమ్ముచున్నాను. ఆయన ఒక దర్శనము ద్వారగాని, ఆత్మయందుంచబడిన ఉద్దేశ్యము ద్వారగాని, దేవుని స్వరము వలనగాని, విను మాటలను ప్రవచన రూపమున బయలు పరచుట సంభవించును. నిజముగ దేవుని వాక్యమును మాత్రమే మనము మాటలాడవలెను.

1 కొరింథీ పత్రిక ననుసరించి మనలో ప్రతి ఒక్కరు ప్రవచింపవలెనని నేను కోరుచున్నాను.

"అందరు నేర్చుకొనునట్లును అందరు హెచ్చరిక పొందునట్లును మీరందరు ఒకని తరువాత ఒకడు ప్రవచింపవచ్చును.  1 కొరింథీ 14 : 31.

ప్రతి ఆత్మపూర్ణుడైన విశ్వాసి ప్రవచన వరమును అపేక్షింపవలెను. కొన్ని సమయములందు నేను కూటములలో నిలచి యిట్లందును. యింతవరకు మీలో ఎవరైనను ప్రవచించనిచో మీరులేచి, బైబిలునందున్న కొన్ని వాక్యములను గుర్తుకుతెచ్చుకొనుడి. ఎవరైతే ఈ వరమును పొందుటకై ఆశక్తి కలిగియుందురో వారి తలలపై చేతులుంచి ప్రార్థన చేయుటకై కొంతమంది దైవ దాసులను పిలిచెదరు. యీ విధముగ వారు ప్రవచన వరమును కూడ పొందెదరు.

నీవు ప్రవచింపవలెనని కోరినచో ఒక పనిని చేయవలెనని నీకు సలహా నిచ్చుచున్నాను. అదేమనగా, నీవు ఏ సహవాసమునైతే ఎక్కువ ప్రేమింతువో ఆ సహవాసమునకు వెళ్ళి వారితో కలసి నీయొక్క కోరికను వివరించుము. వారట్లు నీ కోరికను సిద్ధింప చేయుటకై నిన్ను సరియయిన మార్గమున నడిపించెదరు. అంతేగాని నీ సంఘమును వదలి వేయుమని నేను చెప్పుటములేదు.

మాటలు నీయందుంచబడుచుండగ వాటిని బయటికి పంపుము. (మాటలనగా, క్షేమాభివృద్ధి, హెచ్చరిక, ఆదరణ కలిగించునవి).

సాధారణముగ బైబిలునందున్న మాటలను పల్కింపవలెనని ప్రవచన వరమును కోరు వ్యక్తులకు మీటింగులందు హెచ్చరించెదను. వారట్లు బయటికి మాట్లాడుటద్వార వారి స్వంత మాటలను వారే విందురు. ఒకసారిట్లు నీ స్వంత మాటలను నీవు వినుటవలన నీయందు దృఢమైన విశ్వాసము చోటు చేసుకొనును.

ప్రవచనము చెప్పుటనీవే ప్రారంభింపవలెను. ప్రారంభమందు నీవు కొద్దిమాటలనే కలిగి యుందువు. నీవు విశ్వాసమందు దృఢ పరచబడునప్పుడు ఆ కొద్ది మాటలే ప్రవచన రూపమున బయలు వెడలును. సంపూర్తి వర్తమానము నీనోటిలో నింపబడు వరకు వేచి యుండకుము. నీవు ప్రభువు బయలు పరచిన ఆ మాటలను వెంటనే బయటికి తీసుకొని రమ్ము. అప్పుడు మరియొకరు మిగిలిన భాగమును కూడ చెప్పి ప్రారంభింతురు.

నీ నోటితో మంచి మాటలు పలుకుటవలననే నీవు నీ విశ్వాసమందు బలపడ గలవు. ఇది మనందరకు తెలిసిన విషయమే. నేను ప్రారంభములో క్రైస్తవుడుగ మార్పుబడినపుడు చాల సిగ్గుపడుచుండెడివాడను. కాని ఎప్పుడయితే ప్రవచనము చెప్పు సోదరులు ప్రభువునందు అంత దృఢ నిశ్చయముతో వర్తమానమును తీసుకొని వచ్చుట చూచి నేను బలపడితిని. ప్రభువు చిన్న పిల్లవానివలె ఆయనయందు ఆధార పడి యుండవలెనని కోరుచున్నాడని తలంచి ఆ రీతిగనే ఆయనయందు ఆధారపడి జీవించెడివాడను. ఒకనాడు ఒక సోదరుడు ప్రవచనము నిమిత్తమై బహుగ నన్ను ప్రోత్సాహపరచెను. ఆ సమాజ కూటములో ప్రభువునుండి పొందిన కొన్ని మాటలను మాట్లాడమని కోరెను. ఆ మీటింగులో నేను కీర్తనల గ్రంథమునుండి కొంత వాక్యమును వినిపింపగ, నేను చెప్పిన మాటలే నా చెవినిపడగ నాలో గొప్ప ధైర్యము విశ్వాసము చోటు చేసికొనినది. ఆ దినము మొదలుకొని నాలో గొప్ప కదలింపు కలిగెను. మనము మనుష్యులతో నిలబడి ప్రార్థించు రీతినే దేవునియొక్క ప్రవచన వాక్యము నాలోనుండి బయలు వెడలుట ప్రారంభించెను. “అందరు నేర్చుకొనునట్లును అందరు హెచ్చరిక పొందునట్లు మీరందరు ఒకని తరువాత ఒకడు ప్రవచింపవచ్చును. 1 కొరింథీ 14 : 31.

ప్రవచనము ఆదరణ కలిగించుచు, క్షేమాభివృద్ధిని కలుగజేయుచు, హెచ్చరించునదై యుండును.

“ప్రవచించు వాడు సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయును క్షేమాభి

వృద్ధియు, హెచ్చరికయు, ఆదరణయు కలుగునట్లు ప్రవచించువాడు మనుష్యులతో మాటలాడుచున్నాడు." 1 కొరింథీ 14 : 2.

ప్రవచనము క్రీస్తు శరీరమునకు క్షేమాభివృద్ధిని కలుగజేయును.

సంఘమును నడుపు నాయకుడు ఒక ప్రత్యేకమైన బాధ్యతను కలిగియున్నాడు. అతడు ప్రవచనమును కలిగియుండినచో అతను దేవునియొక్క స్వరమును బహు జాగ్రత్తగ వినువాడైయుండి సంఘమును మంచిగ హెచ్చరించువాడై యుండవలెను.

ప్రవచన వరము అనునది ప్రవక్త సేవతో సరిపోల్చ తగినదికాదు. అది వేరే విధమైన పరిచర్యయై యున్నది. ఎఫెస్సి 4:11. మనము ప్రవచన వరమైన సేవను గూర్చి మాట్లాడుచున్నాముగాని, భవిష్యత్తును ప్రవచించు ప్రవక్తయొక్క సేవను ధ్యానించుటలేదు. యీ వరములన్నియు క్రీస్తు శరీరమును బలపర్చబడుటకే వినియోగింపబడుచున్నవి.

మేము ప్రార్థన కూటములను ప్రారంభించునపుడు నా భార్యను హెచ్చరించు నిమిత్తమై పరిశుద్ధాత్ముడు నా హృదయములో కొన్ని మాటలను ఉంచును. నేనామెతో నీ హృదయమందు ఒక వాక్యమును ఉంచియున్నాడని చెప్పినతోడనే ఆమె ఆత్మయందు ఉత్సాహము పొందినదై ప్రభువు యిచ్చిన వాక్యమును ప్రకటింప ప్రారంభించును. యీ విధముగ ఆ సమయమందే 500 మందికి విచారము లేకుండగ ప్రభువు వారి నిమిత్తము యిచ్చిన వాక్యమును ప్రతి ఒక్కరికి పంచియిచ్చును. మా యొక్క కుటుంబ ప్రార్థనలయందు సహితము, ప్రభువు నాయొక్క భార్యద్వార హెచ్చరిక వాక్యమును యిచ్చును. యిది భార్య భర్తలను గూర్చిన అనుకూల వచనమై యున్నది. కనుక నేను మీతో చెప్పునదేమనగా ప్రభువునందు మీ భార్యలను, భర్తలను హెచ్చరించి ఉత్సాహ పరచవలెను.

నా కుమారుడు పౌలు, కుమార్తె మరియు ఈ వరములను కలిగియున్నారు. యిది చాల సాధారణమైనదైనను చాల సుందరమయిన వరము. ప్రభువు నీయందుంచిన ఆ మాటలను మాట్లాడుట ప్రారంభించుము. అది ఒక కీర్తనమై యుండవచ్చును. లేక వాక్యమందలి భాగమై యుండవచ్చును. నేను చెప్పిన విధముగ వాటిని గట్టిగ బయటికి చెప్పుము. ఎవ్వరికి భయపడవద్దు. కాని ప్రేమపూరితమైన వాతావరణములో వాటిని వ్యక్తపరచినయెడల అందరికి దీవెన కరముగ నుండును.

ప్రభువు ఇచ్చిన వరము, దానిని ఎట్లు భద్రపరచు కొనవలెనోనను జ్ఞానమును

గూర్చి దేవునికి వందనములు చెల్లింపుము. నీ నిమిత్తము తరచువచ్చు ప్రవచనమును నిర్లక్ష్యపెట్టకుము. నీవు యిచ్చు ప్రవచనము నీ జీవితమునకు సంబంధించినదై యుండవచ్చును. నీవు దేవుని వాక్యమును మాట్లాడుచుండగ ప్రభువే నిన్నుగూర్చి నీతో మాట్లాడు చుండవచ్చును.

పరిశుద్ధాత్ముడు తనకు తానే ఆటంకమును చేకూర్చుకొనడను విషయమును గుర్తించుకొనుము. ఒకవేళ అన్య భాషలలో ఒక వర్తమానము బయలు పరచబడి నప్పుడు, అదే సమయములో మరియొక వర్తమానమువలన ఆటంక పర్చబడలేదు. కాని పెద్ద పెద్ద బహిరంగ సంఘలయందట్టి పరిస్థితులను అర్థగించలేము. ఒకరు మాట్లాడుచుండగ మరియొకరు దూరమునుండి వినలేరు. కాని పరిశుద్ధాత్ముడు నెమ్మదిగ ఆ పరిస్థితులను మార్చి వాటిపై ఆధ్వర్యము వహించి అనుకూల పరచును.

ఒక ప్రవచనము బయలు వెడలు చున్నప్పుడు అది పరిశుద్ధాత్మనుండి బయలు వెడలు సందేశమని ఋజువు పరచు సాక్ష్యముండవలెను. అది ఏ భాషనందైనను సరే.

పరిశుద్ధాత్ముడు తన క్షిష్టమైన రీతిలో ఆ వర్తమానమును అందించును. ఆ ప్రవచనము నిమిత్తమై తగిన ఆధారములు లేక, దేవుని వాక్యమునకు అనుగుణమైన దిగకానిచో అది అంగీకార యోగ్యమునదిగ కనిపించదు.

"ప్రవక్తలు ఇద్దరు ముగ్గురు మాటలాడవచ్చును. తక్కినవారు వివేచింప వలెను." 1 కొరింధీ 14 : 29.

వేరే రీతితో చూచినచో యివన్నియు ప్రేమ పూర్వకముగ జరుగవలెను. ఆత్మానుసారముగ కాకుండగ శరీర రీతిగ ఆ ప్రవచనము వచ్చుచున్నదని, ప్రవచించువ్యక్తి యెడల మనము కేకలు వేయరాదు. ఒకవేళ ఆ వాక్యము మనలను ఖండించునది కాక పోయినను, అది మనలను పైకి లేవనెత్తునదిగాను, వివుర్పించునదిగ యుండును. అయినను ఇదియు ప్రేమతో అంగీకరించవలసిన విషయము.

ప్రవచించు వర్తమానము ఖండించునదిగాను, అధికార పూర్వకముగ వచ్చినచో అదే రీతిలో దానిని బయటికి వెడల పర్చవలెను.

ఒకరు మాట్లాడుచున్నప్పుడు అదే సమయమందు మరియొకరికి మాట్లాడవలెనని లేక ప్రవచింపవలెనని భారము కలిగినయెడల ఆ ఎదుటి వ్యక్తి ముగించు పర్యంతము వేచి యుండవలెను. కొంతమందిట్లు నాతో అనిరి. దేవుని వాక్యము వారి యొద్దకు రాగానే మరి తరుణము కొరకు కనిపెట్టు సహనము లేక, వెంటనే ఆ వాక్యమును బాహా

టపడుదురని చెప్పిరి. పరిశుద్ధాత్ముడు సున్నిత హృదయుడు. ఆయన తనకు తానే ఆటంకమును ఒత్తిడిని కలిగించుకొనడు. మనము పరిపూర్ణమైన అదుపును కలిగి ఆత్మయందు నడుచుకొనవలెను. ఒకరు మాట్లాడుచుండగ పరిశుద్ధాత్ముడు నాకు జ్ఞాన వాక్యమును బయలు పరచుచుండెడివాడు. అట్టి తరుణమున నేను గెంతులువేసి ఎలుగెత్తి ఆ వాక్యమును బయలుపరచెడివాడను. ఆ ఎదుటి వాక్యమును బయలుపరచిన సోదరుడు ముగించు పర్యంతము నేను ఓపికతో వేచియుండి, వచ్చిన తరుణమును వాడుకొందును.

నేను మాట్లాడు సమయములందు సహితము పరిశుద్ధాత్ముని స్వరము వినే తరుణములున్నవి. ఆయన సరియయిన తరుణమును యిచ్చు పర్యంతము వాక్యమును వెల్లడి పరచక వేచియుందును.

"మరియు ప్రవక్తల ఆత్మలు ప్రవక్తల స్వాధీనములో ఉన్నవి." I కొరింథీ 14:29. మనము మన అదుపులలోనుండి నడుచుకొనవలెను.

సంఘ నాయకుడు ఆరాధన జరిపించుచు, ఆత్మయందు వేచియుండినపుడు, పరిశుద్ధాత్మ వర్తమానము బయలు పరచబడినపుడు వెంటనే ప్రసంగమునకు క్రమింపక, ప్రసంగ సమయమువచ్చు పర్యంతము వేచియుండును.

కొన్ని సమయములందు దేవుని వర్తమానము కొన్ని చిత్రములద్వార బయలు వెడలును. సూర్యప్రకాశమువలె, నీటివాగులవలె, జలపాతమువలె, మన నేత్రములపై ప్రసరించుటద్వార లభించును. అప్పుడు ఆత్మ ఆయా స్థితులనుగూర్చి మనతో మాటలాడును.

నేనును, నా భార్యయు సాధారణముగ యిటువంటి చిత్రములను ఆత్మీయనేత్రములతో తిలకించి, ప్రవచన వర్తమానమును ప్రజలకు అందింతుము.

నేను ప్రవచనము చెప్పుచుండగ, కొన్ని మాటలు ముందుగ నానోటియందుంచబడును. పరిశుద్ధాత్మ సహాయమున నేను వాటిని బయలు పరచుచుండగ అవి ప్రవాహమువలె బయలుదేరును.

# 13. వివేచన వరము

## (GIFTS OF DISCERNMENT)

"మరియొకనికి ఆత్మల వివేచనయు." 1 కొరింథీ 12:10. ఆత్మల వివేచనయనునది ఒక ఆలోచనగగాని, ఆత్మలోని అభిప్రాయముగగాని, దర్శనముగగాని, దేవుని యొద్దనుండి వినిపించు స్వరముగ విశదీకరించవచ్చును. ఈ వివేచన వరముతో వ్యక్తులను పట్టియున్న దురాత్మలను వివేచింపగలము. ఆత్మల వివేచనయను వరము క్రైస్తవ సేవలో అతి ప్రాముఖ్యమైనది. యిది దయ్యములను విడుదల చేయు సేవతో సంబంధమును కలిగియున్నది.

రోగుల నిమిత్తము ప్రార్థించి, దయ్యములను వెళ్ళగొట్టుమని ప్రభువు తన శిష్యుల కాజ్ఞాపించెను.

మనలో ప్రతి విశ్వాసియు దేవుని వాక్యముద్వార యివ్వబడిన అధికారముపై ఆధారపడి, విశ్వసించి ఆ శక్తిని భూతములపై ప్రయోగించి వాటిని వెళ్లగొట్టవలెను. దయ్యములను వెళ్లగొట్టు పరిచర్య ప్రతి సేవకునికి యివ్వబడినదని నేను చెప్పుట లేదు, కాని దేవుని వాక్యమందలి విశ్వాసముపై నిలచి దయ్యముల శక్తిని ఎదిరించు అధికారము ప్రతి ఒక్కరికి అనుగ్రహించబడియున్నది.

ఒకరాత్రి కూటములో నాతో ఒక సోదరుడిట్లనెను. సోదరుడా! ప్రభువు నీకు వివేచన వరమును అనుగ్రహించి యున్నాడు అనెను. ఆమాటలు నన్నెంతో ప్రోత్సాహపరచినవి. ఆ దినము మొదలుకొని ప్రభువు నాకిచ్చిన ఆ వరమును సాధకము చేయుట ప్రారంభించితిని. నేను ప్రజల నిమిత్తము ప్రార్థించుచుండగ, పరిశుద్ధాత్ముడు, వ్యక్తులలోని వివిధ రకములైన దయ్యపు శక్తులను, వారిని అదుపులోనుంచుచున్న దయ్యపు ఆత్మలనుగూర్చి తెలియపర్చుచుండెను. ఆ విధముగ ఈ పరిచర్యయందు బహు గంభీరముగ నడిపించబడుచుంటిని.

నేను ఈ పరిచర్యయందు నేర్చుకొనిన విషయమును నేనెన్నడును మరువలేను. అదేమనగ నేను బైబిలునుండి ఏదైన వచనమునుతీసి దయ్యములచే పీడించబడుచున్న వ్యక్తికి వినిపించినచో ఆ వ్యక్తి నేను ఈ వాక్యమును వినదలచుకోలేదు. నాకు వినిపించవద్దు, నాకు వినిపించవద్దు అని కేకలువేయును.

మరియొక సత్యమును నీవు తెలుసుకొనవలెను. అదేమనగా, నీవు దయ్యముల

విడుదల నిమిత్తము ప్రార్థించునపుడు నీ హృదయమందు సంపూర్ణ విశ్వాసమును కలిగి యుండి ప్రార్థించవలెను. లేనిచో ఆ దయ్యములు నిన్ను సవాలుచేసి తిరుగుబాటుచేసి ఓడింపచేయును.

ప్రకటన గ్రంథమునుండి కొన్ని వాక్యములు చూపవలెనని కోరుచున్నాను.

"మరణమును మృతుల లోకమును అగ్ని గుండములో పడవేయబడెను. ప్రకటన 20 : 14.

దయ్యములకు వారియొక్క అంత్య స్థితిని బయలు పరచినచో భయపడి పడును.

ఫిజి దేశమందు ఒక పాష్టరు నేను కలసి ఒక యవ్వన జంటకు ప్రార్థించు చుంటిమి. ఆ స్త్రీ పరిశుద్ధాత్మనుపొంది ఆత్మీయ జీవితమునందు జీవించుచుండెను. అయితే ఆ యవ్వనస్థుడు అనేక సమస్యలలో చిక్కుకొని వుండెను. యింకను అతని యందు హిందు ఆత్మ నివసించుచున్నట్లుగ పరిశుద్ధాత్ముడు నాకు బయలుపరచెను. మేము ప్రార్థించు విషయమును సంఘము గుర్తించి పాటలు పాడి దేవుని స్తుతించుట మొదలు పెట్టిరి. కొంత సమయమునకు మేము "యేసు నామమునందే మనకు రక్షణ, ఆ నామ మందు దయ్యములు పోవును" అను పాటలను సంఘస్తులు పాడుట వింటిమి. ఆ పాట చాల హెచ్చు స్వరములో సాగుచుండగ ఆ యవ్వనస్థుడుకూడ వారితో ఏకీభవించి ఊగిస లాడుచు అదే పాటను అనుసరించుచుండెను. ఆ పాట అతనుకాక, అతనియందున్న దురాత్మ పాడుట నేను గుర్తించితిని.

వెంటనే నేను, నీవు యిక్కడ ఏమి చేయుచున్నావని ప్రశ్నించితిని. ఆ దురాత్మ, యిది నా ప్రీతి పాత్రమైన గీతము ఈ రాగము చాల యింపయినది అని జవాబిచ్చెను.

మనము యిట్టి సమయమందు దురాత్మతో ఎట్టి వాదనకు దిగరాదు. అది నా ప్రీతి పాత్రమైన గీతము అని దురాత్మ చెప్పెను. అపుడు యేసు నామమందు దురాత్మలు తప్పక పోవును. ఈ దయ్యము, అనేకమంది అవిశ్వాసులు, మార్పు చెందని వారు, పారంపర్యాచారముగ పాడు పాటలువిని యున్నదని గుర్తించితిని. అందువలననే ఈ పాటయందున్న అర్థమునకు దయ్యములు భయపడలేదు. సరికదా, ఆ దురాత్మకు ఈ పాట చాల ప్రీతికరమైనది అయ్యెను. కనుక మనము పాడు పాటలను, చెప్పు వాక్యములను నమ్మి అనుసరించవలెను.

ఆ దురాత్మ ఫిజి దేశపు మత్స్యదేవతనని ఒప్పుకొని వెనువెంటనే ఆ యవ్వ

నస్త్రీనుండి యేసు నామమున దూరపర్చబడెను.

ఈ విధములైన సేవలయందు కావలసిన ఆత్మల వివేచన అతి ప్రాముఖ్యమయినదని వివరించుటకు ఈ సందర్భమును తెలియజేసితిని. యాకోబు 2 : 19 ను అనుసరించి దయ్యములుకూడ దేవుని నమ్మి గడగడ వణకుచున్నవి. కాని యేసును ప్రభువుగను, రక్షకునిగ అంగీకరించుటలేదు. యిది ఆత్మీయ పరిధిలో సంపూర్ణమైన సమర్పణద్వార సాధ్యమగును. క్రీస్తే సర్వస్వమైయున్న విశ్వాసము, వాక్యముపై ఆధారపడిన జీవితము, ఆత్మలను వివేచించుటకైన ప్రాముఖ్య సాధనములు.

ఆత్మలను వివేచించు వరమునందు నీవు నడిపించబడునపుడు ఆయా పరిస్థితుల యందు పరిశుద్ధాత్ముడు నీయందు ఒక విధమైన అసౌకర్యమును కలిగియుండును. నీవు ప్రభువునందు వేచియుండగ, ఈ అసౌకర్యమువలన, ఎదుటి వ్యక్తిలోనున్న ఒంటరితనమును, భయపడు ఆత్మను, విడువబడిన స్థితిని, లేక వేరే యితర ఆత్మలను ఆ వ్యక్తి కలిగియున్నట్లుగ గుర్తించగలవు. అట్టి స్థితియందు విడుదల అవసరమై యున్నది.

ఈ క్రింది నీయబడిన వాక్యభాగమును ఉదాహరణగ గుర్తించగలము.

"మేము ప్రార్థన స్థలమునకు వెళ్ళుచుండగా పుతోను అను దయ్యము పట్టినదై సోదె చెప్పుటచేత తన యజమానులకు బహు లాభము సంపాదించుచున్న యొక చిన్నది మాకు ఎదురుగా వచ్చెను. ఆమె పౌలును మమ్మును వెంబడించి, ఈ మనుష్యులు సర్వోన్నతుడైన దేవుని దాసులు వీరు మీకు రక్షణ మార్గము ప్రచురించువారై యున్నారని కేకలువేసి చెప్పెను. ఆమె ఈలాగు అనేక దినములు చేయుచుండెను గనుక పౌలు వ్యాకులపడి దానివైపు తిరిగి నీవు ఈమెను వదలిపొమ్మని యేసుక్రీస్తు నామమున ఆజ్ఞాపించుచున్నానని ఆ దయ్యముతో చెప్పెను. వెంటనే అది ఆమెను వదలి పోయెను." అ॥ కార్యములు 16 : 16-18.

ఆ బాలికయందున్న ఆత్మ దైవజనులను గుర్తించు దయ్యపు ఆత్మ. ఒక వ్యాధిగ్రస్తునితో మాట్లాడుచుండగ, అతని వ్యాధి దయ్యపు శక్తులవలన సోకినదని గుర్తించగలము. ప్రభువు రోగము నిమిత్తమే ప్రార్థించమని ఆజ్ఞాపించలేదుగాని, దయ్యములను కూడ వెళ్ళగొట్టమని ఆజ్ఞాపించెను. రోగ స్వస్థతా పరిచర్యయందు ఆత్మల వివేచన ఒక ప్రాముఖ్యమైన సాధనమై యున్నది.

తరచుగ ప్రజలు యితరుల యెడల విపత్తు చూపును కలిగియుందురు. వారు

యితరులను క్షమించినను, ఆ పాపముయొక్క విష ప్రభావము ఋకను వారియందు నిలచియే యుండును. ఆ ప్రభావమే, శరీర సంబంధమైన వ్యాధులకు దారితీయును. పరిశుద్ధాత్ముడు నాకు బయలు పరచుచుండగ, ప్రజలయందున్న ఆ చేదైన స్వభావ మును విడచిపొమ్మని ఆజ్ఞాపించుదును. ఆ వ్యక్తి పశ్చాత్తాపపడినచో ఆదురాత్మ అతనిని విడచుటద్వార స్వస్థత అతనికి శీఘ్రముగ లభించును. యిటువంటివి ఎక్కువగల ఎముకల వ్యాధులందు సంభవించుచుండెను.

విడుదల సేవా కార్యక్రమములందు మనము వాడబడుచున్నపుడు, దయ్యము లలో ప్రధానమైన వానిని గుర్తించవలెను. ఏ వ్యక్తి బాధననుభవించుచున్నాడో ఆ వ్యక్తి హృదయము శుద్ధీకరణ పొందినదా? లేదా తెలుసుకొనుట ప్రాముఖ్యము. మనము వేచియుండగ, ఆ వ్యక్తి హృదయమందున్న వివిధ రకములైన దురాత్మలను పరిశుద్ధాత్ముడు బయలు పరచుచుండును. ఆ ఆత్మల చేష్టలు, పేరులు చెప్పుచుండగ వాటంతట అవే బయటికి పోవుచుండును.

ఒక సంఘములో బలమైన స్తంభముగనుండు ఒక సోదరుడు నాకు గుర్తుకువచ్చుచున్నాడు. అతను ఎల్లప్పుడు భాషలయందే దేవుని స్తుతించి మహిమ పరచువాడు మరియు ఒక ప్రార్థనా గుంపుకు నాయకుడును. అతడొకనాడు నాతో యిట్లనెను. సోదరుడా! బిల్ నేను పాటలు పాడుచుండగ ఏదో ఒక శక్తి నన్ను పెద్ద స్థాయికి తీసుకొని పోవుచున్నట్లుగ నేను అనుభూతిని చెందుచున్నానని చెప్పెను.

నేను ప్రభువునందు కనిపెట్టుచుండగ తన పరిస్థితినిగూర్చి పరిశుద్ధాత్ముడు యిట్లు బయలు పరచెను. ఆ వ్యక్తి తన తల్లి గర్భమునందు పిండముగానున్న సమయమున, తన తల్లి గర్భస్రావము చేయించుకొని గర్భమును పోగొట్ట ప్రయత్నించెను. కాని గట్టి పిండము మూలమున ఆ వ్యక్తి మరణించలేదు. ఈ సత్యమును నేను తెలుసుకొనిన వెంటనే ఈ వ్యక్తిని విడచిపొమ్మని సాతానునకు ఆజ్ఞాపించితిని. వెంటనే ఆ వ్యక్తి క్రిందపడి, గర్భస్థలమందున్న శిశువు ఎట్లు తన్నుకొనునో అదే రీతిలో అల్లాడుచు మూలుగులతో అతనిలోనుండి బయలు వెడలెను. ఆ గర్భస్రావమనే దయ్యముతో పాటుగ, మరి యితర దయ్యపు శక్తులను అతనినుండి వెడలిపోయి సంపూర్ణ స్వస్థ చిత్తుడాయెను.

అనేక రీతులలో, దయ్యపు శక్తులు క్రైస్తవునిమీద, క్రైస్తవ సంఘములమీద దాడిచేసి, దిగజారిపోవునట్లు చేయును.

సింగపూర్ ఆంగ్లికన్ బిషప్‌గారయిన ఛియుగారి అధిపత్యమున ఒక వాక్య పఠన కార్యక్రమమును జరిపించు నిమిత్తమై మరికొందరి సంఘ నాయకులతో పాటుగ నేనును పిలువబడితిని. దైవజనుడును, సాత్వికుడునయిన ఆ బిషప్‌గారు నాతో యిట్లనెను. సోదరుడా క్రైస్తవుల దేవాలయములపై సహితము సాతానుడు దాడిచేయగలడని నాతో అనెను.

యింతకుముందు నేను మాట్లాడునపుడు దీని విషయమై వివేచించితిని. కాని ఆ సందర్భమును వివరించుటకు నాకు తగిన స్థలముకాదని గుర్తించి ఊరకొంటిని.

బిషప్పుగారు యిట్లు మాట్లాడిన తరువాత నేను ఆత్మయందు, ఒక మరణదూత మూడుమీటర్ల ఎత్తున ఆ దేవాలయపు గోపురమున ఆనుకొనుట నేను చూచితిని. నేను ఈ విషయమును ఆ బిషప్పుగారికి తెలియజేయగా, సోదరుడా! బిల్ నీవు చెప్పినమాట చాల సత్యమయినది. నేను దానిని అంగీకరించుటకై నేనెన్నడును వెనుకంజవేయను. యుద్ధ సంవత్సరములలో జపాను వీరులు చాలమంది ఆస్ట్రేలియ దేశములోనున్న సింగపూరు సర్వులను ఆ గుడి ప్రాంతమునకు తీసుకొనివచ్చి ఖడ్గముచేత సంహరించిరి. వారి శరీరములన్నియు ఆ ప్రాంతమందు పాతిపెట్టబడి, యుద్ధానంతరము ఆ శవములను వెలికి తీసిరి.

యెరికో పట్టణమును ఆ దినమందు ఏ విధముగ చుట్టిముట్టిరో అదే రీతిని మేము యిరువురము ఆ దేవాలయముచుట్టు ప్రదక్షిణము చేసితిమి. ఆ సర్వులను ఎచ్చట పాతిపెట్టిరో ఆ స్థలమును చేరిన తక్షణమే దేవుని ఆత్మ అభిషేకమును పొందితిమి. మేము దేవునియందు నమ్మికయుంచుటద్వార మరణదూత ఆ దేవాలయ శిఖరమును విడచి క్రిందకి దిగియుండుట కనుగొంటిని. యీ విధముగ గొప్ప సంతోషముతో సాతానునియొక్క కాడి విరుగగొట్టబడి దేవాలయము శుద్ధీకరణ పొందెను.

క్యాన్సరు రోగములచే బాధింపబడు రోగుల నిమిత్తము ప్రార్థించునపుడు, వారు భయపడు ఆత్మను కలిగియుండునట్లు నేను కనుగొంటిని. క్యాన్సరు వ్యాధిని గద్దించుటకు ముందుగ, భయపడు ఆత్మను గద్దించి ఆ వ్యక్తిని విడచి పెట్టమని ఆజ్ఞాపించెదము. వారు ఆ విధముగ యేసు నామమున ఆజ్ఞాపించగ, పరిశుద్ధాత్ముడు మిగిలిన స్వస్థత కార్యములను కొనసాగింపజేయును.

మనము ఆత్మ వివేచనయను వరమందు నడిపించబడు నిమిత్తమై, మన హృదయములను, ఆత్మలను, మనస్సులను దేవుని ఆత్మకు స్వాధీనము చేయవలెను. ఈ విధ

ముగ స్వాధీన పరచుకొనుటద్వార ఆత్మయందు మేల్కొలపబడినవారమై హృదయము లందు దైవ ముద్రను కలిగి విశ్వాసము ద్వార దానిని బయటికి మాట్లాడుటవలన పరిశుద్ధాత్ముడు ఆ కార్యములను ఆమోదించి, స్థిరపరచును.

అనేక సమయములందు, ఆయా వ్యక్తులు వ్యభిచారమందు, హస్త ప్రయోగ ములందు జీవించుచున్నారని పరిశుద్ధాత్ముడు నాకు బయలు పరచును. వెంటనే ఆ వ్యక్తిని బయటకు తీసుకొని వెళ్ళి, విషయములనుగూర్చి దృఢ పరచబడుదును. కొన్ని సమయములందు ప్రారంభమువనే ఒప్పుకొనుటకు జంకి, బొంకెదరు. తరువాత ఒప్పిం చబడినవారై ఆ పాపమును విడిచి పెట్టుటకై సిద్ధపడుదురు. వ్యభిచారము, హస్త ప్రయోగము అను దయ్యములను గద్దించగ వారు విడుదలపొంది స్వతంత్రులగుదురు.

హస్త ప్రయోగము అను చెడు అలవాటును మనము దావు చేసుకొనినచో, దానికి తోడుగ అనేకమైన అసహ్యమైన అలవాట్లను, అదుపు చేయలేని ఆశలను ప్రవేశ పెట్టును.

మనము ఎల్లప్పుడు ఆత్మీయ రాజ్యము నిమిత్తమై ఆత్మీయ పోరాటమును కలిగి యున్నామని మరువరాదు. ప్రభువు మన కనుగ్రహించిన ఆత్మ వివేచనవలన శత్రు వును గుర్తించి, శత్రు హస్తములోనుండి ఆత్మలను విడిపించి స్వాతంత్ర్యులుగచేయుట మన పరిచర్యయై యున్నది. ప్రేమ కలిగి జీవించు సహవాసములో కలసి ఈ వర ములను నీవు సాధనము చేయుచున్నయెడల, నీవు ఎటువంటి ఆత్మనైనను, ఏ స్థితి యందైనను గుర్తించి, బాధింపబడు ప్రజలను విడిపించ గలవు. కాని యిట్టి స్థితుల యందు తగిన జ్ఞానమును పొందవలెను.

రోమ 6:12 ననుసరించి మన దేహములను నీతి సాధనములుగ సమర్పించి, దేవునివైపు తిరిగి జీవించుచున్నప్పటికి ఈ దురాత్మలు యింకను మనలను రోగముల వలన, యితర సమస్యలద్వార దాడి చేయుచుండును.

అందువలననే పరిశుద్ధాత్ముడు సాతానుయొక్క అగ్ని బాణములను ఆర్పుటకై, వాని కుతంత్రములను తెలిసికొనుటకై క్రీస్తు శరీరమైన సంఘమునందు ఆత్మ వివేచన యను గొప్ప వరమును ప్రతిష్ఠించెను.

# 14. భాషలు

## (TONGUES)

"మరియొకనికి నానావిధ భాషలు" 1 కొరింథీ 12:10. బహిరంగ సేవ నిమిత్తమై భాషలు అనుపరము బహు ఉపయోగకరమైనదియు, క్రీస్తు శరీరమునకు క్షేమాభివృద్ధి కలిగించునదై యున్నది.

"మీరందరు భాషలతో మాటలాడవలెనని కోరుచున్నాను. సంఘము క్షేమాభివృద్ధిపొందు నిమిత్తము భాషలతో మాటలాడువాడు అర్థము చెప్పితేనేగాని వానికంటే ప్రవచించువాడే శ్రేష్ఠుడు." 1 కొరింథీ 14 : 5.

దీనినిబట్టి భాషలలో వర్తమానము బయలు పరచబడినపుడు ఆ వర్తమానమును తర్జుమా చేయుటకై ఒక అర్థము చెప్పువాడు అవసరమైయున్నాడు. లేనియెడల గందరగోళముగ నుండునని పౌలు చెప్పుచున్నాడు.

"భాషతో ఎవడైనను మాటలాడితే, ఇద్దరు అవసరమైన యెడల ముగ్గురికి మించకుండ వంతుల చొప్పున మాటలాడవలెను. ఒకడు అర్థము చెప్పవలెను. అర్థము చెప్పువాడులేని యెడల అతడు సంఘములో మౌనముగా ఉండవలెనుగాని తనతోను, దేవునితోను మాటలాడుకొనవచ్చును." 1 కొరింథీ 14 : 27, 21.

భాషలయందు ఇవ్వబడు వర్తమానము తగు క్రమ పద్ధతినిబట్టి బయలుపరచవలెను. మరియు వంతుల చొప్పున, మాట్లాడుటయు, మాట్లాడిన భాషలకు అర్థము చెప్పువాడును అవసరమై యున్నారు. వాక్యానుసారముగ ప్రతికూటమునకు రెండు లేక మూడు వర్తమానములు భాషలయందు కలిగి యుండవచ్చును.

మరియు ఇచ్చట భాషలలో మాట్లాడువారికి తగిన ప్రోత్సాహము అవసరమై యున్నది. మనయొక్క ఆలోచనలు ప్రక్కకు నెట్టివేసి, యేసు ప్రభువునే సర్వముగ భావించుకొని ఆయనను మనము మన ఆత్మయందు అనుమతించుటద్వార మన ఆత్మయందు ఉత్తేజము పొందినవారమై భాషలతో మాట్లాడుదుము. మొదట గమనము కొద్ది కొద్ది మాటలను కలిగినను, ఆ విధముగ మాట్లాడుటవలన దేవుడు మనలను తగిన వర్తమానములచే అభిషేకించును. ఆ కూటము పరిశుద్ధాత్మయొక్క అధ్వర్యమున జరుగుచుండగ, భాషలకు అర్థము చెప్పు శక్తియు అనుగ్రహింపబడును. అర్థము చెప్పు శక్తి భాషలలో వర్తమానమిచ్చు వ్యక్తిద్వారాగాని, మరియొక వ్యక్తిద్వారగాని సంభవింపవచ్చును.

నేను సంఘారాధన నడిపించుచుండగ, అక్కడ చేరిన ఒకరిలో దేవుడు గీతమునుంచి యున్నాడని పరిశుద్ధాత్ముడు నాకు బయలు పరచును. ఏ వ్యక్తిలో ఆ గీతము ఉంచబడెనని తెలియపర్చబడెనో ఆ వ్యక్తిని నేను ఉత్సాహపరచి, ప్రభువిచ్చిన గీతమును పాడమని కోరెదను. ఆమె పాడుచుండగ ప్రభువు ఆమెయొక్క మాటలను అభిషేకించును. అటు పై మాటలనుకూడ పరిశుద్ధాత్ముడు ఆమెకు అనుగ్రహించును. తదుపరి ఆత్మవలన భాషలకు అర్థము చెప్పుమని ఆ సహోదరుని ప్రోత్సాహపరచుదును ఆ విధముగ ఆమె చేయును. యిటువంటి క్రమపద్ధతినిబట్టి మీటింగు బహుగ ఆశీర్వాదమును పొందును. అటు తరువాత ఆ సోదరి ఆత్మయందు బహుగ ప్రోత్సాహ పరచబడినదై మరి యితర కూటములందు సహితము ధైర్యముగ వాడబడును.

కొన్ని వారముల క్రితమే ప్రభువునందు జన్మించిన నూతన యవ్వన క్రైస్తవులను దర్శించుట సంభవించెను. ఆత్మీయ వరములనుగూర్చి బోధించుచు, వారిలో కొంతమందిని దేవుడు వారికిచ్చిన వరమునుబట్టి భాషలతో మాట్లాడుమని ప్రోత్సాహ పరచితిని. ప్రతి తరుణమునందు నేను భాషలకు అర్థము చెప్పుటకై వేచియుంటిని. మొదటి సమయములో కొంచెము నత్తినత్తిగ పిరికి తనముతో వర్తమానము బయలు పరచబడినను, రాను రాను పరిశుద్ధాత్ముని కృమ్మరింపువలన బలపర్చబడి ధైర్యము చేకూర్చబడెను. అటు తరువాత ఇంగ్లీషు భాషలో చక్కని తర్జుమ లభించెను. ఏ సహోదరుడు భాషలకు అర్థము చెప్పుట ప్రారంభించినాడో ఆ సహోదరుడు తన గత జీవితకాలములో భయంకరమైన పాపములలో జీవించిన వ్యక్తి. అయినను మారుమనస్సుపొంది ఆయనలో కనిపెట్టుచుండగ, పరిశుద్ధాత్మాభిషేకము ఎటువంటి తారతమ్యత లేకుండగ ఆ సోదరునిపై క్రుమ్మరించబడెను.

నూతనముగ జన్మించిన క్రైస్తవులు క్రీస్తునందు తగిన వేరు పారనివారు యిటువంటి భాగములకు అర్థము చెప్పుట అసంభవమని ఆ సంఘకాపరి తల ఆడించెను. కాని గొప్ప జ్ఞానవంతులు, పాండిత్యముగలవారే యిటువంటి వరములతో నడిపించబడుదురని మేము విశ్వసించము. మన మాయనయందు నమ్మికయుంచి, ఆయన అనుగ్రహించు వాటిని పొందుకొనుటయే మన బాధ్యతయైయున్నది.

ప్రభువు నిన్ను ఈ వరమందు వాడుకొనవలెనని కోరినయెడల, ఆత్మలో ప్రార్థనచేసి కనిపెట్టుము. తగిన సమయమునందు ఈవరమునందు నీవు వాడబడెదవు. నీవు సంఘమందున్న సభ్యులద్వార ప్రోత్సహింపబడునెడల, ఈ వరము నీ యందు అభివృద్ధి చెందును. మన యిరువైపులనున్న సోదర,సోదరీల ప్రేమ, ఉత్సాహమే మన

లను ఈ గొప్ప వరములో, నిలిచి, చిగిర్చి పువ్వులు పూచి ఫలించుటకు తోడ్పడును.

మరియు యికముందు వివరించబోవుచున్న బైబిలు వాక్యములనుబట్టి ఈవరము బహిరంగ సేవ నిమిత్తము ఉపయుక్తమయినదని గ్రహించవచ్చును. అదేమనగ తెలియబడని భాషలో ఒక ప్రసంగమును ప్రభువు బయలు పరచుటవలన చాలమంది ఆత్మయందు ఉత్సాహపూరితులగుదురు. ఆ భాషలో వచ్చిన వర్తమానమునకు ఒక అనువాదకుడు అవసరమై యున్నది. బైబిలునందు చెప్పబడిన విధముగ మూడు వర్తమానములు మాత్రమే ప్రతి కూటమును కలిగియుండవలెనని చదివితిమి. పౌలు 1 కొరింథీయులకు 14 అధ్యాయములో బయలు పరచిన సత్యము ఎంతవరకు న్యాయ సమ్మతమయినదో మాత్రము నాకు తెలియదు.

నేను ఈ విధముగ భావించుచుంటిని. భాషలలోవచ్చు ప్రతి వర్తమానమునకు తగిన అనువాదముండవలెను. లేని యెడల కలవరము ఏర్పడును. కనుక భాషలలో నుండి వర్తమానము తెచ్చు వ్యక్తినుండియే అర్థము చెప్పు శక్తియు వచ్చును. లేక వేరే వ్యక్తి అయినను అనువాదము చేయును. యిట్టి స్థితియందు మనము ఆయనలో వేచియుండి కనిపెట్టుట మంచిది. దేవుడు నీతో మాట్లాడుచున్నాడని నీవు గుర్తించిన యెడల, ఆయన యిచ్చిన ఉత్తరువు చొప్పుననే మాట్లాడుము.

ఈ వరమునందు నడిపించబడు వ్యక్తులు కొన్ని సమయములందు కొన్ని మాటలనే పలికి ఊరకొందురు. అటువంటివారు యితరులద్వార యింకను ముందుకు మాట్లాడుటకై ప్రోత్సాహ పరచబడవలెను. అప్పుడు దేవుడు వారిని అభిషేకించును. ఒకవేళ చెప్పబడిన మాటలే మాటిమాటికి ఉచ్చరించుచున్న యెడల అటువంటి వారిని హెచ్చరించి, ప్రభువు అనుగ్రహించు మాటలను పలుకుట ప్రారంభించమని ప్రోత్సహించవలెను.

# 15. భాషలకు అర్థము

## (INTERPRETATION OF TONGUES)

"మరియొకనికి భాషలు అర్థము చెప్పుశక్తియు అనుగ్రహింపబడి యున్నవి."
1 కొరింథీ 12 : 10.

కూటములలో భాషలద్వారా యివ్వబడిన వర్తమానమునకు తగిన అనువాదము చేయుటకై ప్రభువు మన హృదయములందు ఒక ఆలోచనను, వర్తమానమును, స్వరమును లేక గురుతులను అనుగ్రహించును. ఈ వరములు క్రీస్తు శరీరముద్వారా ప్రోత్సాహ పరచబడుటవలన మన జీవితములో ధారాళముగ ప్రవహించును. భాషల యందు యివ్వబడిన వర్తమానమునకు అనువాదమునకు మధ్య కొంచెము వ్యవధి వుండవలెను.

కూటమును నడిపించు నాయకునికి అనువాదము చేయుటకై తగిన సమయము కలిగి యుండవలెను. ప్రభువు ఆయా వ్యక్తులకు యిచ్చిన వర్తమానమును బయలు పరచుటకై తగినంత ప్రోత్సాహము ఆయనిచ్చు చున్నాడు.

భాషలకు అర్థము చెప్పు వరము అనగ, యివ్వబడిన వర్తమానమును వేరే భాషలోనికి అనువాదము చేయుటకాదు. కొన్నిసార్లు ఒక భాషలో యివ్వబడిన ప్రసంగమును, ప్రజలకు తెలిసిన భాషలో తర్జుమ చేయుట, భాషలకు అర్థము చెప్పుటయని కొందరు భావింతురు.

ఆత్మ వరములందు నమ్మికలేని వ్యక్తులు కూటములయందున్నప్పుడు, అతనికి తెలిసిన భాషలో వచ్చిన ప్రవచనములేక భాషను, వాటికి తగిన అనువాదమును విని చాల ఆశ్చర్యపడును. దేవుడు పరిమితులకు అతీతుడు. కావున ఆత్మ తన యిష్టము చొప్పున దేవుని మహిమ నిమిత్తమై సంచారము చేయును. భాషలకు అర్థము చెప్పు వరమనగా, ప్రభువు యిచ్చిన వర్తమానము సంఘమునకు అందజేయుటే.

కొంతమంది క్రైస్తవులు ధైర్యముగ దేవుడనుగ్రహించు భాషల అర్థమును చక్కని శైలిలో అందించుట నేను వినియున్నాను. దేవునికి ధైర్యవంతులు కావలెను. నీవు దేవుడనుగ్రహించు ప్రేమతో ధైర్యముతో సాగుము, ఆయన వాక్యమునకు విధేయుడవై నడచినయెడల ఆయన అభిషేకము నీపై నిలుచును.

భాషలయందు మాట్లాడునప్పుడు భౌతిక మనస్సుకాక, మనయందున్న దేవుని

ఆత్మ దేవునితో మాట్లాడుచుండును. నేను తరచుగ, భాషలు మాట్లాడు వ్యక్తులకు యిట్లు సలహాలనిచ్చెదను. భాషలతో మాట్లాడిన తరువాత ప్రభువునందు వేచియుండుము అట్లు చేయుటద్వార నీ మనస్సునందు అదే పరలోక భాష నీ మాతృ భాషలోనికి తిరిగి అందించబడును. యిది చాల చక్కని అనుభవమైయున్నది.

ప్రవచనము ఏ భాషయందైనను అనుగ్రహించబడవచ్చును. యిది అచ్చుమయిన బైబిలు ప్రతిని అనుసరించి ఉండనవసరములేదు. అనేక సమయములందు బహిరంగ సభలలో దేవుని వర్తమానములు, ప్రవచనములు చాల గంభీర స్వరముతో యివ్వబడుట గమనించితిని. యిది విని చాలమంది, ఇంత గంభీరమైన రీతిలో మాట్లాడుటకు నేను బలహీనమైన పాత్రను అని అనుకొందురు. యిటువంటి పరిచర్యయే నాకు కావలెనని దేవుని మితము చేయరాదు. బహిరంగ సభలయందేగాక, చిన్న చిన్న కూటముల యందు, సంఖ్యకు కొద్దివారితో సహ దేవుడు తన మెల్లనైన స్వరముతో మాట్లాడును.

మనము ప్రేమతో జీవించుచు, ఒకరియందొకరము అనురాగము కలిగినడుచు కొనినయెడల, విశ్వాసముతో, నిరీక్షణతో కూడిన వర్తమానమును చుట్టుప్రక్కల వారి నిమిత్తము బయలు పరచగలడు. ఏ వ్యక్తినిగూర్చి ప్రభువు బయలుపరచినాడో, అతను దేవునితో ఏకీభవించి జీవించు వ్యక్తియై యుండవచ్చును.

మనము ప్రవచన వరమందు నడిపించుచున్నపుడు భాషలకు అర్థము చెప్పునట్లుగ ప్రజలను ప్రోత్సాహ పరచుట ముఖ్యము. యిట్లు చేయు నిమిత్తమై ప్రభువునందు వేచి యుండవలెను. భాషలతో యివ్వబడిన వర్తమానము - అనువదించబడిన వర్తమానము ఒక వ్యక్తికిగాని, సంపూర్ణ సహవాసమునకుగాని వర్తించునదై యుండును.

దేవుడు తన బిడ్డలతో మాట్లాడవలెనని ఎంతో కాంక్షించును. అయితే ఆయనను మనము అనుమతించవలెను.

# 16. కూటములయందలి నాయకత్వము

## (LEADERSHIP FOR THE MEETING)

కూటమును నడిపించు నాయకుడు పరిశుద్ధాత్మ ఆధ్వర్యమున సున్నిత స్వభావముతో ప్రవర్తించుచుండగా, సంఘము దేవుని స్వరము వినుటకై వేగిరపాటుతో యుండవలెను.

చాల తరచుగ, పాటలు, స్తుతులు హెచ్చయిన ఉజ్జీవముతో సాగుచుండు సమయములందు దేవుడు తన వర్తమానమును అనుగ్రహించును. అట్టి తరుణములలో దేవునికొరకై వేచియుండక, సంఘ నాయకుడు వేరే పాటనుగాని, లేక స్తుతించుటగాని ప్రారంభించినచో పరిశుద్ధాత్ముడు దుఃఖపడును. ఎందువలననగా దేవుని తరుణముదాటిపోవును కావున యిటువంటి తగిన సమయమందు మనము మౌనముగనుండుటవలన నష్టమేమి? ఆరాధనలలో మౌనము వహించుట చాల పొరపాటనియు, అటువంటి పొరపాటులు జరుగకుండ నిమిత్తమై సంఘము తగు శ్రద్ధవహించును.

పరిశుద్ధాత్మ కదలింపునుగూర్చి చాలమంది భయమును వెళ్లబుచ్చుచున్నారు. దేవుని ఆత్మ నడిపింపులేనిది వారివారి యిష్టానుసారముగ ప్రవచనమును బయలుపరచి మనస్సులను పాడుచేసెదరని యిటువంటి పరిస్థితులను నా సేవా కార్యక్రమములో అప్పుడప్పుడు ఎదుర్కొనుచుందును. అవును మనుష్య మనస్సుతో చెప్పబడిన ప్రవచనములుకూడ సరిపోయినవిగ కనిపించును. అయినను యిటువంటి ప్రవచనము దైవాత్మ ఆధీనమందు విశదపరచినదికాదు. అయినను అట్టి సోదరులను యితరుల క్షేమాభివర్ధిని కాంక్షించి ఆటంకపరచును. ఒకవేళ మనుష్య చిత్తముతో ప్రవచించు ప్రవచనములు దైవ వాక్యమునకు అనుగుణముగలేనిచో అట్టి ప్రవచనమును బయలుపరచు వ్యక్తిని ఆపుదును. 1 కొరింథీ 14 : 3. ఆ హెచ్చరికయందు అదరణ, క్షేమాభివృద్ధి లేక ఖండించునదిగనుండి వాక్యముతో పొత్తునుకలిగి లేనియెడల అది వాక్య విరుద్ధమైనదై యుండును. అప్పుడు నాఆత్మ ఆ వాక్యమును ఎదుర్కొనును.

నాయొక్క 14 సంవత్సరముల సేవా కార్యక్రమములో యిటువంటి పరిస్థితులను రెండు మారులు ఎదుర్కొంటిని.

కొన్ని సంఘములలో, సంఘ నాయకులు "ప్రవక్తలు"గ చలామణి అవుచున్న నా ప్రవచనములకే ప్రాధాన్యత, అనుమతిని యిచ్చుదురు. 1 కొరింథీ 12వ

మును బయలు పరచవచ్చును అని హెచ్చరించితిని. వెనువెంటనే ఒక చక్కని వర్తమానము దూరశ్రవణ యంత్రముద్వార వినిపించుట ప్రారంభించెను. ఆ భాషలో వచ్చు వర్తమానమునకు తర్జుమచేయు వ్యక్తి పడకగదిలోనున్నాడని పరిశుద్ధాత్మద్వార హెచ్చరించితిని. వెనువెంటనే, అరుగుపైనుండివచ్చు వర్తమానమునకు పడకగదిలో నుండి అనువాదము ప్రారంభించబడెను.

ఆత్మయొక్క సంచారము ఆ రాత్రియందు బహు గొప్పగ నుండెను. కావున మేమందరము ఆత్మయందు బలపడితిమి. నాయకుడనైన ఉజ్జీవింపబడుటయేగాక ప్రభువు మమ్ములనందరిని అధికముగ దీవించెను.

కొన్నిసార్లు నేను మాట్లాడుచుండగ, ఫలాని రోగములతోనున్న వ్యక్తిని పరిశుద్ధాత్ముడు బాగుచేయబోవుచున్నాడని ఆత్మయందు నాకు తెలియజేయబడును. ఆ క్షణమందే నేను ఆగిపోయి ప్రభువు చెప్పు సత్యమును అంగీకరించి అనుసరించెదను. అట్టి సమయమందే ప్రజలు నిలుపబడి స్వస్థత పొందుదురు, లేక దేవుని శక్తి వారిలో ప్రవహించుట కనుగొనెదరు.

ఈ అనుభవము విశ్వాసమును వృద్ధి పొందించి, గొప్ప నిరీక్షణతో ముందుకు సాగుటకై సహాయపడును.

పౌలు-నేను వాక్చాతుర్యముతో మీయొద్దకు రాలేదుగాని దేవునిగూర్చి సాక్ష్యమిచ్చుటకై వచ్చితినని కొరింథీయులకు వ్రాయుచున్నాడు. ఆయన మాటలు బోధలు మనుష్య జ్ఞానము ననుసరించి కాదుగాని, పరిశుద్ధాత్మయందలి శక్తితో కూడినవై యున్నవి.

"మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును, ఆధారము చేసికొనక, దేవుని శక్తిని ఆధారము చేసికొని యుండవలెనని నేను మాటలాడినను, సువార్త ప్రకటించినను జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగించక పరిశుద్ధాత్మయు, దేవుని శక్తియు కనుపరచు దృష్టాంతములనే వినియోగించితిని." 1 కొరింథీ 2 : 4.

పరిశుద్ధాత్మకు హృదయము తెరచినచో, ఆయన ప్రేమ, శక్తి మనయందు కనుపరచును.

సంఘములలో కొంతమందే, ఆత్మ వరములను కలిగి ప్రవచించుచున్నచో, మిగిలిన సభ్యులు నిరాశపడుదురు. అందువలననే మన మందరము ప్రవచింపవలె నని పౌలు సంఘమునకు హెచ్చరించుచున్నాడు. అందరు పరిశుద్ధాత్మ పూర్ణులై ప్రవచించుట ప్రారంభించినచో సంఘమంతయు దేవునియొక్క సర్వశక్తిగల కార్యములను తెలియజేయునదై యుండును.

నీవే సంఘమునకు నాయకుడవయినచో, నిన్ను పరిశుద్ధాత్ముడు స్వాధీనపరచుకొని, నీద్వార ఆయన తన నాయకత్వమును స్థాపించును. నీవిట్టి స్థితులయందు ప్రయాసపడుటగాని, శ్రమపడుటగాని కాంచలేవు. పరిశుద్ధాత్ముడే నాయకుడైనచో, వివిధ వ్యక్తులకు వివిధ రీతులలో బయలుపరచి అనుమతించును.

అటువంటి కూటములపై గొప్ప ఆత్మ కుమ్మరింపు కలిగియుండును. ఉజ్జీవము, విశ్వాస వరము, స్వస్థత, విడుదల శీఘ్రముగ వ్యక్తులకు ప్రాప్తించును.

# 17. సంఘముంగ నేర్చుకొనుట
## (LEARNING IN GROUPS)

నేను అనుభవ పూర్వకముగ నేర్చుకొనిన ఈ విషయములను ఆయా సంఘము లలోని వ్యక్తులు ధ్యానించి, ఐగురు, లేక ఆరుగురు గుంపులు గుంపులుగచేరి, ఒకరినొకరు ఆత్మయందు ప్రోత్సాహ పరచుకొని, ప్రజలందరు ఈ ప్రవచనవర అనుభవములోనికి వచ్చునట్లు ప్రోత్సహించవలెను. గుంపులుగ కూడినవారు, వారు పొందిన అనుభవము లను యితరులకు పంచుటవలన వ్యక్తిగతముగ ఆత్మయందు బలపర్చబడగలము.

ముందుగ ఈ వరమును పొందిన వ్యక్తులు, దేవుని స్థానమందునిలచి, దేవుని పక్షముగ మాట్లాడవలెనని ప్రోత్సాహ పరచుదుము. వారు నమ్మి పొందిన ఆత్మీయ మేలులను ఆయా సమాజములలో బోధించవలెను.

యిట్టి రీతిలో ఒకరిని ఒకరము ప్రోత్సాహ పరచుకొనుటద్వారా ఆత్మ ప్రవచ నము వారిపై అధిష్టించును. చాల తొందరలోనే నిజముగ క్రైస్తవులు దేవునియందలి విశ్వాసములోనికి, ఆత్మీయ వరములలోనికి నెట్టబడెదరు.

తదుపరి గుంపులలోనున్న వారెవరైననుసరే వారి వారి స్వభాషలలో మాట్లాడ వలెనని ప్రోత్సాహ పరచెదను. వారట్లు అర్థము చెప్పుటకై వేచియుండెదరు. యిట్టి రీతిలో మనము వ్యక్తిగతముగ విశ్వాసములో ఎదగుటచే, యితర క్రైస్తవులను కూడ దేవుని నిమిత్తం ముందుకు సాగింపచేయగలము. గుంపులలో ఫలాని విషయమును గూర్చి ఒక అవగాహనకు వచ్చినప్పుడు దానియొక్క ఫలితములు చాల లాభసాటిగ నుండును.

యిదే రీతిలో యితర వరములు అనగ బుద్ధి వాక్యమునుగూర్చి ఒకింత ఆలో చింతము. యీ వరమును పొంద వాంఛించువారు తగినంత విధముగ దేవుడనుగ్రహించు ఆలోచనను బహు జాగ్రత్తగ కలిగియుండవలెను. ఎప్పుడయితే ప్రభువునకు తగినంత స్వేచ్ఛను మన జీవితములలో యిచ్చుదుమో అంత అతీతమైన శక్తితో ప్రభువు మనల నుండి ఆవరమును ప్రత్యక్ష పరచును. ఒక వ్యక్తిని కేంద్రముగ తీసుకొని, ఆ వ్యక్తి నిమిత్తము కనిపెట్టుటకంటె, ఆ సంఘమందున్న వారందరి యెడల బుద్ధి వాక్యము బయలుపడు నిమిత్తము వేచి యుండవలెను. కొన్ని సమయములందు పరిశుద్ధాత్ముడు దర్శన రీతిగా లేక స్వరముతో మాట్లాడును.

చెప్పబడిన బుద్ధివాక్యము సరియైనదని అది వారి జీవితములలో సంభవించిన దని ప్రజలు సాక్ష్యమిచ్చినపుడు మనయొక్క విశ్వాసపు పరిధి పెంపొందును. అదే రీతిలో వివేచననుగూర్చియు ప్రజలను ప్రోత్సాహ పరచవలెను. వివేచన ఒక దర్శన మువలె స్వరమువలె, ఆలోచనవలె మనలను ఆవరించును. తద్వార ఎదుటి వ్యక్తిని ఎటువంటి శక్తులు స్వాధీన పరచుకొనుచున్నవో, ఏవి ఏమైన దోషమున్నవో వివేచింపగలము. తద్వార ఆతని విడుదల నిమిత్తమై ప్రార్థింపగలము.

మరియు, ప్రజలను స్వస్థత వరములయందు వాడబడవలెనని ప్రోత్సహింతుము. కొన్ని సమయములందు బుద్ధివాక్యము స్వస్థత వరముతో సన్నిహిత సంబంధ ముండును. స్వస్థత నిమిత్తమై ముందుకువచ్చు వ్యక్తి నిమిత్తము, దేవుని ప్రేమతో నిండుకొని ప్రార్థించిన వెంటనే స్వస్థత శీఘ్రముగ లభించును.

పౌలు రెండవ కొరింథీయులకు వ్రాసిన పత్రికయందు మనము దేవునికి యింపైన సువాసనగనున్నామని తెలియ పరచుచున్నాడు.

"మేము దేవునికి క్రీస్తు సువాసనయై యున్నాము. నశించువారికి మరణార్థమైన మరణపు వాసనగాను, రక్షింపబడువారికి జీవార్థమైన జీవపు సువాసనగాను ఉన్నాము." 2 కొరింథీ 2 : 15.

ఈ లోకమునందు మనము జీవించుచుండగ పరిశుద్ధాత్మయొక్క సువాసనలు మనలను వెంబడించును. నిజవిశ్వాసి ఉనికియందు దేవుని సన్నిధిని లోకము ఎప్పుడును చూచుచుండును.

అహరోను దేవుని అభిషేక తైలమును పొంది భౌతికముగ ఎట్టి సువాసనను కలిగి యుండెనో మనము అదే అభిషేకమందు క్రీస్తు సువాసనగ ఈ లోకమందు జీవించు చున్నాము. అందువలనే యోహానుకూడ మనము పరిశుద్ధాత్మయొక్క ప్రేరణ అని చెప్పుచున్నాడు.

ఈ లోకములో క్రీస్తు నిమిత్తము సాక్షులుగ జీవించుచున్నప్పుడు, రోగుల నిమిత్తము ప్రార్థించు వేళలందు, సువార్త వ్యాపకమందు ఆ పరిశుద్ధాత్మయొక్క అభి షేకము మనలను కప్పుకొనియుండును. మనము పరిశుద్ధాత్మకు లోబడి జీవించిన యెడల ఆయన మనయందు తన సన్నిధిని నిరంతరముంచును. మనము వెలి చూపును బట్టి నడచుకొనుటలేదుగాని విశ్వాసమునందు నడచువారమైయున్నాము. విశ్వాసమందు నడచువేళలో ఆయన అభిషేకము మన ఎడల నిరంతరము నిలుపుకొనవలెను.

# 18. అభ్యసించవలసిన సూత్రములు

## (FINAL PRACTICAL INSIGHTS)

1. మనము శరీర బలహీనతలలోనున్న వేళలందు పరిచర్యకు దిగరాదు. కొన్ని తప్పని సమయములందు తప్ప, మిగిలిన సమయములందు ఆయనలో వేచియుండి విడుదల పరిచర్య కుపక్రమింపవలెను.

2. విధేయత కలిగియుండుము. నీవు వేరే సేవకునికంటె యోగ్యుడవని నిరూపించుట ద్వార సాతాను నిన్ను గర్విపజేయును. నీ గర్వమందే వాడు నిన్నెదుర్కొనును. ఈ గర్వకారణమునుబట్టి వాడు పడద్రోయబడి యున్నాడు. నీ వలన పరిచర్య పొందు వ్యక్తులే నీ పరిస్థితులను విమర్శింపగలరు.

3. ప్రేమద్వార కార్యములను సాధించుము. దేవుని ప్రేమయందు నడచినయెడల పరిశుద్ధాత్ముడు నీతోనుండి, కార్యములను సాధించును. ఎదుటి వ్యక్తికి తీర్పు తీర్చు ధోరణియందు నీ వుపదేశములేనియెడల నీవు చెప్పు సత్యమును అతను స్వీకరించుటకై దేవుని కృప అతనికి అనుగ్రహించబడును.

4. నీ జీవితమునందున్న దేవుని పిలుపునకు ఎల్లప్పుడు విధేయుడవై యుండుము. బలహీన పాత్రలద్వారానే దేవుడు తన శక్తిని బయలు పరచుటకై చూచు చుండును.

5. ప్రభువు నీ కనుగ్రహించు వరమును క్రీస్తు శరీర క్షేమాభివృద్ధి నిమిత్తమై వాడబడవలెనని మరువకుము. ఆత్మ వరములయందు వాడబడుటలో భయముతో వెనుకంజ వేయకుము. ధైర్యవంతులద్వారా మాత్రమే పరిశుద్ధాత్ముడు తన మహిమను బయలు పరచును.

If you have any questions or if you are in need of any spiritual help, please contact me at the following address :

**Pastor PETER YELUCHURI**

Full Gospel Church

YELESWARAM Post

E. G. Dist., A. P., S. India. 633 429

Also, Evangelist Bill Subritzky's sermon tapes and other literature is available on request at free of cost.

## About the Author :

You will discover that RECEIVING THE GIFTS OF THE HOLY SPIRIT meets a deeply felt need of both clergy and laypersons : the need for every committed Christian to move out of the pew and in to rewarding ministry.

Bill Subritzky was for many years a senior partner in a large law firm and governing director of one of New Zealand's largest homebuilding companies, speaks from personal experience. He recounts the nine-month period between his baptism in the Holy Spirit and the moment he began to minister effectively the gifts of the Holy Spirit to others.

The author explains with honesty, clarity and biblical precision how one may function effectively as a Spirit-gifted believer. Bridging the chasm between biblical instruction and spiritual function, he addresses these important subjects :

— How every Christian can qualify to operate in the gifts

— Receiving the manifestational gifts of the Spirit

— The importance of practice use of the gifts

— Utilizing the biblical tools for spiritual discernment

— Love, the highest form of spiritual expression.

Bill Subritzky has held every position open to a lay parson in the Church of England. Pastors will appreciate the fact that it is from a solid stance within the church that Bill Subritzky encourages other laymembers to become involved in spiritual ministry.

Laymen and women will welcome his ability to communicate clearly and practically how to utilize spiritual power in daily life.

He is also the author of the successful book "Demons Defeated."

---

Printed in 1987 for 10,000 Copies

1988 For 10,000 Copies

TELUGU

Price : FREE